




ప్రజా చైతన్యమే...

# లక్ష్యం

తెలుగు దినపత్రిక








ఎడిటర్ ఇన్ చీఫ్-మధుసూదనరావు చల్లా
Cell : 6302222748, 9492569010

Simultaneously circulated in Amaravathi, Hyderabad, Vijayawada, Nellore, Ongole, Guntur, Krishna, Chittoor, Kadapa & all Districts of Andhra Pradesh & Telangana.

సంపుటి:1 సంచిక:234 శుక్రవారం ,17-10-2025 పేజీలు : 8 వెల: 3/-



LEGAL AFFAIRS
All legal Affairs About Lakshyam Telugu Daily, Should be filled in Guntur Courts Only


## స్వర్ణాంధ్రతోనే

# వికసిత్ భారత్ లక్ష్యం సాకారం

- గూగుల్ రాకతో ప్రపంచమంతా ఏపీ వైపు చూస్తోంది.
- ఆత్మనిర్భర్ భారత్ కు సరికొత్త శక్తిగా ఏపీ
- చంద్రబాబు, పవన్ కళ్యాణ్ నాయకత్వంలోనే ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి
- నారా లోకేష్ సారధ్యంలో పండుగలా జీఎస్టీ సంస్కరణల ప్రచారం
- కర్నూలులో సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్ బహిరంగ సభలో ప్రధాని నరేంద్ర మోదీ
- ఏపీలో రూ.13,429 కోట్ల ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టిన ప్రధాని



**కర్నూలు, అక్టోబర్ 16: (లక్ష్యం న్యూస్)**

వికసిత్ ఏపీతోనే వికసిత్ భారత్ లక్ష్యం సాకారం అవుతుందని ప్రధాని నరేంద్రమోదీ వ్యాఖ్యానించారు. స్థానిక ఉత్పత్తులను ప్రోత్సహించినప్పుడే జీఎస్టీ సంస్కరణలకు సార్థకత చేకూరుతుందని స్పష్టం చేశారు. వికసిత్ భారత్, ఆత్మనిర్భర్ భారత్ వంటివి సాకారం కావడంలో ఏపీ కీలక పాత్ర పోషిస్తుందని ప్రధాని స్పష్టం చేశారు. ఏపీ యువత ఎంతో చైతన్య కలిగిన వారని... సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ వంటి వారి నేతృత్వంలో ఏపీ అభివృద్ధి పథంలో వెళ్తోందని... కేంద్రం కూడా పూర్తిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సహకరిస్తుందని ప్రధాని చెప్పారు. సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్ బహిరంగ సభ గురువారం నన్నూరు చెక్ పోస్ట్ సమీపంలో జరిగింది. శ్రీశైలంలో మల్లిఖార్జున స్వామి వారిని, భ్రమరాంబ అమ్మవారిని దర్శించుకున్న అనంతరం అనంతరం ప్రధాని కర్నూలు చేరుకున్నారు. కర్నూలులో సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ జీఎస్టీ బచత్ ఉత్సవ్ పై ఏర్పాటు చేసిన బహిరంగ సభా వేదికకు చేరుకున్న ప్రధానికి మంత్రులు, ఉమ్మడి కర్నూలు జిల్లా ప్రజా ప్రతినిధులు స్వాగతం పలికారు. హెలీప్యాడ్ నుంచి సభా ప్రాంగణం వరకు ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు, డెప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఓపెన్ టాప్ జీపులో ప్రజలకు అభివాదం చేస్తూ వేదికపైకి చేరుకున్నారు. ఓపెన్ టాప్ జీపులో ర్యాలీగా వచ్చిన ముగ్గురు నేతలకు భారత్ మాతాకీ జై అంటూ మువ్వెన్నల జెండాలతో ప్రజలు స్వాగతం పలికారు. బహిరంగ సభలో జీఎస్టీ సంస్కరణలపై ప్రధాని నరేంద్ర మోదీ మాట్లాడుతూ..."ఆంధ్రప్రదేశ్ శాస్త్రసాంకేతికంగా అభివృద్ధి చెందిన ప్రాంతం, యువత ఎంతో చైతన్యవంతులు. ఏపీలో విజన్ ఉన్న చంద్రబాబు, పవన్ కళ్యాణ్ లాంటి నేతలు ఉన్నారు. కేంద్ర ప్రభుత్వ సహకారం కూడా ఉంది. గత 16 నెలల్లో డబుల్ ఇంజన్ సర్కారు వల్ల ఏపీలో ప్రగతి వేగంగా జరుగుతోంది. ఢిల్లీ, అమరావతిలు రెండూ అభివృద్ధి దిశగా వేగంగా ముందుకు వెళ్తున్నాయి. దేశ ఆర్థిక విప్లవానికి ఆంధ్రప్రదేశ్ ఓ కీలక ప్రాంతంగా ఉంది. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నాయకత్వంలో రాష్ట్రం వేగంగా అభివృద్ధి దిశగా నడుస్తోంది. భారత్ దేశంతో పాటు ఆంధ్రప్రదేశ్ ప్రగతి వేగాన్ని ప్రపంచం గమనిస్తోంది. గూగుల్ లాంటి ఐటీ దిగ్గజం ఏపీలో అతిపెద్ద పెట్టుబడిని ప్రకటించింది. దేశపు తొలి అతిపెద్ద ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కేంద్రం విశాఖలో ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. అమెరికా వెలుపల భారీ పెట్టుబడితో ఏపీలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ హబ్ పెడుతున్నట్టు గూగుల్ సీఈఓ నాతో చెప్పారు. డేటా సెంటర్, ఫైబర్ ఆప్టిక్ నెట్‌వర్క్ లాంటి అత్యాధునిక మౌలిక సదుపాయాలు ఈ కేంద్రంలో ఏర్పాటు కాబోతున్నాయి. ప్రపంచ దేశాలను కలుపుతూ వేయనున్న సబ్ సీ కేబుల్ ద్వారా తూర్పు తీరం బలోపేతం అవుతుంది. విశాఖలో ఏర్పాటు కానున్న కనెక్టివిటీ హబ్ భారత్ కే కాదు ప్రపంచానికి సేవలందిస్తుంది. ఈ విషయంలో సీఎం చంద్రబాబు విజన్ ను అభినందిస్తున్నాను. 21వ శతాబ్దపు మాన్యుఫాక్చరింగ్ కేంద్రంగా ప్రపంచ దేశాలు భారత్ వైపు చూస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం భారత్ ఉత్పత్తి కేంద్రంగా రూపు దిద్దుకుంటోంది. ఆత్మనిర్భర్ భారత్ లో ఏపీ కీలకంగా మారింది." అని ప్రధాని అన్నారు.

ఆంధ్ర ప్రదేశ్ ప్రగతిని కాంగ్రెస్ నాశనం చేసింది "కాంగ్రెస్ ప్రభుత్వాలు ఆంధ్రప్రదేశ్ ప్రగతిని నాశనం చేశాయి. ఎన్డీఏ ప్రభుత్వ హయాంలో ఏపీ ప్రగతి ద్వారాలు తెరుచుకుని వేగంగా అభివృద్ధి వైపు అడుగులు వేస్తోంది. దేశ ప్రగతికి ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చాలా కీలకం. రాయలసీమ అభివృద్ధితోనే ఏపీ అభవృద్ధి ఉంది. కర్నూలులో ప్రారంభించిన ప్రాజెక్టులు రాయలసీమ ప్రాంత ప్రగతికి సరికొత్త ద్వారాలు తెరుస్తాయి. పారిశ్రామిక అభివృద్ధి వేగంగా జరుగుతుంది. ఏపీ వేగవంతమైన అభివృద్ధి కోసం కొప్పర్తి - ఒర్వకల్ పారిశ్రామిక నోడ్ల ద్వారా పచ్చే పెట్టుబడులతో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరుగుతాయి. రాయలసీమలోని ప్రతి జిల్లాలోనూ ఉద్యోగ అవకాశాలు మెరుగవుతాయి. ఆత్మనిర్భర్ భారత్ కు సరికొత్త శక్తిగా ఏపీ తయారవుతోంది. కృష్ణా జిల్లా నిమ్మకూరులో రక్షణ రంగానికి చెందిన నైట్ విజన్ గాగుల్స్, క్షిపణుల సెన్సార్లు, డ్రోన్ గార్డులను తయారు చేసే సంస్థ ఏర్పాటు కావడం ముదావహం. రక్షణ రంగ ఉత్పత్తుల ఎగుమతులు కూడా చేసేందుకు ఆస్కారం ఇస్తుంది. ఆపరేషన్ సింధూర్ లో దేశంలో తయారైన ఉత్పత్తుల బలం ఏమిటో చూశాం. కర్నూలును భారత్ డ్రోన్ హబ్ తయారు చేయాలని ఏపీ నిర్ణయించటం సంతోషం. ఆపరేషన్ సింధూర్ ద్వారా డ్రోన్ల పనితీరు ఏమిటో తెలియచెప్పింది. డ్రోన్ల తయారీ ద్వారా కర్నూలు భారత్ కు ఓ గర్వకారణంగా నిలుస్తుంది." అని ప్రధాన మంత్రి చెప్పారు.

## ప్రారంభించిన ప్రాజెక్టులు ప్రగతికి మార్గాలు

"ఈ ప్రాజెక్టులన్నీ రాష్ట్రంలో కనెక్టివిటి బలోపేతం కావటంతో పాటు పరిశ్రమలను బలోపేతం చేస్తాయి. ఈ ప్రాజెక్టులతో కర్నూలుతో పాటు పరిసర ప్రాంతాలకు ప్రయోజనం కలుగుతుంది. దేశానికైనా, రాష్ట్రానికైనా ఇంధన భద్రత అవసరం. ప్రస్తుతం 3 వేల కోట్ల విలువైన ట్రాన్స్ మిషన్ ప్రాజెక్టులను ప్రారంభించాం. తద్వారా దేశ ఇంధన సామర్థ్యం పెరుగుతుంది. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు బ్లాక్ అవుట్ లాంటి విద్యుత్ సంక్షోభాలు వచ్చాయి. తలసరి విద్యుత్ వినియోగం 1000 యూనిట్ల కంటే తక్కువే ఉంది. చాలా గ్రామాల్లో విద్యుత్ స్తంభాలు కూడా లేని పరిస్థితి. ఇప్పుడు క్లీన్ ఎనర్జీ నుంచి మన అవసరాలకు తగినంత ఉత్పత్తిలో రికార్డులు సృష్టిస్తున్నాం. 1400 యూనిట్ల తలసరి విద్యుత్ వినియోగం ఇప్పుడు దేశంలో ఉంది. తగినంత విద్యుత్ దేశ ప్రజలకు లభ్యం అవుతోంది. శ్రీకాకుళం నుంచి ఆంగుల్ వరకూ గ్యాస్ పైప్ లైన్ ను జాతికి అంకితం చేశాం. 20 వేల సిలెండర్ల సామర్థ్యంతో ఇండేన్ బాటిలింగ్ ప్లాంట్ ను చిత్తూరులో ప్రారంభించాం. మల్టీమోడల్ ఇన్ఫ్రా ప్రాజెక్టులతో కనెక్టివిటీ పెంచుతున్నాం. సబ్బవరం నుంచి షీలా నగర్ వరకూ కొత్త హైవేతో కనెక్టివిటీ పెరిగింది. రైల్వే రంగంలో కొత్త యుగం ప్రారంభమైంది. ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు అందేలా ప్రాజెక్టులను ప్రారంభించుకున్నాం. స్వాతంత్ర్యం సాధించి వందేళ్లు పూర్తైన 2047 నాటికి దేశం వికసిత్ భారత్ గా తయారవుతుంది. వికసిత్ భారత్ 2047 సాధన సంకల్పానికి స్వర్ణాంధ్ర లక్ష్యం మరింత బలం అందిస్తుంది." అని మోదీ వెల్లడించారు.

## ప్రజలకు మెరుగైన సేవలందించడమే లక్ష్యం

"పౌరులకు అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి చేయాలనేది ఎన్డీఏ ప్రభుత్వ నినాదం. ఈజ్ ఆఫ్ లివింగ్ అనే అధ్యాయం దేశంలో ప్రారంభమైంది. ప్రజల జీవితాలను సులభతరం




చేసే సంకల్పంతో ఎన్డీఏ పని చేస్తోంది. 12 లక్షల ఆదాయం ఉన్న ప్రతీ ఒక్కరికి పన్ను లేకుండా చేశాం. వృద్ధుల కోసం ఆయుష్మాన్ భారత్ లాంటి సదుపాయాలు కల్పిస్తున్నాం. సరిగ్గా నవరాత్రి ముందు జీఎస్టీ సంస్కరణలు అమల్లోకి తీసుకువచ్చాం. ప్రజలపై పన్నుల భారం తొలగించాం. మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో జీఎస్టీ పొదువు ఉత్సవాన్ని పండుగలా చేసుకున్నారు. సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ పేరిట కార్యక్రమాలు చేపట్టటం అభినందనీయం. ఈ జీఎస్టీ సంస్కరణల వల్ల రూ.8 వేల కోట్ల మేర ప్రజలకు ఆదా అవటం సంతోషం. కానీ ఆ ప్రయోజనాలు అందరికీ అందాల్సి ఉంది... అప్పుడే అది సఫలమైనట్టు. 21 వ శతాబ్దం భారత దేశానిది, 140 కోట్ల మంది భారతీయులది." అని ప్రధాని చెప్పారు.

## శ్రీశైల దర్శనం ఆనందాన్నిచ్చింది

"ఢిల్లీ నుంచి నుంచి నేరుగా కర్నూలు ఎయిర్ పోర్టుకు చేరుకున్న ప్రధాని నరేంద్ర మోదీకి గవర్నర్ ఎస్ అబ్దుల్ నజీర్, సీఎం చంద్రబాబు, డెప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్, బీజేపీ ఏపీ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ సహా... వివిధ ప్రజా ప్రతినిధులు, ఉన్నతాధికారులు స్వాగతం పలికారు. కర్నూలు ఎయిర్ పోర్టు నుంచి సీఎం, డెప్యూటీ సీఎంలతో కలిసి శ్రీశైల దేవస్థానానికి హెలీకాప్టరులో వెళ్లారు. దేవస్థానంలో కొలువైన శ్రీశైల భ్రమరాంబిక, మల్లిఖార్జున స్వామి వార్లను ప్రధాని దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీశైల క్షేత్రం విశేషాలను ప్రధాని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అర్చకులు ప్రధానికి వేదశీర్వాచనాలిచ్చి... తీర్థ ప్రసాదాలు అందించారు. ఆ తర్వాత ఛత్రపతి శివాజీ ధ్యాన మందిరాన్ని ప్రధాని సహా సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సందర్శించారు. అక్కడున్న శిల్పాలను, చిత్రపటాల్లోని విశేషాలను ప్రధానికి నిర్వాహకులు వివరించారు. అనంతరం భ్రమరాంబిక గెస్ట్ హౌసులో ప్రధాని భోజన విరామం తీసుకున్నారు. ఆ తర్వాత హెలీకాప్టర్ ద్వారా కర్నూలులో సూపర్ సేవింగ్స్-సూపర్ జీఎస్టీ బహిరంగ సభ ప్రాంగణానికి చేరుకున్నారు. సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్ ప్రచారంలో భాగంగా నిర్వహించిన వివిధ పోటీల్లో విజేతలైన స్కూలు విద్యార్థులు అందించిన చిత్రపటాన్ని ప్రధాని అందుకున్నారు. రాయలసీమ ప్రాంతంలో కొలువైన అహోబిలం నర్సింహస్వామి, మహా నందీశ్వరుడు, మంత్రాలయం రాఘవేంద్ర స్వామి ప్రాశస్త్యాన్ని ప్రధాని తన ప్రసంగంలో గుర్తు చేసుకున్నారు. ద్వాదశ జ్యోతిర్లింగాలలో తొలి జ్యోతిర్లింగం ఉన్న సోమనాథ్ ఆలయం ఉన్న గుజరాత్ లో తాను జన్మించానని.. విశ్వనాధుడి భూమి వారణాసిలో సేవచేసే అవకాశం దక్కిందని అన్నారు. రెండో జ్యోతిర్లింగం శ్రీశైల మల్లిఖార్జున స్వామిదని.. ఇప్పుడు శ్రీశైలం వచ్చి మల్లిఖార్జున స్వామి వారి ఆశీర్వచనాలు తీసుకోవడం ఆనందంగా ఉందన్నారు. ఛత్రపతి శివాజీ ధ్యాన మందిరాన్ని కూడా దర్శించానని ఛత్రపతి శివాజీ, అల్లమ్మ ప్రభు, అక్కమహాదేవి లాంటి శివభక్తులకు ప్రణామాలు తెలిపారు. ఉయ్యాలవాడ నర్సింహారెడ్డి లాంటి ధీరులకు నమస్కారం చేస్తున్నానని ప్రధాని అన్నారు. ఈ సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్ బహిరంగ సభలో గవర్నర్ ఎస్ అబ్దుల్ నజీర్, ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ, మంత్రి నారా లోకేష్ సహా పలువురు కేంద్ర మంత్రులు, రాష్ట్ర మంత్రులు, ఉమ్మడి కర్నూలు జిల్లాకు చెందిన ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

### మోదీ విజయం భారత్ విజయం...

# అదే మన విజయం

- 21వ శతాబ్దపు నేత నరేంద్ర మోదీ
- కేంద్ర సహకారంతో రాష్ట్రానికి అత్యధిక పెట్టుబడులు
- జీఎస్టీ 2.0తో ప్రజలకు పొదుపూ-భరోసా
- త్వరలో రాయలసీమకు హైకోర్టు బెంచ్
- ప్రధాని మోదీతో కలిసి

**శ్రీశైల మహాక్షేత్రాన్ని దర్శించుకున్న ముఖ్యమంత్రి**



రూ.13,429 కోట్ల విలువైన ప్రాజెక్టులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేసిన ప్రధాని మోదీ కర్నూలు, అక్టోబరు 16: కేంద్రంలో రాష్ట్రంలోని ఎన్డీఏ డబుల్ ఇంజన్ సర్కార్ తో ఆంధ్రప్రదేశ్ కు రెట్టింపు ప్రయోజనాలు దక్కుతున్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. ప్రధాని మోదీ సహకారంతో రాష్ట్రానికి అత్యధిక పెట్టుబడులు వస్తున్నాయని సీఎం అన్నారు. గురువారం కర్నూలులో ఏర్పాటు చేసిన సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్, బచత్ ఉత్సవ్ బహిరంగ సభలో సీఎం ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. జీఎస్టీ 2.0 సంస్కరణలతో దేశ ప్రగతి వేగాన్ని పెంచటంలో ప్రధాని మోదీ కీలక నిర్ణయం తీసుకున్నారని సీఎం ప్రశంసించారు. ముఖ్యమంత్రిగా.. ప్రధానిగా 25 ఏళ్ల ప్రజాసేవ ప్రస్థానాన్ని పూర్తి చేసుకున్న ప్రధాని మోదీకి ముఖ్యమంత్రి శుభాకాంక్షలు తెలియచేశారు. అత్యంత అంకిత భావంతో దేశానికి సేవలు అందిస్తున్న మోదీ ఓ విశిష్టనేత అని కొనియాడారు. సరైన సమయంలో సరైన చోట సరైన నేతగా ప్రధాని స్థానంలో మోదీ ఉన్నారని.. ఆయన 21 వ శతాబ్దపు నేత అని సీఎం వ్యాఖ్యానించారు. ఎలాంటి విరామం లేకుండా ప్రజల సేవలోనే ఆయన అంకితమై ఉన్నారని.. తాను చూసిన ప్రధానుల్లో మోదీ అత్యంత ప్రగతిశీల నేత అని అన్నారు. దేశ అభివృద్ధి కోసం ఆయన కీలకమైన సంస్కరణలు తీసుకువచ్చారని తద్వారా ప్రపంచవ్యాప్తంగా భారత్ అగ్రస్థానానికి చేరుకుంటోందని అన్నారు. 11 ఏళ్ల క్రితం 11వ స్థానంలో ఉన్న భారతదేశం ప్రధాని మోదీ సంకల్పంతో ఇప్పుడు 4వ స్థానానికి చేరిందని... వికసిత్ భారత్ లక్ష్యంలో భాగంగా 2047కు దేశం సూపర్ పవర్ గా మారుతుందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఆపరేషన్ సింధూర్ ద్వారా సైనిక పరంగా భారతదేశ సత్తాను ప్రపంచానికి చాటేలా చేశారని ముఖ్యమంత్రి అన్నారు.

**జీఎస్టీ సంస్కరణలతో ప్రజలందరికీ లాభమే**

ఒకే దేశం - ఒకే పన్ను - ఒకే మార్కెట్ నినాదంతో వచ్చిన జీఎస్టీ పన్ను విధానంలో ప్రస్తుత సంస్కరణల వల్ల 99 శాతం వస్తువులు సున్నా నుంచి 5 శాతం పన్ను పరిధిలోకి వచ్చాయని.. తద్వారా అన్ని వస్తువుల ధరలు తగ్గాయని సీఎం అన్నారు. జీఎస్టీ 2.0తో పన్నులు తగ్గి పేదలు, మధ్యతరగతికి గణనీయంగా ఉపశమనం కలిగిందని అటు వ్యాపారులు, ఎంఎస్ఎంఈ వర్గాలకూ ప్రయోజనం చేకూరుతోందని స్పష్టం చేశారు. విద్యార్థులు, రైతులు, చిరుద్యోగులు, చిరు వ్యాపారులు, వృద్ధులు, కూలీలు, కార్మికులు ఇలా అన్ని వర్గాలకు లబ్ది కలిగించేలా సంస్కరణలు ఉన్నాయని సీఎం పేర్కొన్నారు. జీఎస్టీ తగ్గింపుతో ప్రతీ కుటుంబానికీ రూ.15 వేల వరకూ ఆదా అవుతుందని స్పష్టం చేశారు. దసరా నుంచి దీపావళి వరకూ జీఎస్టీ సంస్కరణల్ని పండుగలా నిర్వహిస్తున్నామని వెల్లడించారు. రాష్ట్రంలో ఇప్పటి వరకూ 98 వేల ఈవెంట్లు నిర్వహించి అవగాహన కల్పిస్తున్నట్టు వివరించారు. జీఎస్టీ బచత్ ఉత్సవ్ కాస్తా ఇవాళ భరోసా ఉత్సవ్ గా మారిందని చంద్రబాబు అన్నారు. డబుల్ ఇంజన్ సర్కార్ తో రాష్ట్రానికి డబుల్ ప్రయోజనాలు కలుగుతున్నాయని సీఎం అభిప్రాయం వ్యక్తం చేశారు. సూపర్ సిక్స్ పథకాలు, సూపర్ జీఎస్టీతో ప్రజలకు సూపర్ గా పొదుపు జరిగిందని సీఎం అన్నారు.

**స్వదేశీ మంత్రమే బ్రహ్మాస్త్రం**

ప్రపంచ మార్కెట్లను ప్రభావితం చేస్తున్న టారిఫ్ లను ఎదుర్కొనేందుకు ప్రధాని మోదీ ఇచ్చిన స్వదేశీ పిలుపే తారకమంత్రం అవుతుందని సీఎం అన్నారు. ఈ స్వదేశీ పిలుపును అందిపుచ్చుకుని సెమీ కండక్టర్ల నుంచి శాటిలైట్ల వరకూ చిప్ ల నుంచి షిప్పుల వరకూ ఏపీలోనే ఉత్పత్తి చేసేలా కార్యాచరణ చేపట్టామని అన్నారు. సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా మెగా డీఎస్సీ, పీఎం కిసాన్-అన్నదాత సుఖీభవ, స్త్రీశక్తి, తల్లికి వందనం, దీపం-2.0, పెన్షన్ల పంపిణీ, వంటి సంక్షేమ పథకాలను కేంద్ర సహకారంతోనే సూపర్ హిట్ చేశామని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. రాష్ట్రానికి 16 నెలలుగా ప్రధాని మోదీ అందిస్తున్న సాయాన్ని మరువలేం అన్నారు. కేంద్రం సహకారంతో అమరావతిని నిలబెట్టామని, పోలవరాన్ని గాడిన పెట్టామని, విశాఖ ఉక్కును బలోపేతం చేశామన్నారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ అత్యధిక పెట్టుబడులు సాధిస్తోందని విశాఖలో ఆర్సెల్లార్ మిట్టల్, 15 బిలియన్ డాలర్ల పెట్టుబడితో గూగుల్ ఏఐ డేటా హబ్ వస్తోందని, నెల్లూరులో భారత్ పెట్రోలియం కార్పోరేషన్ రిఫైనరీ వస్తోందని ముఖ్యమంత్రి అన్నారు.

## మూడో విడత దీపం పథకం 2 ద్వారా మహిళలకు గ్యాస్ సిలిండర్లు అందజేసిన మంత్రి నాదెండ్ల

**తెనాలి అక్టోబర్16(లక్ష్యంన్యూస్)**

ప్రభుత్వం మహిళలకు దీపం పథకం 2 ద్వారా సంవత్సరానికి మూడు సిలిండర్లను ఉచితంగా ఇస్తామన్న హామీ మేరకు మూడో విడత దీపం టు పథకం కింద మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్లను అందిస్తున్నట్లు రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. జగ్గడి గుంటపాలెంలోని ప్రగడ కోటయ్య నగర్ లో గురువారం మహిళలకు గ్యాస్ సిలిండర్ లను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మనోహర్ మాట్లాడుతూ జిల్లాలో మూడు లక్షల 51వేల మంది మహిళలు ఉచిత సిలిండర్లు వినియోగించుకున్నారని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా 51 లక్షల మంది మహిళలు వినియోగించుకున్నారని తెలిపారు. ఇప్పటివరకు రెండు విడతల్లో రెండు కోట్ల 45 లక్షలు గ్యాస్ సిలిండర్లు అందించినట్లు మంత్రి వెల్లడించారు. ఉచిత గ్యాస్ పొందిన మహిళల బ్యాంక్ అకౌంట్లో జమచేసే దానిలో ప్రభుత్వ జాప్యం లేదని,



వినియోగదారులు తమ ఎకౌంట్ లో నగదు జమ అవుతుందని తెలిపారు. ఇప్పటివరకు రెండు విడతల్లో సిలిండర్ ని అందించడం జరిగిందని గురువారం మూడో విడత సిలిండర్లని మహిళలకు అందిస్తున్నట్లు పౌర సరఫరాల శాఖ మంత్రి శాసనసభ్యులు నాదెండ్ల మనోహర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలోజిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీ వాత్సవ్, తెనాలి మండల తహసిల్దార్ కే వి గోపాలకృష్ణ, తదితర అధికారులు నాయకులు పాల్గొన్నారు.

## నకిలీ మద్యంలో ఉన్నదంతా టీడీపీ పార్టీ నేతలే

**ఎన్టీఆర్: (లక్ష్యం న్యూస్)**

ఏపీలో ప్రభుత్వాన్ని ప్రశ్నించిన వైయస్ఆర్‌సీపీ నేతలపై తప్పుడు కేసులు పెడుతున్నారని ఆరోపించారు వైయస్ఆర్‌సీపీ నాయకులు దేవినేని అవినాష్. తప్పుడు కేసులతో బీసీ నాయకుడు జోగి రమేష్‌ను ఇబ్బంది పెట్టాలని చూస్తున్నారు అంటూ ఆరోపించారు. నకిలీ మద్యంలో ఉన్నదంతా టీడీపీ పార్టీ నేతలే అని చెప్పుకొచ్చారు. నకిలీ మద్యం వ్యవహారంలో లోకేష్, మైలవరం ఎమ్మెల్యే, విజయవాడ ఎంపీ ఉన్నారు అంటూ వ్యాఖ్యలు చేశారు.జోగి రమేష్ ను కలిసిన ఎన్టీఆర్ జిల్లా వైయస్ఆర్‌సీపీ అధ్యక్షుడు దేవినేని అవినాష గురువారం ఉదయం జోగి రమేష్‌ను కలిశారు. ఈ క్రమంలో



ఆయనపై టీడీపీ చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని ఖండించారు. అనంతరం, దేవినేని అవినాష్ మీడియాతో మాట్లాడుతూ.. 'ఏపీలో 15 నెలలుగా సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధిని కూటమి ప్రభుత్వం గాలికొదిలేసింది. ప్రభుత్వాన్ని ప్రశ్నించిన వైఎస్సార్‌సీపీ నేతలపై తప్పుడు కేసులు పెడుతున్నారు. తప్పుడు కేసులతో జోగి రమేష్‌ను ఇబ్బంది పెట్టాలని చూస్తున్నారు

## మహిళలంటే కనీస గౌరవం లేని కూటమి

**విశాఖపట్నం: (లక్ష్యం న్యూస్)**

తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యేలకు అధికార మదంతో మహిళలను అవమానించడం అలవాటుగా మారిందని వైయస్ఆర్‌సీపీ మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ వరుదు కల్యాణి ఆగ్రహం వ్యక్తం చేశారు. విశాఖపట్నం వైయస్ ఆర్‌సీపీ కార్యాలయంలో మీడియా తో మాట్లాడుతూ... 16 నెలల పాలనలో అధికార పార్టీ ఎమ్మెల్యేలు మహిళల పట్ల కాలకేయుల్లా మారారని, ముఖ్యమంత్రి చంద్రబాబు అండతోనే ఇంత నీచంగా ప్రవర్తిస్తున్నారని మండిపడ్డారు. వైయస్ఆర్‌సీపీ మహిళా నేత



కృపాలక్ష్మిపై అత్యంత నీచంగా మాట్లాడిన ఎమ్మెల్యే థామస్ వ్యాఖ్యలను ఆమె తీవ్రంగా ఖండించారు. తక్షణమే ఎమ్మెల్యే క్షమాపణ చెప్పాలని, సీఎం చంద్రబాబు ఆయనపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## అభివృద్ధి పనులను

# వేగవంతం చేయాలి

**తెనాలి అక్టోబర్16(లక్ష్యంన్యూస్)**

పట్టణంలో పెండింగులో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని మంత్రి నాదెండ్ల మనోహర్ అధికారులను ఆదేశించారు. గురువారం మున్సిపాలిటీలోని వివిధ విభాగాల అధికారులతో మంత్రి నాదెండ్ల మనోహర్ క్యాంపు కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పట్టణంలో పెండింగ్లో ఉన్న పనులను త్వరితగతిని పూర్తి చేయాలని కాంట్రాక్టర్లకు పెండింగ్ లో ఉన్న బిల్లులను మంజూరు చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో



కమిషనర్ రామ అప్పలనాయుడు, తహశీల్దార్ కేవీ.గోపాలకృష్ణ, ఇంజినీరింగ్, రెవెన్యూ, హెల్త్, టౌన్ ప్లానింగ్ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

## వెండితెర వెలుగులే బెటర్.

సినిమా రంగం నుంచి రాజకీయాల్లోకి అడుగుపెట్టడం మన దేశంలో కొత్త కాదు. ఎన్టీఆర్, ఎంజీఆర్, జయలలిత వంటి దిగ్గజాలు వెండితెరపై తమ ఇమేజ్‌ను రాజకీయ విజయాలుగా మలచుకున్నారు. అయితే, ఈ గ్లామరస్ ప్రయాణంలో విజయ శిఖరాలను చేరుకున్నవారు కొందరైతే, క్షేత్రస్థాయి రాజకీయాల కష్టాలు, ఆర్థికపరమైన ఇబ్బందులతో నిరాశకు గురైనవారు ఎంతో మంది ఉన్నారు. రాజకీయాల వల్ల నష్టం తప్ప లాభం లేదని భావించేవారు ఈ మధ్య పెరుగుతున్నారు. తాజాగా కేరళకు చెందిన బీజేపీ ఎంపీ, కేంద్ర మంత్రి సురేశ్ గోపీ .., బాలీవుడ్ నటి, ఎంపీ కంగనా రనౌత్ చేసిన వ్యాఖ్యలు ఈ వాస్తవాన్ని మరోసారి స్పష్టం చేస్తున్నాయి.కేరళ నుంచి బీజేపీ తరపున గెలిచి కేంద్ర మంత్రివర్గంలో స్థానం పొందిన సురేశ్ గోపీ, రాజకీయాల్లో లాభం కంటే నష్టమే ఎక్కువని బహిరంగంగా ప్రకటించడం సంచలనం సృష్టించింది. సినిమాలు చేసుకుంటే మంచి ఆదాయం ఉండేదని, కానీ రాజకీయాల్లోకి వచ్చాక ఆదాయం తగ్గిపోయిందని, అవసరాలు తీరడం లేదని ఆయన వాపోయారు. మంత్రి పదవిని వదిలేసి మళ్లీ సినిమాల్లోకి వెళ్లాలని యోచిస్తున్నట్లు చెప్పడం, రాజకీయ జీవితంపై ఆయనకున్న అసంతృప్తిని తెలియజేస్తుంది.దీనికి కొనసాగింపుగా, హిమాచల్ ప్రదేశ్‌లోని మండీ నుంచి లోక్‌సభకు ఎన్నికైన కంగనా రనౌత్ కూడా ఇదే విధమైన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. సినీ రంగాన్ని, రాజకీయ రంగాన్ని పోల్చుతూ.. రాజకీయం చాలా కష్టమని, పైగా ఇందులో ఆదాయం తక్కువ, ఖర్చులు ఎక్కువని నిట్టూర్చారు. ఒక నిజాయితీపరుడైన ఎంపీకి వచ్చే జీతం తమ నియోజకవర్గాల్లో పర్యటనలు, పీఏల జీతాలు, ఇతర అవసరాలకు సరిపోవడం లేదని, లక్షల్లో ఖర్చవుతోందని ఆమె వివరించారు. ఈ పరిస్థితి ఇలాగే ఉంటే నిజాయితీగా ప్రజా సేవ చేసేందుకు ఎవరూ ముందుకు రారని కంగనా ఆవేదన వ్యక్తం చేశారు. పంచాయతీ స్థాయి సమస్యలను కూడా తమ వద్దకు ప్రజలు తీసుకొస్తున్నారని, వాటిని సొంత డబ్బుతో పరిష్కరించమని అడుగుతున్నారని ఆమె అసహనం వ్యక్తం చేశారు.సినిమా రంగంలో నటులు భారీ పారితోషికాలు అందుకుంటారు. వారికి ఉండే ప్రజాదరణ, స్టార్‌డమ్ తక్కువ కాలంలోనే కోట్లలో ఆదాయాన్ని ఆర్జించి పెడుతుంది. అదే సమయంలో, రాజకీయాలు ముఖ్యంగా క్షేత్రస్థాయిలో ప్రజల కోసం పనిచేసే ప్రజాప్రతినిధులకు ఆదాయం కంటే ఖర్చులే అధికం. సినిమా స్టార్‌గా ఒక్క సినిమాకు కోట్లు తీసుకునేవారు, రాజకీయాల్లోకి వచ్చాక జీతం, అలవెన్సులు మాత్రమే ప్రధాన ఆదాయ వనరుగా ఉంటాయి. ఇది వారి మునుపటి ఆదాయంతో పోలిస్తే చాలా తక్కువ. ప్రజాప్రతినిధి అయిన తర్వాత నియోజకవర్గంలో పర్యటనలు, కార్యకర్తలను, ప్రజలను కలుసుకోవడం, వారి సమస్యలను పరిష్కరించడానికి అయ్యే ఖర్చులు ఊహించిన దానికంటే ఎక్కువగా ఉంటాయి. నటులకు తెరపై ఉండే గ్లామర్, రాజకీయాల్లో కనిపించదు. ఇక్కడ నిజమైన ప్రజాసేవ, క్షేత్రస్థాయి కష్టాలు, రాజకీయ ఒత్తిళ్లు ఉంటాయి. సినిమాలు, రాజకీయాలు రెండూ సమయాన్ని, శక్తిని డిమాండ్ చేస్తాయి. సినిమా పారితోషికం కోసం కొంత సమయం కేటాయించి, రాజకీయాలకు పూర్తి న్యాయం చేయలేకపోవడం, లేదా పూర్తిగా సినిమాలను వదులుకోలేకపోవడం వంటి సందిగ్ధత కూడా వారిలో ఆందోళన కలిగిస్తుంది.సురేశ్ గోపీ, కంగనా రనౌత్ వంటి ప్రముఖ నటుల వ్యాఖ్యలు? వెండితెర వెలుగులు, రాజకీయాల క్లిష్టత మధ్య ఉన్న ఆర్థిక, వాస్తవ వ్యత్యాసాన్ని స్పష్టంగా తెలియజేస్తున్నాయి. గోపి కేరళ నుండి కొత్తగా ఎన్నికైన రాజ్యసభ సభ్యుడు, బిజెపి అనుభవజ్ఞుడైన సి సదానందన్ మాస్టర్‌ను కేంద్ర మంత్రివర్గంలో తన స్థానంలో నియమించాలని సిఫార్సు చేశారు. మాస్టర్ రాజకీయ సహకారాలను ఆయన హైలైట్ చేస్తూ "నన్ను తొలగించిన తర్వాత సదానందన్ మాస్టర్‌ను కేంద్ర మంత్రిగా చేయాలని నేను నిజాయితీగా చెబుతున్నాను. ఇది కేరళ రాజకీయ చరిత్రలో ఒక కొత్త అధ్యాయంగా మారుతుందని నేను నమ్ముతున్నాను" అని అన్నారు. **1994**లో సిపిఐ(ఎం) కార్యకర్తలు చేసిన దాడిలో రెండు కాళ్లను కోల్పోయిన రాజకీయ హింస నుండి బయటపడిన మాస్టర్, ఉత్తర కన్నూర్ రాజకీయాల్లో మంచి పేరు సంపాదించారు.మలయాళ సినిమా రంగంలో అత్యంత ప్రజాదరణ పొందిన నటులలో ఒకరైన సురేష్ గోపి **2016** అక్టోబర్‌లో బిజెపిలో చేరారు. **2024**లో త్రిసూర్ నుండి లోక్‌సభకు ఎన్నికయ్యారు. జాతీయ రాజకీయాల్లోకి ప్రవేశించినప్పటి నుండి, గోపి తన సినీ కెరీర్‌ను చాలావరకు నిలిపివేశారు, కానీ తన రాజకీయ బాధ్యతలను నిర్వర్తిస్తూనే నటనకు తిరిగి రావాలని కోరుకుంటున్నట్లు అనేకసార్లు వ్యక్తం చేశారుప్రజా జీవితంలో నిజాయితీగా, నిస్వార్థంగా పనిచేయాలంటే, ఆదాయం కంటే ఖర్చులే అధికంగా ఉండే ప్రస్తుత రాజకీయ వ్యవస్థలో, తగినంత జీతం, అలవెన్సులు లేకపోవడం వల్ల నిస్వార్థ ప్రజాసేవకు అడ్డుగోడగా మారుతుందని ఈ వ్యాఖ్యలు సూచిస్తున్నాయి. సినిమా రంగం నుంచి వచ్చిన సెలబ్రిటీలకు ఇప్పుడిప్పుడే రాజకీయాల్లోని ఈ ఖర్చుల తత్వం బోధపడుతున్నట్టు కనిపిస్తోంది. ఇది కేవలం వ్యక్తిగత ఆవేదన మాత్రమే కాదు, భారత రాజకీయాల్లో నిజాయితీగా పనిచేయాలనుకునే ప్రతి ప్రజాప్రతినిధి ఎదుర్కొనే సవాలుకు అద్దం పడుతోంది.

## పాకిస్తాన్ కు ఓ వైపు.. అమెరికా..మరో వైపు చైనా

**హైదరాబాద్, అక్టోబరు 16, (లక్ష్యం న్యూస్)**
యుద్ధం జరిగిన ప్రతీసారి భారత్ చేతిలో చావుదెబ్బతింటోంది మన దాయాది దేశం. యుద్ధంలోనే కాదు క్రికెట్‌లోనూ అదే పరిస్థితి. వాపును చూపుకుని బలుపుగా భావిస్తూ భారత్‌తో కయ్యానికి కాలుదువ్వుతుంది.. దెబ్బ కొట్టగానే కాళ్ల బేరానికి వస్తోంది. ఇటీవల ఆపరేషన్ సిందూర్ దెబ్బకు ఎయిర్ బేస్‌లకు ప్యాచ్ వర్క్ చేసుకుంటున్న పాకిస్తాన్‌కు ట్రంప్ అండగా నిలిచారు. మొన్నటి వరకు చైనా అండ చూసుకుని ఎగిరెగిరి పడిన పాకిస్తాన్.. ఇప్పుడు అమెరికా అండతో భారత్‌పై రివేంజ్ తీసుకోవాలని భావిస్తోంది.పాకిస్తాన్ ఇప్పటివరకు చైనా మద్దతుతో నిలబడింది. అయితే 2025లో, పాక్ కొత్త వ్యూహంగా అమెరికా చేతితో డీల్ చేసేందుకు యత్నిస్తున్నట్టు రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. దీన్ని సుదీర్ఘ కాలంగా మాదిరిగా భావించి, అమెరికా కూడా పాకిస్థాన్ వ్యూహాల్లో మరింత పలకరించటం కనిపిస్తోంది. అయితే, అమెరికా అధ్యక్షుడైన ట్రంప్ మామూలోడు కాదని, అవసరమైతే కఠిన నిర్ణయాలు తీసుకునే వ్యక్తి కాబట్టి, పాక్ మరోసారి తప్పుకోకపోతుందని భావిస్తున్నారు.పాక్ చైనాతో కూడిన ఒప్పందాలు, ఆర్థిక సహకారాలు పెద్ద మొత్తంలో ఉన్నా, పాకిస్తాన్ అంతర్గతంగా సవాళ్లు ఎదుర్కొంటుంది. పెరిగిన అప్పులు, రాజకీయ అస్థిరతలు తలనొప్పులుగా మారాయి. అందువల్ల, పాక్ అల్టర్నేటివ్ మద్దతుల కోసం అమెరికాను కోరుతోంది. అయితే, అమెరికా?పాక్ డీల్ లో అమెరికా దృష్టి మరింత కఠినపడి, పాక్ ప్రవర్తనపై కట్టుదిట్టం పెరిగే అవకాశాలు ఉన్నాయి, అంటే పాక్ ఈసారి మరల పొరపాటు చేయటం దీర్ఘకాలంలో దుష్పరిణామాలు కలుగజేయవచ్చు.పాకిస్తాన్ వ్యూహాలు భారత భద్రతా విశ్లేషకులకు పెద్ద సవాలు. ప్రస్తుతం, పాక్?చైనా సంబంధాల మధ్య తాత్కాలిక మార్పులు వస్తున్నప్పటికీ, ఇండియా కీలక కారణంగా మిగిలి ఉంటుందని అంచనా. భారతం తన భద్రతా పథకాలను మరింత గట్టి చేస్తూ, అంతర్జాతీయ మైదానంలో కొత్త చట్టాలు, దృఢత చూపించాల్సి ఉంటుంది. ట్రంప్ మాదిరి కట్టుదిట్ట నేత నేతృత్వం కారణంగా, అమెరికా?భారత్?ఇతర మైత్రి సంబంధాలు పాకిస్తాన్ వ్యూహాలను సమర్థవంతంగా ఎదుర్కోవడానికి కీలకం అవుతాయి.పాక్?భారత్ మధ్య భవిష్యత్ గణనీయమైన మార్పులు చూస్తామని సూచిస్తున్నారు. పాక్ ఇప్పుడు అమెరికా చేతితో ప్రయోగాలు చేస్తుండగా, భారత్ దీన్ని గమనించి సహజ ప్రతిస్పందన చర్యలను పలు మెలకువలతో చేర్పించాల్సి వస్తుంది.

## డాక్టర్ మనజీర్ జిలాని సమూన్ అభినంధించిన ఏపీ ఫర్టిలైజర్స్, పెస్టిసైడ్స్ అండ్ సీడ్ డీలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్



గుంటూరు అక్టోబర్ 16(లక్ష్యం న్యూస్):: ఆంధ్రప్రదేశ్ ఫర్టిలైజర్స్, పెస్టిసైడ్స్ అండ్ సీడ్ డీలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ తరపున నూతనముగా వ్యవసాయ శాఖ కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన ప్రస్తుత పరిస్థితులలో రాష్ట్రంలోని డీలర్లు ఎదుర్కొందుచున్న సమస్యలను, ఫర్టిలైజర్స్ లభ్యత విషయం గురించి తెలియజేయడం జరిగినది వారు ఈ రబీ సీజన్లో రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా ముందస్తుగానే అన్ని ఏర్పాట్లు చేశామని తెలియజేస్తూ డీలర్లు ఎదుర్కొనుచున్న సమస్యలను పరిష్కరించటానికి సానుకూలంగా సానుకూలంగా స్పందించినారు. కమిషనరు గారిని కలిసిన వారిలో రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షులు వజ్రాల వెంకట నాగిరెడ్డి కోశాధికారి కె విజయకుమార్ గారు ఉపాధ్యక్షులు చక్కా రవికుమార్ గారు భీమవరపు శ్రీనివాస రెడ్డి గారు కార్యవర్గ సభ్యులు ఆర్ చలపతిరావు గారు బి సంజీవరెడ్డి గారు తదితరులు ఉన్నారు.

## ఆంధ్రప్రదేశ్‌లోమటన్, చికెన్‌షాపులు, విక్రయాలకు సంబంధించి కీలక నిర్ణయం

**(లక్ష్యం న్యూస్)**
ఆంధ్రప్రదేశ్‌లో చికెన్‌షాపులు, విక్రయాలకు సంబంధించి కీలక నిర్ణయం తీసుకున్నారు. చికెన్ వ్యాపారంలో అక్రమాలను అరికట్టేందుకు కొత్త లైసెన్సింగ్ విధానాన్ని తీసుకురావాలని నిర్ణయించింది.రాష్ట్ర మాంసాభివృద్ధి సంస్థ, చికెన్ వ్యాపారంలో పారదర్శకతను పెంచడానికి ఈ లైసెన్సింగ్ విధానాన్ని ప్రవేశపెడుతోంది. దీని ద్వారా ప్రతి చికెన్ దుకాణానికి లైసెన్స్ తప్పనిసరి అవుతుంది. ఈ లైసెన్స్ ద్వారా కోళ్ల సప్లై చైన్‌ను పూర్తిగా పర్యవేక్షించవచ్చు. పౌల్ట్రీ ఫారాల నుంచి కోళ్లు ఎక్కడి నుంచి వస్తున్నాయి, షాపుల యజమానులు ఎవరికి అమ్ముతున్నారు అనే విషయాలను ట్రాక్ చేసేలా పక్కా వ్యవస్థను ఏర్పాటు చేయాలని రాష్ట్ర మాంసాభివృద్ధి సంస్థ బోర్డు తీర్మానించింది. ఈ సమాచారం అంతా నమోదు చేస్తారు.ఈ మేరకు విజయవాడలో పశు సంవర్ధకశాఖ డైరెక్టర్ కార్యాలయంలో సంస్థ ఛైర్మన్ చంద్ర దండు ప్రకాష్‌నాయుడు ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఈ నిర్ణయాలు తీసుకున్నారు. డైరెక్టర్లు ప్రవీణ, అజ్మద్దీన్, పశు సంవర్ధక శాఖ సంచాలకులు టి.దామోదర్‌నాయుడు, ఇతర అధికారులు పాల్గొన్నారు. గతంలో జరిగిన మాంసం మాఫియా అక్రమాలపై విచారణ జరిపి, బాధ్యులపై చర్యలు



తీసుకోవాలని కూడా నిర్ణయించారు.ఈ కొత్త విధానం చికెన్ వ్యాపారంలో అక్రమాలకు అడ్డుకట్ట వేస్తుందని అధికారులు భావిస్తున్నారు.ఆరోగ్యాంధ్రప్రదేశ్ లక్ష్యంగా, రాష్ట్ర ప్రభుత్వం మాంసం దుకాణాల క్రమబద్ధీకరణపై దృష్టి సారించింది. మున్సిపాలిటీల్లో మాంసం దుకాణాలపై ఆకస్మిక దాడులు చేసి, అక్రమాలను అరికట్టాలని నిర్ణయించింది. హోటల్స్, రెస్టారంట్ల నిర్వాహకులు తప్పనిసరిగా గుర్తింపు పొందిన చికెన్ షాపుల నుంచే మాంసం కొనుగోలు చేసేలా ప్రోత్సహించడంతో పాటు, స్టెరాయిడ్లు వాడిన కోళ్ల అమ్మకాలను పూర్తిగా నియంత్రించనుంది. చికెన్ షాపుల్లో వ్యర్థాలను చేపలకు ఆహారంగా వాడుతున్న మాఫియాను అరికట్టి, ప్రజారోగ్యానికి ఇబ్బంది కలగకుండా వ్యర్థాలను సేకరించి, సురక్షితంగా పారవేయాలని ఆదేశించింది.అక్రమ కబేళాలపై దాడులు నిర్వహించి, కేరళ, థాయ్‌లాండ్ వంటి ప్రాంతాలకు గోవులను అక్రమంగా తరలించకుండా కఠిన చర్యలు తీసుకోనుంది. పీ-4 విధానంలో మాంసాభివృద్ధి సంస్థ ద్వారా మున్సిపాలిటీలు, పంచాయతీల్లో ఒక్కో మోడల్ దుకాణం చొప్పున ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించే పశువుల సంతలను కూడా పర్యవేక్షించి, అక్కడ కూడా నాణ్యతా ప్రమాణాలు పాటించేలా చర్యలు తీసుకోనుంది. ఈ చర్యల ద్వారా ప్రజలకు నాణ్యమైన మాంసాన్ని అందుబాటులోకి తెచ్చి.. ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ లక్ష్య సాధన దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోంది. నాణ్యతలేని చికెన్, మటన్ కారణంగా ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారు.. ఈ క్రమంలోనే రాష్ట్ర మాంసాభివృద్ధి సంస్థ రంగంలోకి దిగింది. ప్రజలకు నాణ్యమైన మాంసం అందించే దిశగా అడుగులు వేస్తోంది.. అందుకే ఈ కీలక నిర్ణయాలు కూడా తీసుకున్నారు.

## మిర్చి యార్డును సందర్శించిన కలెక్టర్: క్రయ విక్రయాలపై ఆరా

**గుంటూరు అక్టోబర్ 16 లక్ష్యం ప్రతినిధి**
మిర్చి యార్డులో క్రయ విక్రయలావాదేవీల పైన రైతాంగ సమస్యల పైన త్వరలో అవగాహన పెంచుకొని సమస్యలను పరిష్కరిస్తామని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా , జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ అన్నారు. గురువారం యార్డులోపర్యటించారు. మిర్చి యార్డులో కార్యకలాపాలు పరిశీలించారు. రైతు నుండి ఎగుమతిదారు వరకు జరిగే ప్రక్రియను స్వయంగా తనిఖీ చేశారు. రైతుల శ్రేయస్సుకు సహకరించి కార్యకలాపాలు నిర్వహించాలని సూచించారు. బిడ్డింగ్ రూమ్ ను పరిశీలించారు.మిర్చి యార్డులో కార్యకలాపాలను మార్కెటింగ్ శాఖ సహాయసంచాలకులు సత్యనారాయణ చౌదరి, యార్డు ఇన్ ఛార్జ్ సుబ్రహ్మణ్యం, వ్యాపారులు వివరించారు. మిర్చి యార్డులో రైతులు



స్వయంగా విక్రయించడం జరుగుతుందని తెలిపారు. ఉదయం 7 గంటల నుంచి కార్యకలాపాలు ప్రారంభం అవుతాయని అన్నారు. 415 మంది ట్రేడర్లు ఉన్నారని తెలిపారు. మార్కెట్ ధరకు అనుగుణంగా ఎగుమతి ధరలు ఉంటాయని వివరించారు. పంట కాలంలో రెండు లక్షల బస్తాల వరకు సరుకు వస్తుందని, మిగిలిన కాలంలో ఏభై వేల బస్తాల వరకు వస్తాయని చెప్పారు. చైనా, థాయిలాండ్, కొలంబో, ఇండోనేసియా, మలేసియా తదితర దేశాలకు ఎక్కువగా ఎగుమతులు జరుగుతాయన్నారు. తేజ రకం ఎగుమతుల్లో ప్రధానమైనది పేర్కొన్నారు. 334, 341 రకం స్థానిక వినియోగానికి ఉపయోగిస్తారని తెలిపారు. గత ఏడాది దిగుబడులు ఎక్కువగా ఉండటం, నాణ్యత కొంత మేర తక్కువగా ఉండటం వలన ధరలు తక్కువగా ఉన్నాయని వివరించారు. ఈ కార్యక్రమంలో యార్డు ప్రత్యేక శ్రేణి కార్యదర్శి ఏ. చంద్రిక తదితరులు పాల్గొన్నారు.

## క్రెడిట్ కార్డు ఇస్తామని మోసం

**కొల్లిపర అక్టోబర్ 16 (లక్ష్యం న్యూస్)**
కొల్లిపర మండలంలో వివిధ రకములైన మోసాలకు పాల్పడుతున్న దుండగులు. క్రెడిట్ కార్డు ఇస్తామని ఫోన్ చేసి, ఆధార్, పాన్ వివరాలను సేకరించి ఓటీపీ చెప్పించుకుని ఒక వ్యాపారిని దగ్గర నుండి 76 వేల రూపాయలు మోసం చేశారు. ఈ సంఘటనపై గురువారం కొల్లిపర పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదు మేరకు ఎస్ఐ పి. కోటేశ్వరరావు మాట్లాడుతూ దుండగులు వివిధ రకాలైన మోసాలకు పాల్పడుతున్నారు. కనుక ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఆ విధంగా ఎవరైనా మోసపూరితమైన ఫోన్ కాల్ చేస్తే దయచేసి మీ బ్యాంకు, ఆధార్ కార్డు, పాన్ కార్డు లకు సంబంధించిన డీటెయిల్స్ ను ఇవ్వవద్దని, ఓటీపీ లు లాంటివి ఫోన్లో ఎవరికి కూడా చెప్పవద్దని ఎస్సై తెలిపారు. ఇటువంటి



నేరాలకు పాల్పడేవారిని సైబర్ క్రైమ్ నేరస్తులుగా గుర్తించి వారికి తగిన శిక్ష పడేలాగా చేస్తామని ఎస్సై చెప్పారు. బ్యాంకుల నుంచి ఫోన్ చేస్తున్నామని చెప్పి ఓటిపి ద్వారా మోసాలకు పాల్పడుతున్నారని అలాంటి మోసాలను అరికట్టాలంటే ప్రజలు కూడా అటువంటిది ఆధారాలను నేరస్తులకు అందించవద్దని ఎస్ఐ పి.కోటేశ్వరరావు తెలిపారు.




## సమర్ధనం సంస్థ దివ్యాంగుల జాబ్ మేళాకు విశేష స్పందన



**గుంటూరు అక్టోబర్ 16 లక్ష్యం ప్రతినిధి**
గుంటూరులో సమర్ధనం సంస్థ నిర్వహించే జాబ్ మేళాలను దివ్యాంగులంతా సద్వినియోగం చేసుకోవాలని సమర్ధనం సంస్థ ఏపీ చాప్టర్ అధ్యక్షులు పరమహంస, మేనేజర్ రంగారావు,మాజేటి కళాశాల ప్రిన్సిపల్ బోసు బాబు పిలుపునిచ్చారు గురువారం బ్రాడీపేట లోని మాజేటి గురవయ్య కళాశాలలో జరిగిన మెగా జాబ్ మేళాలో వారు పాల్గొన్నారు. సుమారు 450 మంది దివ్యాంగులు ఇంటర్వ్యూలకు హాజరయ్యారు. 10వ తరగతి,ఇంటర్, డిగ్రీ,పీజీ తో పాటు ప్రొఫెషనల్ కోర్సులు చేసిన దివ్యాంగులు కూడా ఈ ఇంటర్వ్యూలకు హాజరయ్యారు. అలాగే ఐటిఐ, బీటెక్ వంటి కోర్సులు చేసిన విద్యార్థులు కూడా హాజరయ్యారు. సుమారు 150 మంది నిరుద్యోగులను ఆయా కంపెనీలు ఎంపిక చేసుకుని ఉద్యోగ అవకాశాలు కల్పించాయి.ఈ సందర్భంగా పరమహంస రంగారావు బోసు బాబు మాట్లాడారు. సమర్ధనం సంస్థ నిర్వహించిన జాబ్ మేళాకు పెద్ద సంఖ్యలో దివ్యాంగులు హాజరవ్వడం హర్షదాయకం అన్నారు.భవిష్యత్తులో దివ్యాంగుల కోసం మరిన్ని జాబ్ మేళాలు నిర్వహిస్తామని వెల్లడించారు అయ్యా



మేళాలను దివ్యాంగులంతా సద్వినియోగం చేసుకొని ఉద్యోగ అవకాశాలు పొందాలని పరమహంస రంగారావు బోసు బాబు పిలుపునిచ్చారు.

## జిఎస్టి ఫలాలు ప్రజల చెంతకు చేరాలి : కలెక్టర్ఆన్సరియ

**గుంటూరు అక్టోబర్ 16 లక్ష్యం ప్రతినిధి**
జీఎస్టీ టు సంస్కరణల ఫలాలను ప్రజలకు అవగాహన కల్పించాలని,తద్వారా పొందే లాభాలను వారు గ్రహించేటట్లు చేయాలని, జిల్లా కలెక్టర్ అన్సా రి య కోరారు.గురువారం ఏసీ కళాశాలలో జీఎస్టీ అవగాహన ప్రదర్శన కార్యక్రమం జరిగింది. కార్యక్రమాన్ని జిఎస్టి జాయింట్ కమిషనర్ గీతామాధురి,,అసిస్టెంట్ కమిషనర్ అనసూయ డిప్యూటీ మేయర్ సజీల తదితరులతో కలిసి కలెక్టర్ అన్సా రియా ప్రారంభించారు. జీఎస్టీ తగ్గించిన నిత్యవసర సరుకులు, గృహ ఉపకరణాలు,దుస్తులు, పాదరక్షలు ఇతర ఐటమ్స్ ను పరిశీలించారు. 12 నుండి ఐదు శాతానికి తగ్గిన వ్యవసాయ ఉత్పత్తులను పరిశీలించారు. అలాగే జీరో శాతం గా ఉన్న



బియ్యం పాలు, కందిపప్పు, కూరగాయలు తదితర వాటిల్ని పరిశీలించారు. అలాగే విలాస వస్తువులు, కార్లు పరిశీలించారు. జీఎస్టీ తగ్గింపుతో పేద మధ్యతరగతి వర్గాలకు ఆయా సరుకులు,వస్తువులు చౌక ఆయాయని ఆమె అన్నారు. జిఎస్టి 2తో తగిన సరుకుల ధరలను ప్రజలు గ్రహించాలని, ఆ దిశగా అధికారులు కూడా ప్రజలకు అవగాహన కల్పించాలని ఆమె ఆకాంక్షించారు. ప్రస్తుతం అధికారులు చేస్తున్న అవగాహన పరిస్థితులను ఆమె అభినందించారు. జీఎస్టీ తగ్గింపు పై నెలరోజులపాటు జిల్లా వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ జీఎస్టీ తగ్గింపుతో ప్రజలకు ఆర్థిక భారం తగ్గిందని కలెక్టర్ అన్స రియా వివరించారు.

## ఆహారం బాగుంటే ఆరోగ్యం బాగుంటుంది ఆరోగ్యమే మహా భాగ్యం

### - ప్రపంచ ఆహార భద్రత దినోత్సవం

**నరసరావుపేట అక్టోబర్ 16 (లక్ష్యం న్యూస్)::**
నరసరావుపేట మండలంలోని కేసానుపల్లి గ్రామ పరిధి లో గల ఎం ఏ ఎం అగ్రికల్చర్ కళాశాలలో ప్రపంచ ఆహార దినోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న పల్నాడు జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్, ఎం ఏ ఎం కళాశాల చైర్మన్ మేదరమెట్ల రామ శేషగిరిరావు మాట్లాడుతూ "అన్నపు రాశులు ఒక వైపు. ఆకలి కేకలు వేరొక వైపు. తింటే అరగని వారు ఒక వైపు. తినడానికి ఏదీ దొరకని వారు వేరొక వైపు" మెరుగైన ఆహారం మరియు మెరుగైన భవిష్యత్తు కోసం చేయి చేయి కలిపి ముందుకు వెళ్ళాలి అని పిలుపునిచ్చారు. ఆహారం అనేది మనం ఆనందించేది మాత్రమే కాదు, ప్రతి ఒక్కరి ప్రాథమిక హక్కు ఇది మనకు జీవించడానికి, అవసరమైన శక్తిని మరియు బలాన్ని ఇస్తుంది. అయితే ప్రతి ఒక్కరు తమకు అవసరమైన ఆహారాన్ని పొందే అదృష్టవంతులు



కారు. మనలాంటి పిల్లతో సహా లక్షలాది మంది ప్రతిరోజు ఆకలితో నిద్ర పోతున్నారు. ఇక్కడే మనం మార్పు తీసుకురావచ్చు . భారతదేశ యువ పౌరులుగా, మన దగ్గర ఉన్న ఆహారాన్ని వృధా చేయకుండా, దానిని విలువైనదిగా భావించాలి అని తెలిపారు. ఈ కార్యక్రమములో పాల్గొన్న ఎం ఏ ఎం మహిళా ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ సాధినేని రామారావు ఈ ప్రపంచ ఆహా ర దినోత్సవం సందర్భంగా ఆహారాన్ని వృధా చేయకుండా ఉంటామని మరియు మన



సమాజంలో ఆకలిని అంతం చేసే ప్రయత్నాలకు మద్దతు ఇస్తామని ఆకలి లేని భవిష్యత్తు కోసం పనిచేస్తాం ప్రతిజ్ఞ చేయించారు. అగ్రికల్చరల్ ప్రిన్సిపల్ గోపి క్రిష్ణ వ్యవసాయం మరియు మనం తినే ఆహారాన్ని పండించడంలో రైతు కృషి, మనకు ఆహారం ఎక్కడినుండి వస్తుందో తెలుసుకోవాలి అని చెప్పేరు. ఈ కార్యక్రమంలో ఎం ఏ ఎం మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ చంద్రరెడ్డి, అగ్రికల్చరల్ స్టాఫ్ జోసఫ్ , స్వాతి పాల్గొన్నారు.

# ఎంపిఎం కళాశాలలో సాఫ్ట్ స్కిల్స్ మీద అవగాహన సదస్సు





**నరసరావుపేట అక్టోబర్ 16 (లక్ష్యం న్యూస్)::** నరసరావుపేట మండలం కేసనపల్లి లోనీ ఎం ఏ ఎం కళాశాల నందు సాఫ్ట్ స్కిల్స్ మీద అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి కళాశాల డైరెక్టర్ దరువురి శ్రావ్య పృధ్విరాజ్ ముఖ్యఅతిథిగా విచ్చేశారు, శ్రావ్య పృధ్విరాజు స్టూడెంట్స్ ఉద్దేశించి మాట్లాడుతూ సాఫ్ట్ స్కిల్స్ అంటే వ్యక్తిత్వం, సామాజిక నైపుణ్యాలు, కమ్యూనికేషన్, మరియు నాయకత్వం వంటి వ్యక్తిగత లక్షణాలు. ఇవి ఒక వ్యక్తి ఇతరులతో ఎలా వ్యవహరిస్తారో తెలియజేస్తాయి మరియు వృత్తిపరమైన వాతావరణంలో విజయవంతం కావడానికి సహాయపడతాయి. హార్డ్ స్కిల్స్ (సాంకేతిక నైపుణ్యాలు)కి ఇవి భిన్నంగా ఉంటాయి. కేవలం సాంకేతిక నైపుణ్యాలు మాత్రమే కాకుండా, ఈ నైపుణ్యాలు కూడా ఉద్యోగంలో విజయానికి కీలకం. కార్యాలయాల్లో సహకారాన్ని, టీమ్‌వర్క్‌ను మెరుగుపరుస్తాయి, సంక్లిష్ట సమస్యలను పరిష్కరించడంలో సహాయపడతాయి శారీరక పెరుగుదల ఏదో ఒక స్థాయిలో ఆగిపోతుంది కానీ మానసిక పెరుగుదలనేది మానసిక వికాసం అనేది నిరంతర ప్రక్రియ అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రెడ్డి వెంకట వరప్రసాద్ రావు గారు మాట్లాడుతూ స్టూడెంట్స్ కి మెమరీ ని ఏ విధంగా డెవలప్ చేసుకోవాలి అనే పలు అంశాల గురించి చర్చించారు, ఈ మెమరీ స్కిల్స్ తో పాటుగా వేదిక్ మ్యాథ్స్ సంబంధించి స్టూడెంట్స్ కి కొన్ని టిప్స్ తెలియజేశారు అదేవిధంగా హ్యూమన్ క్యాలెండర్ గురించి స్టూడెంట్స్ కి ఎక్స్ప్లెయిన్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంవి ఆంజనేయులు , రెడ్డి జాలయ్య, ఫిజియోథెరపీ ప్రిన్సిపల్ డాక్టర్ శంకర్,మరియు బీఎస్సీ ఎం ఎల్ టి ప్రిన్సిపల్ గోపి, పాల్గొన్నారు

# నేతాజీ నగర్ జెడ్పీహెచ్.ఎస్ ను ఆకస్మికంగా సందర్శించిన కలెక్టర్

**గుంటూరు, అక్టోబరు 16 లక్ష్యం ప్రతినిధి**

ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులు అంకితభావంతో విధులు నిర్వహించి విద్యార్థుల ఉజ్వల భవితకు బాట వేయాలని కలెక్టర్ అన్సరియా, జెసి శ్రీవత్సవ కోరారు. గుంటూరు గ్రామీణ మండలం లాలుపురం నేతాజీ నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఒకటవ తరగతి విద్యార్థుల హాజరు పరిశీలించారు. మొత్తం విద్యార్థుల సంఖ్య, హాజరు., హాజరు కాని విద్యార్థుల వివరాలు యాప్ లో తనిఖీ చేశారు. విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను తనిఖీ చేశారు. తరగతి గదిలో ఉన్న బోధనోపకరణాలను గూర్చి అడుగగా స్వయంగా తయారు చేసి విద్యార్థుల బోధనకు ఉపయోగించడం జరుగుతుందని వివరించగా సంతోషం వ్యక్తం చేశారు. పాఠశాల ఆవరణలో ఉన్న అంగన్వాడీ కేంద్రంను కూడా తనిఖీ చేశారు. విద్యార్థుల ఎత్తు, బరువులనుపరిశీలించారు .విద్యార్థులకు గుణాత్మక, ప్రామాణిక విద్యను అందించాలని



జిల్లా కలెక్టర్ సూచించారు. చిన్నప్పటి నుండి విలువలతో కూడిన విద్య అవసరమని చెప్పారు. సొంత పిల్లల్లా చూసుకుంటూ ఆదర్శప్రాయమైన భావి భారత పౌరులుగా తీర్చిదిద్దాలని అన్నారు. విద్యార్థుల చక్కటి ప్రవర్తన, ఉన్నత విద్య, వారి ఆరోగ్యం ప్రధాన బాధ్యతగా ఉపాధ్యాయులు తీసుకోవాలని ఆదేశించారు. విద్యార్థుల మధ్యాహ్న భోజనం నాణ్యత, తాగునీటిలో ఎటువంటి అలసత్వం వద్దని స్పష్టం చేశారు. ప్రధాన ఉపాధ్యాయులు అన్వర్ భాషా విద్యార్థుల హాజరు, యాప్ లో నమోదు తదితర అంశాలను వివరించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ వెంకటేశ్వర రావు



# ఇకపై ప్రభుత్వ హాస్టళ్లు- గురుకులాల నిర్వహణ- పర్యవేక్షణలపై బీసీ సంక్షేమ సంఘం



**మంగళగిరి అక్టోబర్ 16( లక్ష్యం న్యూస్ )**

ఇటీవల వెలుగు చూస్తున్న ప్రభుత్వ వసతి గృహాలు- గురుకుల- ఆశ్రమ పాఠశాలల్లోని విద్యార్థుల్లో కొందరు అస్వస్థతకు గురై ఆసుపత్రుల పాలు కావడం- కొందరు మృతి చెందటం చాలా బాధాకరమని, వీటి నిర్వహణ- పర్యవేక్షణలపై అన్ని జిల్లా కమిటీలు సమగ్ర సమాచారం సేకరించి రాష్ట్ర కార్యాలయానికి పంపాలని,ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకరరావు కోరారు. ఈ అంశంపై ఈరోజు స్థానిక మంగళగిరిలోని రాష్ట్ర కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించి,ఆ మేరకు తమ సంఘ రాష్ట్రవ్యాప్త నాయకులందరికీ పిలుపునిచ్చారు. ఇంకా వారు స్వాతంత్రం సిద్ధించి ఏడు దశాబ్దాలు పైబడుతున్నా, ఎన్ని ప్రభుత్వాలు మారుతున్నా, కోట్లాది రూపాయలు అట్టడుగు వర్గాల బాల-బాలికల సంక్షేమానికి- విద్యాభివృద్ధికి బడ్జెట్లలో కేటాయింపులు జరుపుతున్నప్పటికీ, అవినీతి- అసమర్థ పాలనల కారణంగా, సంక్షేమ హాస్టళ్లు- ఆశ్రమ-గురుకుల పాఠశాలల నిర్వహణ- పర్యవేక్షణలు ఇంకను అస్తవ్యస్తంగానే ఉంటున్నాయన్నారు. కనీస మౌలిక వసతుల కల్పన కూడా జరగడం లేదన్నారు ఇంకనూ ప్రభుత్వ వసతి గృహాలలో కనీసం మంచాలు- పరుపులు లేకుండా,విద్యార్థులకు నేలపడకలే దిక్కవుతున్నాయన్నారు. ప్రభుత్వాలు నిర్ణయించిన మెనూతో పోషక విలువలతో కూడిన ఆహార పదార్థాల నందించడం లేదన్నారు. సకాలంలో విద్యార్థులకు పుస్తకాలు-బ్యాగులు- యూనిఫామ్ లు అందించడం లేదన్నారు. విద్యార్థినీ-విద్యార్థుల సంఖ్య మేరకు టాయిలెట్లు, వాడకం మరియు మంచినీటి సదుపాయాలు సరిగా ఉండడం లేదన్నారు. నిల్వ ఉన్న కలుషిత ఆహార పదార్థాలు-కలుషిత త్రాగునీటిని విద్యార్థుల కందించడం వల్లే,అస్వస్థతకు గురి కావడం- చనిపోవడం జరుగుతున్నాయన్నారు. వసతి గృహాల విద్యార్థుల సమస్యలపై ఎన్నిసార్లు న్యాయస్థానాలు ముఖ్యంగా హైకోర్టుతో సహా మొట్టికాయలేసినా- మీడియా ఎంతగా గగ్గోలు పెడుతున్నా అధికారుల్లో మార్పు రావడం లేదన్నారు. తాగాగా ఇటీవలే మన్యం జిల్లా కురుపాం గిరిజన ఆశ్రమ పాఠశాల విద్యార్థులు జ్వరం, ఒళ్ళు నొప్పులు,వాంతులు లక్షణాలతో పచ్చకామెర్లకు గురై, 51 మంది అస్వస్థతకు గురి కావడం,అందులో ఇద్దరు మృతి చెందడం జరిగిందన్నారు.మళ్ళీ ఇటీవలే గుంటూరు జిల్లా పెదనందిపాడు మండలం అన్నపర్రు గ్రామంలోని బీసీ బాలుర హాస్టల్ లో 17 మంది వాంతులు- విరోచనాలతో అస్వస్థతకు గురై, స్థానిక పిహెచ్సిలో చికిత్స తీసుకోవడం మనందరికీ తెలుసన్నారు తరచూ ఇలాంటి సంఘటనలు ఎందుకు పునరావృతం అవుతున్నాయో... అలా జరగకుండా తీసుకోవలసిన ముందు జాగ్రత్తల గురించి, అధికారులతో పాటు-మన సంఘ నాయకులు కూడా ఆరా తీయాలన్నారు. అందుకు మన సంఘం ప్రతి జిల్లా అధ్యక్షుని నాయకత్వంలో ఐదుగురు సభ్యులతో కూడిన పర్యవేక్షణ కమిటీ, స్వంత-అద్దె భవనాలను గుర్తించాలని,అన్ని అద్దె భవనాలను, ప్రభుత్వమే నూతన భవనాలను నిర్మించి వైద్యంతో సహా అన్ని మౌలిక వసతులు కల్పించాలని కోరారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని జిల్లాలలోని హాస్టళ్లు- గురుకులాలను పర్యవేక్షించి, వివరాలను రాష్ట్ర కార్యాలయానికి పంపాలన్నారు. అన్ని పర్యవేక్షక కమిటీలు ఉన్నత స్థాయి అధికారులతోనూ,బీసీ శాఖ మంత్రి తోను, చివరగా సీఎంతో కూడా చర్చించి,సంబంధిత విద్యార్థుల అన్ని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని శంకరరావు తెలియజేశారు. ఇంకా ఈ ప్రెస్ మీట్ లో రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు కుమ్మర క్రాంతి కుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అన్నవరపు నాగమల్లేశ్వరరావు, రాష్ట్ర యువజన అధ్యక్షులు పారేపల్లి మహేష్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ శివరాం బాబాజీ, రాష్ట్ర నాయకులు అడపా శ్రీనివాసరావు మంగళగిరి నియోజకవర్గ యువజన అధ్యక్షులు ఆలా శివాజీ పలువురు బీసీ నాయకులు పాల్గొని ప్రసంగించారు.

### ప్రతి స్థాయిలో అవినీతికి తావు లేకుండా

# మెప్మా , బాధ్యతాయుత వ్యవస్థ కావాలి

## ప్రతి స్థాయిలో అవినీతికి తావు లేకుండా మెప్మా , బాధ్యతాయుత వ్యవస్థ కావాలి



**గుంటూరు అక్టోబర్ 16లక్ష్యం ప్రతినిధి**

పట్టణ పేదరిక నిర్మూలనే లక్ష్యంగా మెప్మా పయనించాలనిపశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే శ్రీమతి గళ్ళా మాధవి పిలుపునిచ్చారు.గురువారం గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో మెప్మా అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాధవి మాట్లాడారు.మెప్మా కార్యాలయాల పనితీరులో పారదర్శకత పూర్తిగా ఉండాలన్నారు. ప్రతి సీఈఓ, ప్రతి ఆర్పీతో, ప్రతి ఆర్పీ తమ పరిధిలోని గ్రూపులతో క్రమం తప్పకుండా మీటింగ్‌లు ఏర్పాటు చేసి, ఆ సమావేశాల మినిట్స్‌ను నమోదు చేసి సంబంధిత అధికారులకు నివేదించాల్సిన అవసరం ఉందన్నారు.మెప్మా వ్యవస్థలో డేటా పారదర్శకత పూర్తిగా లోపించిందని ఎమ్మెల్యే గళ్ళా మాధవి పేర్కొన్నారు. వందల కోట్ల రూపాయల స్కామ్‌లకు సంబంధించిన ఫిర్యాదులు బయటకు వచ్చినా ఇప్పటికీ వ్యవస్థను సరిచేసే ప్రయత్నం జరగలేదన్నారు.బ్యాంకులు, సీఈఓలు, సీఎంఓలు వంటి అన్ని స్థాయిల్లో పారదర్శకత లేకుండా జరిగే అక్రమాల పై కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ప్రభుత్వానికి చెడ్డపేరు తెచ్చే విధంగా కింది స్థాయిలో ఉన్న మెప్మా సిబ్బంది పనిచేస్తే వారి పైచర్యలుతీసుకొవాలని అధికారులను ఆదేశించారు.డ్వాక్రా పథకాన్ని రాష్ట్రానికి తీసుకువచ్చినది చంద్రబాబు నాయుడేనని ఎమ్మెల్యే గళ్ళా మాధవి గుర్తు చేశారు. మహిళా సాధికారత కోసం రూపొందించిన ఈ వ్యవస్థను మరింత ప్రభావవంతంగా కొనసాగించడం అందరి బాధ్యత అని చెప్పారు.మహిళల ఆత్మనిర్భరత కోసం ఈ పథకం ఆయన ఆలోచనలో నుంచి పుట్టినదని, దాని స్ఫూర్తిని కాపాడే విధంగా వ్యవస్థను నడిపించాలని సూచించారు.“మెప్మా సిబ్బంది ఎవరైనా ప్రజల వద్ద నుంచి డబ్బులు వసూలు చేస్తే లేదా అవినీతి పద్ధతులు అనుసరిస్తే వారి లాగిన్‌లను వెంటనే రద్దు చేయాలి అన్నారు. మెప్మా, గుంటూరు పశ్చిమ లో పూర్తి పారదర్శకంగా ఉండాలన్నారు. ప్రతి రుణం మంజూరు, సభ్యుల పంపిణీ సమయంలో సంబంధిత డివిజన్ ప్రెసిడెంట్లను, ప్రజా ప్రతినిధులను పాల్గొనేటట్లు చూడాలని ఎమ్మెల్యే మాధవిఅన్నారు.

## జీ జీ హెచ్ సూపరింటెండెంట్ ను అభినందించిన స్వచ్ఛంద సంస్థలు



**గుంటూరు అక్టోబర్ 16(లక్ష్యం న్యూస్)::**బిజినెస్ బై బ్రాహ్మణ గుంటూరు చాప్టర్ ప్రెసిడెంట్ కె శ్రీధర్ బాబు, ప్రముఖ ఆర్థోపెడిక్ సర్జన్, జిజిహెచ్ సూపరింటెండెంట్, బిజినెస్ బై బ్రాహ్మిన్ గుంటూరు చాప్టర్ కన్వీనర్ డాక్టర్ రమణ యశస్వి గారి పుట్టినరోజు సందర్భంగా జి జి హెచ్ లోని వారి చాంబర్లో వారికి శాలువా కప్పి పూల బొకేతో ఘనంగా సత్కరించడం జరిగింది వారిని కలిసి సత్కరించిన వారిలో బిజినెస్ బై బ్రాహ్మణ గుంటూరు చాప్టర్ ప్రెసిడెంట్ కె శ్రీధర్ బాబు, సెక్రటరీ బి హేమంత్, ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ వెలగలేటి గంగాధర్, వీర కుమార్, బందా సాయి, సాయిరాం, చైతన్య, మాధవ్, ఫణి కుమార్, కోటేశ్వరరావు, రమణ, రమాదేవి తదితరులు కలిసి హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపి ఇలా ప్రజాసేవలో ఆయన చిరకాలం ఉండాలని కోరుకున్నారు.




నందిగామ పట్టణం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సూపర్ %+టూ% సూపర్ సేవింగ్స్ కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ విప్ స్థానిక శాసన సభ్యురాలు తంగిరాల సౌమ్య ఆదేశానుసారం పట్టణ పరిధిలోని ఎంజి ప్యాలెస్, అనంతరం పల్లగిరి కొండపై జీఎస్టీ 2.0 సంస్కరణ ద్వారా రాష్ట్ర పర్యాటక ఆతిధ్య రంగాల్లో అభివృద్ధి మార్గము పై అవగాహన ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆర్డిఓ బాలకృష్ణ , కమిషనర్ జి లోవరాజు , ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఫణి శ్రీనివాస్ , సానిటరీ ఇన్స్పెక్టర్ దుర్గాప్రసాద్, రంగారావు , ఇంజనీరింగ్ కార్యదర్శులు, శానిటేషన్ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఏపీలో చికెన్ దుకాణాలకు లైసెన్స్ తప్పనిసరి....



**గుంటూరు అక్టోబర్ 16లక్ష్యం న్యూస్**

ప్రజలకు నాణ్యమైన చికెన్ అందించడమే ప్రభుత్వ లక్ష్యం.. పౌల్ట్రీ నుంచి దుకాణం వరకు కోళ్ల సరఫరాపై పర్యవేక్షణ..ఆంధ్రప్రదేశ్‌లో చికెన్ వ్యాపారంపై ప్రభుత్వం దృష్టి సారించింది..ప్రజలకు పరిశుభ్రమైన, నాణ్యమైన మాంసాన్ని అందించే లక్ష్యంతో రాష్ట్రవ్యాప్తంగా చికెన్ దుకాణాలకు లైసెన్సింగ్ విధానాన్ని తప్పనిసరి చేస్తూ కీలక నిర్ణయం తీసుకుంది..ఈ కొత్త నిబంధనతో అక్రమ వ్యాపారాలకు అడ్డుకట్ట వేయాలని భావిస్తోంది..ఈ నూతన విధానం ద్వారా కోళ్ల సరఫరా వ్యవస్థను పూర్తిగా ప్రభుత్వ పర్యవేక్షణలోకి తీసుకురానున్నారు. ఏ పౌల్ట్రీ ఫారం నుంచి ఎన్ని కోళ్లు ఏ దుకాణానికి వెళ్తున్నాయి, రోజువారీ అమ్మకాల వివరాలు..వంటి సమాచారాన్ని పక్కాగా నమోదు చేయనున్నారు.. దీనివల్ల కోళ్ల ఉత్పత్తి నుంచి వినియోగదారుడికి చేరే వరకు ప్రతి దశను ట్రాక్ చేయడం సులభతరం అవుతుందని అధికారులు భావిస్తున్నారు..అంతేకాకుండా, ఆరోగ్యానికి హాని కలిగించే స్టెరాయిడ్లు వాడి పెంచిన కోళ్ల విక్రయాలను పూర్తిగా నియంత్రించడంపై కూడా ఏపీ ప్రభుత్వం దృష్టి సారించింది...

## ఎంపీడీఓ R.V.S.ప్రసాదరావు నందిగామ మండలం పల్లగిరి గ్రామ సచివాలయమును ఆకస్మికంగా తనిఖీనిర్వహించారు



ఇందులో ముఖ్యముగా సిబ్బంది ఇంటై%శీ% బయోమెట్రిక్ హాజరును పరిశీలించడం అయినది, మరియు ప్రస్తుతం %+టాఔా% పరిధిలో జరుగుచున్న సర్వేలు కోశలం వర్క్ ఫ్రం హోమ్ సర్వే,బయోమెట్రిక్ అతెంటికేషన్,ఈ కే వైసీ మొదలగు సర్వే ల గురించి సిబ్బందికి తగు సూచనలు జారీచేశారు.సిబ్బంది సమయపాలన పాటించాలని అలా కాకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించినచో శాఖాపరమైన చర్యలు తీసుకొనబడును అని హెచ్చరించారు.అలాగే గ్రామంలో పారిశుధ్యము పరిశీలించడం అయినది.అలాగే %వీ+చీ=జు+టా% కు సంబంధించి జరుగుచున్న ఈ కే వై సీ సర్వే పూర్తి చేయవలసినదిగా ఎఫ్ మరియు లను ఆదేశించారు

## తెలుగు సినీ యాక్టర్ శ్రీకాంత్ అయ్యంగర్ , హాస్యనటుడు రాహుల్ రామకృష్ణ లను కఠినంగా శిక్షించాలి. షేక్ కరీం




**గుంటూరు అక్టోబర్ 16లక్ష్యం న్యూస్**

ఫాదర్ ఆఫ్ ది నేషన్ జాతిపిత మహాత్మా గాంధీ గారిపై అసభ్యకరంగా హేళన చేస్తూ దుర్భాషలాడిన తెలుగు సినీ యాక్టర్ శ్రీకాంత్ అయ్యంగర్ మరియు తెలుగు సినీ హాస్యనటుడు రాహుల్ రామకృష్ణ వీరిపైన ఎఫైర్ నమోదు చేసి కఠినంగా శిక్షించాలంటూ గుంటూరు జిల్లా %చీూఖ×% బృందం ఆధ్వర్యంలో గుంటూరు నగరంలో తూర్పు నియోజకవర్గంలో ఉన్న లాలపేట పోలీస్ స్టేషన్ లో కంప్లైంట్ నమోదు చేస్తూ ఇలాంటి దేశద్రోహ వ్యక్తులపైన కఠినంగా శిక్షించేంతవరకు మా పోరాటం ఆగదని ఆంధ్రప్రదేశ్ %చీూఖ×% కో ఆర్డినేటర్ మరియు జిల్లా %చీూఖ×% అధ్యక్షులు కరీం తెలియజేశారు.

## బిసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జిల్లా ఎస్సీ,ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ మెంబర్స్ గా ఎన్నికైన చింతిరాల బాలు, గోదా జాన్ పాల్ ని సన్మానించారు



**నరసరావుపేట అక్టోబర్ 16 (లక్ష్యం న్యూస్)::**

పల్నాడు జిల్లా బీసీ సంక్షేమ సంఘం కార్యాలయంలో పల్నాడు జిల్లా ఎస్సీ,ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ మెంబర్స్ గా ఎన్నికైన చింతిరాల మీరయ్య (బాలు), మరియు గోదా జాన్ పాల్ ని రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం అధికార ప్రతినిధి బాదుగున్నల శ్రీను, ఆధ్వర్యంలో సన్మానించి సత్కరించడం జరిగింది. బాదుగున్నల శ్రీనివాస్ మాట్లాడుతూ వీరి ఇరువురుతో గల స్నేహభావాన్ని మరియు పాలుపంచుకున్న ఉద్యమ కార్యక్రమాల్ని గుర్తు చేసుకుంటూ భవిష్యత్తులో మరిన్ని పదవులను అలంకరించి బడుగు బలహీన వర్గాలుకు అన్నివేళలా అందుబాటులో ఉంటూ సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి బాదుగున్నల శీను, యువజన విభాగం అధ్యక్షులు సుతారం విశ్వేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి దమ్మాటి మల్లికార్జున, కార్యదర్శులు తన్నీరు వెంకటేశ్వర్లు, ప్రసన్నకుమార్ మరియు ఆఫీసు ఇన్చార్జ్ బత్తుల వీర వెంకట రాజశేఖర్, మరియు ఎస్సీ సెల్ నాయకులు మల్లవరపు శ్యామ్, గిద్దల వెంకటేశ్వర్లు, కొండెపోగు సునీల్ రాజ్, మాల మహానాడు పల్నాడు జిల్లా సోషల్ మీడియా ఇంచార్జ్ గోదా బాల, నియోజకవర్గ వర్కింగ్ అధ్యక్షులు ఉస్తేల జయరావు, గోదా నీలాంబరం, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా చైతన్యమే...
లక్ష్యం
తెలుగు దినపత్రిక
శుక్రవారం ,17-10-2025

### బాణసంచా దుకాణాలకు లైసెన్స్ తప్పనిసరి

# : భద్రతపై మాచర్ల అధికారుల ఉక్కుపాదం

- నిర్దేశిత స్థలాల పరిశీలన.. తహసీల్దార్ కార్యాలయంలో సమీక్ష
- ప్రమాదాల నివారణకు పకడ్బందీ చర్యలు అవసరం: అధికారుల ఆదేశం
- మున్సిపాలిటీ, అగ్నిమాపక, రెవెన్యూ చలానాలతో మాత్రమే తాత్కాలిక లైసెన్స్






**మాచర్ల, అక్టోబర్ 16 : (లక్ష్యం న్యూస్)**
దీపావళి పండుగ సమీపిస్తున్న తరుణంలో పట్టణంలో బాణసంచా (దీపావళి మందులు) దుకాణాల ఏర్పాటు విషయంలో అధికార యంత్రాంగం అత్యంత అప్రమత్తమైంది. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు అధికారులు భద్రతా ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించారు.

**సాగర్ రోడ్డులో స్థలాల పరిశీలన**
బాణసంచా దుకాణాలు ఏర్పాటు చేసే స్థలాలను గురువారం అధికారులు సంయుక్తంగా పరిశీలించారు. ముఖ్యంగా సాగర్ రోడ్డులోని విశాల స్థలాలను పరిశీలించి, జనావాసాలకు, రద్దీ ప్రాంతాలకు దూరంగా, సురక్షితమైన ప్రదేశాల్లోనే తాత్కాలిక దుకాణాలను ఏర్పాటు చేయాలని వారు వ్యాపారులకు సూచించారు. ఈ పరిశీలనలో తహసిల్దార్ కిరణ్ కుమార్, కమిషనర్ వేణు బాబు, పట్టణ సిఐ ప్రభాకర్ రావు, మరియు ఫైర్ స్టేషన్ అధికారులు పాల్గొన్నారు.

**తహసిల్దార్ కార్యాలయంలో సమీక్ష**
స్థల పరిశీలన అనంతరం, తహసిల్దార్ కిరణ్ కుమార్ అధ్యక్షతన తహసిల్దార్ కార్యాలయంలో అత్యున్నత సమీక్షా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా అధికారులంతా భద్రతా ప్రమాణాలపై కఠినంగా వ్యవహరించాలని నిర్ణయించారు."బాణసంచా విక్రయించే ప్రతి దుకాణదారుడు ప్రభుత్వం నుంచి తప్పనిసరిగా లైసెన్స్ (తాత్కాలిక అనుమతి) పొందాలి. లైసెన్స్ లేకుండా దుకాణాలు ఏర్పాటు చేస్తే, పేలుడు పదార్థాల చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటాం," అని తహసిల్దార్ స్పష్టం చేశారు.

**లైసెన్స్ ఫీజు వివరాలు ఇలా..**
బాణసంచా దుకాణాలు ఏర్పాటు చేసుకునే వ్యాపారులు అనుమతి కోసం మూడు ప్రభుత్వ శాఖలకు సంబంధించిన చలానాలను తప్పనిసరిగా చెల్లించాల్సి ఉంటుందని అధికారులు తెలిపారు.

మున్సిపాలిటీ చలానా: రూ. 2,000
ఫైర్ స్టేషన్ చలానా: రూ. 500
రెవిన్యూ చలానా: రూ. 150

పాటించాల్సిన కఠిన భద్రతా నియమాలు
దుకాణాల వద్ద వ్యాపారులు కచ్చితంగా అన్ని భద్రతా వసతులను కలిగి ఉండాలని కమిషనర్ వేణు బాబు ఉద్ఘాటించారు. ఈ సందర్భంగా వారు తీసుకురావాల్సిన ముఖ్యమైన జాగ్రత్తలను వివరించారు:
అగ్నిమాపక సంసిద్ధత: ప్రతి దుకాణం వద్ద తప్పనిసరిగా ఇసుక బకెట్లు, నీరు నింపిన తొట్లు, మరియు ఫైర్ ఎక్స్‌టింగ్విషర్లను అందుబాటులో ఉంచాలి. అగ్నిప్రమాదం జరిగితే తక్షణమే స్పందించే ఏర్పాట్లు పక్కాగా ఉండాలి.
విద్యుత్ భద్రత: తాత్కాలిక షెడ్డులలో నాణ్యమైన విద్యుత్ తీగలు, పరికరాలు మాత్రమే వాడాలి. ఓవర్‌లోడ్ జరగకుండా, షార్ట్ సర్క్యూట్‌కు తావు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ధూమపానంపై నిషేధం: బాణసంచా అత్యంత సున్నితమైనది కాబట్టి, దుకాణం వద్దకు వచ్చే వినియోగదారులు, సిబ్బంది ఎవరూ ధూమపానం చేయకుండా 'నో స్మోకింగ్' బోర్డులను స్పష్టంగా ఏర్పాటు చేయాలి.దూరం పాటించాలి: అగ్ని ప్రమాదం సంభవించినా పక్క దుకాణానికి వ్యాపించకుండా ఉండేందుకు రెండు షాపుల మధ్య నిర్ణీత దూరం తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. పట్టణ సిఐ ప్రభాకర్ రావు మాట్లాడుతూ, అనుమతులు లేకుండా రహస్యంగా బాణసంచా నిల్వ చేసినా, విక్రయించినా పేలుడు పదార్థాల చట్టం ప్రకారం కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు కూడా భద్రతా ప్రమాణాలు పాటించే లైసెన్స్ కలిగిన దుకాణాల నుంచే బాణసంచా కొనుగోలు చేయాలని కోరారు. ఈ సమీక్షలో రెవెన్యూ, మున్సిపల్, పోలీస్, అగ్నిమాపక శాఖ సిబ్బంది వెంకటేశ్వర్లు ఎల్ ఎఫ్ ఎం. రాజశేఖర్ ఎఫ్ఎం చెందిన సిబ్బంది పాల్గొన్నారు

## పట్టటగలు ఇళ్లల్లో దొంగతనాలకు పాల్పడిన వ్యక్తిని అరెస్టు చేసిన ఎస్సై పి.కోటేశ్వరరావు





**కొల్లిపర అక్టోబర్ 16 (లక్ష్యం న్యూస్)**
మండల కేంద్రమైన కొల్లిపర గ్రామంలో ఈనెల 12వ తేదీ రాత్రి, 13వ తేదీ మధ్యాహ్నం దొంగతనాలు జరిగిన ఘటన వెలుగులోకి వచ్చింది. గ్రామంలో నివసిస్తున్న జొన్నల జాన్ రెడ్డి తండ్రి సుబ్బారెడ్డి అను అతను తన ఇంట్లో నిద్రిస్తూ ఉండగా ఐరన్ మెస్ కట్ చేసి డోర్ లాక్ తీసుకుని నిందితుడు ఇంట్లోకి చొరబడి ఇంట్లో ఉన్నటువంటి ల్యాప్టాప్, మొబైల్ ఫోను, బ్యాగ్ లో ఉన్నటువంటి వెండి వస్తువులు, నగదును దొంగలించుకుని వెళ్లినట్టు జాన్ రెడ్డి, దూల్ల వెంకట పుల్లారావు మరియు తియ్యగూరు విద్యాసాగర్ రెడ్డి, పోలీసులకు ఫిర్యాదు చేశారు. వారి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడం జరిగింది. ఆ దొంగతనాలకు పాల్పడినటువంటి వ్యక్తి కొల్లిపర గ్రామానికి చెందిన షేక్ శేషావలి %ం/శీ% ఖాజా వలి వయస్సు 19 సం. అను అతన్ని నిన్న సాయంత్రం కొల్లిపర గ్రామంలో అతని ఇంటివద్ద అరెస్ట్ చేసి దర్యాప్తు చేసి అతని వద్ద నుండి దొంగలించిన వస్తువులు లాప్టాప్, ఫోన్, వాచ్, వెండి ఉంగరం, బ్రాస్లెట్ మరియు ఇంకా అతను దొంగతనం చేయటానికి ఉపయోగించిన వస్తువులను కూడా సీట్ చేసి ఈరోజు కోర్టులో ప్రొడ్యూస్ చేయడం జరిగినది.

## నవంబర్ 3 నుండి మున్సిపల్ సమ్మెకు సన్నాహాలు
### - గుంటూరులో మహాత్మా గాంధీ విగ్రహానికి వినూత్న వినతిపత్రంఅందజేత



**గుంటూరు అక్టోబర్ 16 లక్ష్యం ప్రతినిధి**:.రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలంటూ ఏపీ మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయీస్ యూనియన్ ఆధ్వర్యంలో ఆందోళనలు వేడెక్కుతున్నాయి. ఈ నేపథ్యంలో గురువారం గుంటూరులోని లాలాపేట హిమనీ సెంటర్ వద్ద ఉన్న మహాత్మా గాంధీ విగ్రహానికి వినూత్నంగా వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోట మాలాద్రి పాల్గొని మాట్లాడారు., రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ కార్మికుల పట్ల చూపుతున్న నిర్లక్ష్య ధోరణి ఆందోళనకరమని పేర్కొన్నారు. గత రెండు సంవత్సరాలుగా విధుల్లో మరణించిన కార్మికుల కుటుంబ సభ్యులను ఔట్‌సోర్సింగ్ విధానంలో నియమించాలనే డిమాండ్‌ను ప్రభుత్వం పట్టించుకోవడంలేదన్నారు. అలాగే, 12వ పి.ఆర్.సి ప్రకటించి 30 శాతం మధ్యంతర భృతి (%×=%) ఇవ్వాలని, పర్మినెంట్ కార్మికుల పెండింగ్ బకాయిలు, డి.ఏ సత్వరం విడుదలచేయాలనికోరారు.అదేవిధంగా, డైలీవేజ్ కార్మికులను ఔట్‌సోర్సింగ్‌లోకి తీసుకోవడం, మున్సిపల్ ఔట్‌సోర్సింగ్ పారిశుద్ధ్య మరియు ఇంజనీరింగ్ కార్మికుల పదవీ విరమణ వయసును 60 నుండి 62 సంవత్సరాలకు పెంచాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్మికుల బ్యాంక్ ఖాతాలను బలవంతంగా యాక్సిస్ బ్యాంక్‌లోకి మార్చే ప్రయత్నాలను నిలిపివేయాలని, ఇళ్లు, ఇళ్ల స్థలాలు కేటాయించి మున్సిపల్ కాలనీలు నిర్మించాలనే డిమాండ్లు కూడా ఆయన ఉటంకించారు. బదిలీ కార్మికులను ఆప్కాస్ లో పూర్తి కాలపు కార్మికులుగా కొనసాగించాలని అన్నారుకార్మికుల సమస్యల పరిష్కారం కోసం యూనియన్ నవంబర్ 3 నుండి రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ సమ్మెను ప్రారంభించనున్నట్లు మాల్యాద్రి తెలిపారు.

# అత్యంత వైభవోవేత్తంగా కార్తీమాస ఏర్పాట్లు పూర్తి

:- భక్తుల సౌకర్యార్థము ప్రత్యేక క్యూల్కెనులు, పందిళ్ళు,
- కార్తీకదీపారాధన ప్రదేశములు
:-కార్తీకమాసం నిత్యాభిషేక పథకమునకు రుసుము రూ.1,000/-లు (పరోక్షసేవ)

**పెదకాకాని, అక్టోబర్ 16. లక్ష్యం న్యూస్**
దక్షిణ కాశీగా పేరుగాంచిన కాకాని శైవక్షేత్రాలలో అత్యంత ప్రసిద్ధిగాంచిన పెదకాకాని శ్రీ గంగ భ్రమరాంబ సమేత శ్రీ మల్లేశ్వరస్వామి వారి దేవస్థానములో ది.22.10.2025 బుధవారము నుండి ది.20.11.2025 గురువారము వరకు లోకకళ్యాణార్ధం శ్రీ మల్లేశ్వరస్వామి వారికి కార్తీకమాసము అంతయూ ఉదయం గం.8.30 నుండి మహాన్యాసపూర్వక రుద్రజప, రుద్రహోమ మరియు ఏకాథ రుద్రాభిషేకము జరుగునని అలాగే ప్రతి రోజు ఉదయం గం. 9.00 నుండి రుద్రహోమం, శుక్రవారము, పౌర్ణమి రోజులలో చండి హోమము, కేధారేశ్వరస్వామివారి వత్రము, సాయంత్రం గం.4.30 నుండి గం.7.00 వరకు అష్టోత్తర పూజ కార్యక్రమము జరుగునని ఆలయ కార్యనిర్వహణాధికారి గోగినేని లీలాకుమార్ తెలిపారు. పరమేశ్వరునికి అత్యంత ప్రీతిప్రాతమ్మైన కార్తీకమాసములో భక్తుల సౌకర్యార్ధము కార్తీకమాసం నిత్య పరోక్షసేవ అభిషేకమునకు భక్తులు రూ.1,000/-లు చెల్లించి పాల్గొన్న భక్తులకు కార్తీకమాసం అనంతరము శ్రీ స్వామి వారి ప్రసాదముగా శేషవస్త్రము, పంచకజ్జాయ ప్రసాదము వారి చిరునామాకు పోస్టు ద్వారా అందజేయుట జరుగుతుందని తెలిపారు. కావున భక్తులు అధిక సంఖ్యలో కార్తీకమాస నిత్యాభిషేక పథకము నందు పాల్గొని శ్రీ స్వామి వారి అనుగ్రహ కృపాకటాక్షములకు ప్రాతులు కావలసినదిగా, నిత్యాభిషేకము పథకము చేరిన భక్తులకు కార్తీకమాసంలో ఆది,సోమ వారములు,పౌర్ణమి రోజు మినహా ఇతర రోజులలో ప్రత్యేక క్యూల్కెను ద్వారా శ్రీ స్వామి వారి దర్శనమునకు అనుమతించబడునని తెలిపారు. కార్తీకమాసములో భక్తులు సౌకర్యార్ధము ప్రత్యేక క్యూల్కెనులు ద్వారా దర్శనము, ఎక్కువ సిబ్బందితో ప్రత్యేక శానిటేషన్, పోలీసు, అగ్నిమాపక, వైద్య, విద్యుత్, గ్రామపంచాయితీ తదితర శాఖల సహకారముతో విజయవంతముగా పూర్తి చేయుట జరుగునని, కార్తీకమాస పర్వదినములలో ఆలయ ప్రాంగణము ప్రత్యేక విద్యుత్ దీపాలంకరణ, పూలంకరణలతో ఆలయము శోభాయమానముగా తీర్చిదిద్దుటకు చర్యలు తీసుకున్నట్లు ఆలయ ఉపకమీషనరు గోగినేని లీలాకుమార్



తెలిపారు.


## "ఘనంగా జనసేన నేత బోనబోయిన శ్రీనివాస్ యాదవ్ జన్మదిన వేడుకలు"

**గుంటూరు అక్టోబర్ 16 లక్ష్యం న్యూస్**
జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి, గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఇన్‌ఛార్జి బోనబోయిన శ్రీనివాస్ యాదవ్ పుట్టినరోజు ను పురస్కరించుకుని గురువారం నాడు ఉదయం 18వ డివిజన్ కార్పోరేటర్ నిమ్మల వెంకట రమణ ఆహ్వానం మేరకు నగరంలోని శ్రీనివాసరావు పేట నందు గల వైకుంఠ లక్ష్మీ శ్రీనివాసమూర్తి దేవాలయం నందు బోనబోయిన శ్రీనివాస్ , జనసేన జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వర రావు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు శాస్త్రోక్తంగా వేదాశీర్వచనం నిర్వహించి తీర్ధ ప్రసాదాలు అందజేశారు. ౖఅనంతరం జనసేన పార్టి జిల్లా అధ్యక్షుడు గాదె వెంకటేశ్వర రావు , జనసేన పార్టీ ఉమ్మడి గుంటూరు జిల్లా



ప్రధాన కార్యదర్శి ఉప్పు వెంకట రత్తయ్య , అధికార ప్రతినిధి ఆళ్ల హరి ,కార్పోరేటర్లు సంకూరి శ్రీను , అయిశెట్టి శ్రీనివాసరావు మరియు ఆత్మీయుల సమక్షంలో బోనబోయిన శ్రీనివాస్ జన్మదిన వేడుకల కేక్ కటింగ్ చేయగా, నిమ్మల వెంకట రమణ దుశ్శాలువాతో సత్కరించి, పూలబోకే,జ్ఞాపికను అందజేశారు.. ఈసందర్భం గా నిమ్మల వెంకటరమణ మాట్లాడుతూ ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో ఘనంగా జరుపుకోవాలని, భవిష్యత్తులో ఇంకా ఎన్నో ఉన్నతమైన పదవులు అధిరోహించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని అన్నారు.ౖ ఈ కార్యక్రమంలో అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ రాచమంటి భాస్కర్ ,జిల్లా యాదవ సంఘం అధ్యక్షులు తాళ్ల నాగరాజు, యర్రగోపుల జయదీప్, డివిజన్ అధ్యక్షులు కొలసాని బాలక్రిష్ణ , షర్ఫుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.


## ఆడపిల్లలసంఖ్యనుపెంచుదాం ఆడ,మగసముతుల్యాన్ని, సాధిద్దాం : డాక్టర్ వేముల ప్రియాంక






**తెనాలి అక్టోబర్16(లక్ష్యంన్యూస్)**
గర్భస్థ పూర్వ మరియు గర్భస్థ పిండ ప్రక్రియ నిషేధ చట్టం 1994 నిబంధనలను అనుసరించి ప్రజలకు తెలియజేస్తూ సమాజంలో స్త్రీ,పురుషులు ఇరువురు సమానమేనని,స్త్రీ పురుషుల మధ్య ఎలాంటి వివక్ష ఉండకూడదని నందుల పేట పట్టణ ఆరోగ్య కేంద్ర వైద్యాధికారిణి డాక్టర్ వేముల ప్రియాంక అన్నారు. ఈ చట్టం గర్భం ధరించడానికి ముందుగానీ, గర్భం ధరించిన తర్వాత గాని ,పుట్టబోయే బిడ్డ యొక్క లింగ నిర్ధారణను నిరోధిస్తుంది.సంబంధిత గర్భిణీకి గాని ఆమె బంధువులకు గాని ఏ విధమైన వివరాలను వెల్లడించడం నిషేధం.ఈ చట్టం గురించి క్షేత్రస్థాయిలో ప్రజలకు వివరించాలని ఆరోగ్య సిబ్బందికి తెలియజేశారు.ఎవరైనాను లింగ నిర్ధారణ విషయంలను బయటకు వెల్లడించినచో చట్టప్రకారం జైలుశిక్ష విధించబడునని తెలియజేశారు. గర్భస్థ పిండ స్త్రీ అని తెలియగానే గర్భస్థ పిండహత్యను పాల్పడితే తమకే కాక సమాజానికి కూడా ఎంతో ద్రోహం చేసిన వారు అవుతారు. పుట్టబోయే శిశువు ఆడైనా మగ అయినా అందుకు కారణం తండ్రి అనే విషయం ప్రజలు తెలుసుకోవాలనీ,తరాలు మారిన ఆడపిల్లలైనా చిన్నచూపు చూడకూడదని దయచేసి ఆడపిల్లలను గర్భంలోనే త్రుంచి వేయకండి నేటి తరానికి అమ్మతనాన్ని అందించనివ్వండి అని తెలియజేశారు. ఈ సమావేశానికి ఆరోగ్య విస్తరణాధికారిఅందె బాలచంద్రమౌళి,హెల్త్ విజిటర్ చింతలప్రసన్నపుష్పలత, సూపర్వైజర్ బండారు మల్లేశ్వరరావు, హెల్త్ అసిస్టెంట్ దీపాలశ్రీనివాసరావు,అలా వేణు గోపాలరావు, హరికృష్ణ,ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు..

## ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సభలో ప్రత్యేక ఆకర్షణగా పాల్గొన్న
### నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు



**నరసరావుపేట అక్టోబర్ 16 (లక్ష్యం న్యూస్)::**
ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గురువారం కర్నూలు జిల్లాలో జరిగిన సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రవ్యాప్తంగా మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రముఖ నాయకులు హాజరయ్యారు. నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదరవాడ అరవింద బాబు తన సిబ్బందితో కలిసి భారీ ఎత్తున ఈ సభకు తరలివెళ్లారు. రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఢిల్లీ నుంచి వాయుసేన విమానంలో ఉదయం 9:55 గంటలకు కర్నూలు చేరుకున్నారు. అక్కడి నుంచి సైనిక హెలికాప్టర్‌లో శ్రీశైలం వెళ్లి భ్రమరాంబ, మల్లికార్జున స్వామివార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆ తర్వాత శివాజీ స్ఫూర్తి కేంద్రాన్ని సందర్శించారు. మధ్యాహ్నం 2:20 గంటలకు కర్నూలు తిరిగి చేరుకుని సూపర్ జీఎస్టీ సభలో ప్రసంగించారు. ఈ సందర్భంగా రూ.13,429 కోట్ల విలువైన అభివృద్ధి ప్రాజెక్టులకు వర్చువల్‌గా ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు.సభలో ప్రధాని మోదీ తెలుగులో ప్రసంగాన్ని ప్రారంభించి, ఏపీలో చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్‌ల విజనరీ నాయకత్వాన్ని ప్రశంసించారు. ఢిల్లీ, అమరావతి కలిసి పనిచేస్తూ డబుల్ ఇంజిన్ ప్రభుత్వ సహకారంతో ఏపీ ప్రగతి పథంలో దూసుకెళ్తోందని అన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు మోదీని ప్రశంసిస్తూ, ఆయన సంకల్పంతో భారత్ 11వ స్థానం నుంచి నాలుగో స్థానానికి చేరిందని, ఇది మోదీ గొప్పతనమని కొనియాడారు. ఉప-ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కూడా మోదీ నిస్వార్థ సేవను మెచ్చుకుని, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం 15 ఏళ్ల పాటు పాలన కొనసాగిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.డాక్టర్ చదరవాడ అరవింద బాబు తన బృందంతో కలిసి ఈ కార్యక్రమంలో చురుకుగా పాల్గొనడం ద్వారా నరసరావుపేట నియోజకవర్గ ప్రజల పక్షాన బలమైన ప్రాతినిధ్యాన్ని వ్యక్తం చేశారు. ఈ సభలో ఆయన చూపిన చొరవ, రాష్ట్ర అభివృద్ధికి కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయానికి ఉదాహరణగా నిలిచింది.

## విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించిన ఉపాధ్యాయులు.



**విశాఖ పట్నం,లక్ష్యం ప్రతినిధి అక్టోబర్ 16**
విశాఖ జిల్లా విద్యాశాఖాధికారి ప్రేమ్ కుమార్ ఆదేశాల మేరకు 2025-26 విద్యా సంవత్సరంలో పదవతరగతి చదువుతున్న విధ్యార్థులందరూ నూటికి నూరు శాతం ఉత్తీర్ణతను సాధించడమే లక్షంగా ఒక వినూత్న కార్యక్రమాన్ని నిర్వహించారు. అందులో భాగంగా ఈస్ట్ పాయింట్ కాలని కెడిపిఎం ఉన్నత పాఠశాల ప్రధానో పాధ్యాయని సుమతి భాయి, ఎంఇఒ, ఇతర విధ్యాశాఖాధి కారులు, ఉపాధ్యాయిలు తదితరులంతా తమ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులను వారి తల్లిదండ్రులను వారి ఇంటి వద్దనే కలసి, వారికి పరీక్షల పట్ల అవగాహనను కల్పించారు. రాబోయే నాలుగైదు నెలలలో విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులు తీసుకోవలసిన శ్రద్ధను మరియు జాగ్రత్తలను వారికి వివరించారు. ఆయా విద్యార్థులు ఎఫ్ఎ 1, ఎఫ్ఎ 2పరీక్షలలో సాధించిన మార్కులను వాటి ఎస్సెస్మెంట్ బుక్కును చూపిస్తూ, విద్యార్థి స్టాండర్స్ పెరుగుదలకు తీసుకోవలసిన తగు సూచనలు వారికి వివరంగా తెలియ జేసారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**తెనాలి అక్టోబర్16(లక్ష్యం న్యూస్)**
తెనాలి డి 2 సెక్షన్ పరిధి లో గల 33కె.వి. అంగలకుదురు మరియు 11కె.వి. ఇండస్ట్రియల్ సుల్తానాబాద్ ఫీడర్ లైన్ మరమత్తులు జరుగుతున్న కారణంగా శుక్రవారం తెనాలి టౌన్ లో ఇండస్ట్రియల్ ఎస్టేట్, సుల్తానాబాద్, సుందరయ్య నగర్ కాలనీ ప్రాంతాలలో ఉదయం10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని. విద్యుత్ వినియోగదారులు గమనించి డిపార్టుమెంటు సహకరించాలని డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బోరుగడ్డ అశోక్ కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

ప్రజా చైతన్యమే...
లక్ష్యం
తెలుగు దినపత్రిక
శుక్రవారం ,17-10-2025

## దూరదృష్టిగల నాయకులు

# చంద్రబాబు, లోకేష్

**మాచర్ల లక్ష్యం ప్రతినిధి :**



మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ యాగంటి మల్లికార్జునరావు

ఆనాడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హైదరాబాద్ కి మైక్రోసాఫ్ట్ తెస్తే, ఈనాడు విశాఖ కి గూగుల్ వచ్చేందుకు కృషి చేసిన నారా లోకేష్‌లు దూరదృష్టి గల నాయకులని టిడిపి సీనియర్ నాయకులు, మాచర్ల మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ యాగంటి మల్లికార్జునరావు ప్రశంసించారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గూగుల్ డేటా సెంటర్‌తో ఆంధ్రప్రదేశ్ తలరాత మారబోతుందని, 1.33 లక్షల కోట్ల పెట్టుబడితో, 2 లక్షల మంది యువతకు ఉపాధి అవకాశాలు రానున్నాయని, భవిష్యత్ ఆంధ్రప్రదేశ్‌కు బలమైన పునాది అని పేర్కొన్నారు. విశాఖలో ఏర్పడబోయే సబ్ సీ కేబుల్ నెట్‌వర్క్ అంతర్జాతీయ కనెక్టివిటీకి నూతన గమ్యం అని వ్యవసాయం, వైద్యం, విద్య రంగాలపై దీని ప్రభావం గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి దారితీయబోతోంది అని వెల్లడిరచారు. గూగుల్ రాకను వైసీపీ పార్టీ తప్ప అందరూ స్వాగతిస్తున్నారని, ఆంధ్రప్రదేశ్ కు గూగుల్ డేటా కంపెనీ రాకూడదని కొన్ని వందల మెయిల్స్ పెట్టారని, గత ప్రభుత్వంలో ఐటీ మినిస్టర్‌గా పెద్దగా ఏమీ సాధించలేని గుడివాడ అమర్నాథ్ నేడు తన అక్కసును వెల్లగక్కుతున్నారని విమర్శించారు. విజనరీ నాయకుడు చంద్రబాబు నాయకత్వంలో మరిన్ని ప్రాజెక్టులు రాబోతున్నాయని అన్నారు.

## గవర్నర్ అబ్దుల్ నజీర్

# కుటుంబసమేతంగా సాగర్ పర్యటన



**మాచర్ల రూరల్ : అక్టోబర్ 16 (లక్షల న్యూస్)**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ జస్టిస్ ఎస్. అబ్దుల్ నజీర్ ఈ నెల 18, 19వ తేదీల్లో నాగార్జునసాగర్‌ను కుటుంబసమేతంగా సందర్శించనున్నారు. ఆయన పర్యటనకు సంబంధించి అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు.

**వివరాలు ఇలా...**

18వ తేదీన గవర్నర్ దంపతులు నాగార్జునసాగర్ చేరుకుంటారు. తెలంగాణ రాష్ట్రంలోని హిల్ కాలనీలో గల విజయ్ విహార్‌లో ఆయన కుటుంబం బస చేయనుంది. 19వ తేదీ ఉదయం హిల్ కాలనీ లాంచిస్టేషన్ నుంచి ప్రత్యేక లాంచి లో నాగార్జు కొండ కు బయలుదేరుతారు. అక్కడ ఉన్న చారిత్రక బౌద్ధ స్తూపాలను సందర్శిస్తారు. అనంతరం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విజయపురి సౌత్‌లో గల లాంచి స్టేషన్‌ను సందర్శిస్తారు.తరువాత, గవర్నర్ దంపతులు నాగార్జునాచార్యుడు తిరిగిన అనుపు ప్రాంతాన్ని సందర్శించి, చరిత్రను తెలుసుకుంటారు. చివరగా, ప్రకృతి రమణీయత ఉట్టిపడే ఎత్తిపోతల జలపాతాన్ని సందర్శించి, అక్కడి నుంచి తిరుగు ప్రయాణమవుతారు.గవర్నర్ పర్యటన నేపథ్యంలో తాసిల్దార్ కిరణ్ కుమార్, ఆర్.ఐ. అనిల్ కుమార్ తదితర అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు సమాచారం. భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు.

## వన్యప్రాణి సంరక్షణ చట్టం కింద కేసు నమోదు ..





**గిద్దలూరు అక్టోబర్16 లక్ష్యం ప్రతినిధి**

ప్రకాశం జిల్లా కొమరోలు మండలం పాగుల్ల గ్రామం పరిధిలో జరిగిన ఘటనలో, తుపాకీతో అడవి జంతువును కాల్చిన మేకల తిమ్మయ్యను బేస్తవారిపేట అటవీశాఖ అధికారులు అరెస్ట్ చేశారు.తిమ్మయ్య అక్రమంగా అడవిలోకి వెళ్లి వన్యప్రాణిని వేటాడినట్లు తేలడంతో, అధికారులు అతనిపై వన్యప్రాణి సంరక్షణ చట్టం కింద కేసు నమోదు చేశారు.అటవీశాఖ అధికారులు తెలిపారు ు "అడవి జంతువులను హానిచేయడం తీవ్ర నేరం. ఇలాంటి అక్రమ వేట చర్యలపై కఠిన చర్యలు కొనసాగుతాయి" అని హెచ్చరించారు.

## ప్రైవేటీకరణ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి:

## మాజీ ఎమ్మెల్యే సతీమణి రమాదేవి

- ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు ప్రజలు మద్దతు తెలపాలి
- మాచర్లలో రచ్చబండ, కోటి సంతకాల సేకరణ కార్యక్రమం



**మాచర్ల రూరల్: (లక్ష్యం న్యూస్)**

ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రైవేటీకరణ నిర్ణయాన్ని ఉపసంహరించుకునేలా ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు ప్రజలు మద్దతు తెలపాలని మాజీ ఎమ్మెల్యే పి.ఆర్.కె. సతీమణి రమాదేవి కోరారు. గురువారం మాచర్లలోని 30వ వార్డులో ఆమె రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొన్నారు. కళాశాల ప్రైవేటీకరణ నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు ఈ సందర్భంగా వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ బోయ రఘురామిరెడ్డి, కౌన్సిలర్ పోలా శ్రీనివాసరావు, గొట్టం బ్రహ్మారెడ్డి, సుందర్ రావు, జలీల్ ఖాన్, మంద సంతోష్, పోతిరెడ్డి కోటిరెడ్డి, పలువురు వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

# రైతులకు వరి ధాన్యం స్వీకరణ, మద్దతు ధరలపై అవగాహన సదస్సు

**పెదకాకాని, అక్టోబర్16. లక్ష్యం న్యూస్:**

మండలం పరిధిలోని నంబూరు గ్రామంలో గురువారం డిస్ట్రిక్ట్ మేనేజర్ సివిల్ సప్లై తులసి ఆధ్వర్యంలో రైతులకు రాబోయే సీజన్లో వరి ధాన్యం సేకరణ గురించి మరియు వరి కి మద్దతు ధర గురించి,ప్రతి గ్రామానికి ఏర్పాటుచేసిన వే బ్రిడ్జిలు,మిల్లర్ల గురించి వివరంగా నంబూరు గ్రామం రైతులకు తెలిపారు.ఈ సందర్భంగా తులసి మాట్లాడుతూ నవంబర్ నుంచి ప్రతి గ్రామంలో వరి ధాన్య సేకరణ జరుగుతుందని తెలిపినారు రైతులు వరి పంట కోసిన తర్వాత రెండు మూడు రోజులు ఆరబెట్టుకొని తేమశాతం 17% కన్నా తక్కువగా ఉండేటట్లు చూసుకొని స్థానిక రైతు సేవా కేంద్రంలోని విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ ని కలిసిన వారు మీకు సంబంధించిన ధాన్యానికి షెడ్యూలు ఇచ్చి కూపను జనరేట్ చేయడం జరుగుతుంది తదుపరి సివిల్ సప్లై కి చెందిన టెక్నికల్ అసిస్టెంట్ మరియు డేటా ఎంట్రీ ఆపరేటర్ ఆ ట్రక్కు సంబంధించిన జియో కోఆర్డినేటర్సు ట్రక్ రిసిప్ట్ వే బ్రిడ్జి రిసిప్ట్ మొదలగున్నవి పొందుపరిచి ఆ గ్రామానికి సంబంధించిన మిల్లులకు సరఫరా చేయుదురు అని తెలిపినారు అదేవిధంగా ఈ సంవత్సరము క్వింటాలకు వరి మద్దతు ధర 2369 గా నిర్ణయించడం జరిగినది అని చెప్పారు అలానే రైతులు తమ బ్యాగులు , ట్రాక్టర్ వారే తెచ్చుకొనవచ్చునని తెలిపినారు అలా లేనివారికి ఒక బస్తా 4.72 పైసలకు సరఫరా చేస్తుందని తెలిపినారు ఈ సందర్భంగా కొందరు రైతులు పొలంలో తీసిన తేమ శాతానికి మరియు మీల్లులో తీసిన తేమసేతానికి వ్యత్యాసం ఉండటం వలన రైతులు ఇబ్బంది పడుతున్నారని తెలిపినారు దానికి డిఎం గారు ఈ సంవత్సరము ఆ ఇబ్బంది లేకుండా చూస్తాము అని తెలిపినారు అలానే కొంతమంది రైతులు వరి ధాన్యం ఆరబెట్టుకునేందుకు టార్పాలిన్ గాని సిర్పాలిన్ పట్టలు గాని సరఫరా చేయవలెనని అడిగి ఉన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక వ్యవసాయ అధికారి మాట్లాడుతూ నవంబరు అనగా వరి కోతలు మొదలవగానే స్థానిక రైతు సేవా కేంద్రాలలో విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్స్ షెడ్యూలు ఇచ్చి కూపన్స్ జనరేట్ చేసేదమని అన్నారు. మండలంలో



రైతులకు ఆర్‌ఎస్కే, పిఎసిఎస్ ల ద్వారా ఎరువులు సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. అలానే ఎవరైనా ప్రైవేటు డీలర్లు గాని ఆర్‌ఎస్కే గానీ పిఎసిఎస్ లో గాని ఎమ్మార్పీ ధరల కన్నా ఎక్కువగా అమ్మితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక వ్యవసాయ అధికారి కే రమణకుమార్,గ్రామ నాయకులు, %ూాజూ% ప్రెసిడెంట్ జయరామి రెడ్డి,నీటి సంఘం అధ్యక్షులు మురళీకృష్ణ రెడ్డి, గ్రామ నాయకులు మరియు రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రోడ్లపై, బహిరంగ ప్రదేశాలలో చెత్త వేస్తే కఠిన చర్యలు.

**- "నివాసితులు, వ్యాపారులు వ్యర్థాలను డస్ట్ బిన్లలో వేరుచేసి , క్లాప్ వాహనాలకు సహకరించాలి.**

**- జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్**



**విశాఖపట్నం, లక్ష్యం ప్రతినిధి అక్టోబర్ 16**

రోడ్లపై లేదా బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ తెలిపారు. ప్రతి ఇంటి నుంచి రోజువారీ చెత్తను క్లాప్ వాహనాలకు మాత్రమే అప్పగించి, నగర పరిశుభ్రతకు ప్రజలు సహకరించాలన్నారు.గురువారం వివిధ జోనల్లో పర్యటించారు కమిషనర్ 3, 4 జోన్ల పరిధిలోని 17, 20, 22, 29 వార్డుల్లో పారిశుద్ధ్యం,పరిశుభ్రత పనులను పరిశీలించారు. రోడ్లు, బహిరంగ ప్రదేశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ కేతన్ గార్గ్ మాట్లాడుతూ, బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేస్తే జరిమానాలు విధిస్తామని హెచ్చరించారు. జోన్%-%3 పరిధిలో మద్దిలపాలెం జంక్షన్ నుండి స్పెన్సర్స్ జంక్షన్ వరకు రోడ్డుకు కిరువైపులా పరిశుభ్రత పనులను ఆయన పరిశీలించారు.స్పెన్సర్స్ జంక్షన్ వద్ద పెట్రోల్ బంక్ ఎదురుగా ఉన్న టిఫిన్ సెంటర్ వద్ద రోడ్డు పక్కన చెత్త పేరుకుపోయినట్టు గమనించిన కమిషనర్, అసంతృప్తి వ్యక్తం చేసి వెంటనే చెత్తను తొలగింపు చేయించి, బాధ్యులైన షాప్ యజమానులపై జరిమానా విధించాలని శానిటరీ ఇన్‌స్పెక్టర్‌కు ఆదేశించారు. శుభ్రత పాటించకపోవడం, దుకాణం ముందు చెత్త బుట్టలు పెట్టకపోవడం పై ఆయన షాపు యజమానిని ప్రశ్నించారు. ఇలాంటి నిర్లక్ష్యం మరలా గనుక జరిగితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.తరువాత 17, 20 వార్డుల పర్యటనలో భాగంగా పెదవాల్తేరు గాంధీ సెంటర్ వద్ద రోడ్డు పక్కన కూరగాయల చెత్త వేస్తూ, పశువులకు ఆహారం పెడుతున్న వ్యక్తిని గమనించిన కమిషనర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. వెంటనే ఆ చెత్త తొలగించి ప్రదేశాన్ని శుభ్రపరచాలని ఆదేశించారు. నివాసితులు, వ్యాపారులు తమ చెత్తను క్లాప్ వాహనాలకు మాత్రమే ఇవ్వాలని, వాడి పారేసిన కప్పులు, లేదా ఇతర వ్యర్థాలు రోడ్లపై వేయరాదని సూచించారు. చెత్తను నిర్లక్ష్యంగా వేస్తున్న వారిపై



జరిమానాలు వసూలు చేయాలని, ఆ ప్రదేశాలను వెంటనే శుభ్రం చేయాలని శా నిటరీ ఇన్‌స్పెక్టర్‌కు ఆదేశించారు.

అనంతరం జోన్%-%4లోని 29వ వార్డులో దండు బజార్ వద్ద జీవీఎంసీ వార్డ్ కార్యాలయాన్ని సందర్శించి, పారిశుద్ధ్య సిబ్బంది హాజరును పరిశీలించారు. సిబ్బంది బాధ్యతగా తమ పనులు నిర్వర్తించి నగర పరిశుభ్రతకు నిరంతరం సహకరించాలని ఆయన సూచించారు.పారిశుద్ధ్య సిబ్బంది సమయానికి డ్యూటీకి హాజరు కావాలని, శానిటరీ సూపర్వైజర్లు, ఇన్‌స్పెక్టర్లు, వార్డ్ శానిటరీ సెక్రటరీలు రోజువారీ పర్యవేక్షణ చేపట్టి నగరాన్ని చెత్త రహితంగా ఉంచాలని ఆయన ఆదేశించారు. వాకీ టాకీ ద్వారా కమిషనర్లు సంబంధిత ప్రాంతాల్లో సిబ్బంది, క్లాప్ వాహనాలను సక్రమంగా వినియోగించి ప్రతిరోజూ పరిశుభ్రత పై పర్యవేక్షణ చేయాలని ఆదేశాలు జారీ చేశారు.

## కోటి సంతకాల సేకరణ విజయవంతం చేయాలి

## అని కార్యకర్తలకు పిలుపునిచ్చిన భీమిలి అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి చిన్న శ్రీను

**భీమిలి లక్ష్యం ప్రతినిధి అక్టోబర్ 16**

ఎండాడ వైయస్సార్సీపీ పార్టీ కార్యాలయంలో ఉమ్మడి విజయనగరం జిల్లా పరిషత్ చైర్ పర్సన్,వైస్సార్ సిపీ జిల్లా అధ్యక్షులు మరియు భీమిలి వైస్సార్ సిపీ సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను ) అధ్యక్షతన 56 ,78 వార్డ్స భీమిలి నియోజకవర్గం వైయస్ఆర్ సీపీ విస్తృతస్థాయి సమావేశం ఏర్పాటు చెయ్యడం జరిగింది.

ఈ సందర్భంగా మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) మాట్లాడుతూ కోటి సంతకాల సేకరణ విజయవంతం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు,రాష్ట్రంలో కూటమి ప్రభుత్వనికి దోచుకోవడం దాచుకోవడం తప్ప ప్రజాపాలన లేదు అని అయన మండిపడ్డారు,అంతే కాకుండా రాష్ట్రంలో పేదవాడికి విద్య వైద్య అందుబాటులో లేదు అని ఆయన ఆవేదన వ్యక్తం చేసారు,మెడికల్ కాలేజ్ పేద ప్రజలకు ఆరోగ్యానికి జీవనాడి ప్రైవేట్ పరం చేస్తే పేదవాడికి వైద్యం ఎక్కడ జరుగుతుందని అయన మండిపడ్డారు,రాష్ట్రంలో రైతులు ఊరియా వాడితే క్యాన్సర్ వస్తుందని మద్యం తాగితే ఆరోగ్యంగా ఉంటారని చంద్రబాబు స్లోగన్ ఇది చంద్రబాబు విధానం అన్నారు,రాష్ట్రంలో నకిలీ మద్యం తయారు చేయడానికి కుటీర పరిశ్రమల ఏర్పడ్డాయి ఏ స్థాయిలో అవినీతి జరుగుతుందో అర్థం చేసుకోవాలని కోరారు, అలాగే మద్యంపై విమర్శిస్తే కేసులు నమోదు చేస్తున్నారు అని ఆవేదన వ్యక్తం చేసారు.ఈ కార్యక్రమంలో ఒకటవ వార్డు అక్రమాన రాము నాయుడు కార్పొరేటర్, జగ్గుపల్లి ప్రసాద్ వార్డ్ ప్రెసిడెంట్, చిల్ల భాస్కర్ రెడ్డి రెండవ వార్డ్ అధ్యక్షులు, జీరు వెంకటరెడ్డి అక్రమాన మంగరాజు స్టేట్ మాజీ సెక్రటరీస్, అల్లిబిల్లి నరసింగరావు మూడో వార్డు అధ్యక్షులు,







గుండా మధు యెల్లాజీ సీనియర్ నాయకులు, టి. కొండబాబు నాలుగో వార్డ్ కార్పొరేటర్,పాలు రమణారెడ్డి భీమిలి విద్యార్థి,యువజన విభాగం అధ్యక్షులు , పోతిన హనుమంతు ఎస్.ఇ.సి.ఐదవ వార్డ్ అధ్యక్షులు, పోతిన శ్రీనివాసరావు ఏడవ వార్డు అధ్యక్షులు, మాజీ స్టేట్ నగరాల కార్పొరేషన్ చైర్మన్, గుడ్ల పోలిరెడ్డి అధ్యక్షులు ఎనిమిదో వార్డ్, సీనియర్ నాయకులు తైనాల విజయ్ కుమార్ ఎక్స్ ఎమ్మెల్యే భీమిలి నియోజకవర్గం వైఎస్ఆర్సిపి అబ్జర్వ్ డ్, పెదబాబు ఎస్ ఇ సీ నెంబర్ మజ్జి వలస, భీమిలి ఎంపీపీ వాసు రాజు మండల పార్టీ ప్రెసిడెంట్ గాడు శీను వాసరావు, వైస్ ఎంపీపీ బోని బంగారు నాయుడు, చెన్నా దాస్, రోషి రెడ్డి సీనియర్ నాయకులు , మహిళా విభాగం పెండాలం పద్మావతి అధ్యక్షురాలు, పిల్ల సుజాత, చెరుకూరి రజని, డి. వరలక్ష్మి మరియు మండల పార్టీ అధ్యక్షులు వార్డ్ అధ్యక్షులు, రాష్ట్ర జిల్లా అసెంబ్లీ మండల వార్డు వివిధ అనుబంధ సంఘాలనాయకులు,సర్పంచులు, ఎంపీటీసీలు, అనుబంధ సంఘాల కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ క్రైమ్ మోసగాళ్ల వలలో ఎవరూ పడవద్దు






**గుంటూరు అక్టోబర్ 16(లక్ష్యం న్యూస్)::**

స్థానిక టి జె పి యస్ కళాశాల లో ఈరోజు ఎన్ సి సి విభాగం వారి ఆధ్వర్యంలో సైబర్ క్రైమ్ నివారణ గురించి అవగాహనా కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి వి హెచ్ కామేశ్వర శాస్త్రి గారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టాభిపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ జి వెంకటేశ్వర్లు గారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సైబర్ క్రైమ్ గురుంచి అవగాహన కలిగి ఉండాలని, గుర్తు తెలియని నంబర్స్ నుండి వివిధ రకాల మెసేజ్ వచ్చినా, మీరు లాటరీ గెలుచుకున్నారు అని వివిధ రకాల లింక్స్ మనకి పంపించినా, మీకు తక్కువ వడ్డీకి లోన్స్ ఇస్తాము అని మన ఆధార్, రేషన్ కార్డ్, పాన్ కార్డ్ పంపించండి అని చెప్పినా వాళ్ళు సైబర్ నేరగాళ్లుగా గుర్తించి వెంటనే అప్రమత్తం అవ్వాలని, అంతే కాకుండా డిజిటల్ అరెస్ట్ అంటూ మిమ్మల్ని ఎవరైనా కాల్స్ చేసి బెదిరించినా మీరు బయపడకుండా వెంటనే మాకు పిర్యాదు చేయాలని చెప్పారు. వేగంగా మారుతున్న కాలంలో సైబర్ క్రైమ్ లు కూడా వేగంగా జరుగుతున్నాయని, అందరూ జాగ్రత్తగా, దైర్యం గా, తెలివిగా ఉండాలని చెప్పారు. ఈ కార్యక్రమం లో యస్ ఐ రామాంజనేయులు, సిబ్బంది రాజకుమార్, ప్రదీప్, కళాశాల ఎన్ సి సి అధికారి మేజర్ పి కుమార్ రాజా, ఇంటర్ క్యాంపస్ ఇంచార్జ్ జి సురేష్ కుమార్ మరియు ఇతర అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు



# రాష్ట్ర స్థాయి బంగారు పతకం సాధించిన విజేత హై స్కూల్ విద్యార్థిని పరిశ రాధికకు అభినందనలు

**మంగళగిరి అక్టోబర్ 16 ( లక్ష్యం న్యూస్ ప్రతినిధి)**
విజేత హైస్కూల్ విద్యార్థిని పరిశ రాధిక రాష్ట్ర స్థాయి తైక్వాండో పోటీలలో బంగారు పతకం సాధించడంతో గురువారం పాఠశాల ఆవరణలో ఘనంగా అభినందన సభ నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర క్రీడల సమాఖ్య ఆధ్వర్యంలో బాపట్ల జిల్లాలో జరిగిన రాష్ట్ర స్థాయి తైక్వాండో పోటీల్లో తన ప్రతిభను చాటుకుని బంగారు పతకం గెలుచుకున్న మంగళగిరి మండలం ఆత్మకూరు గ్రామానికి చెందిన పరిశ రాధిక ను అభినందించారు. ఈ సందర్భంగా మంగళగిరి వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ జవ్వాది కిరణ్ చంద్, విజేత హైస్కూల్ డైరెక్టర్ ఎస్. ఉమా మాహేశ్వరరావు, ప్రధానోపాధ్యాయురాలు ఎస్. ఇందిరా దేవి, మంగళగిరి విద్యాశాఖాధికారి ఎన్. బాబు, తైక్వాండో కోచ్ దుర్గా ప్రసాద్, రాధిక తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు హాజరయ్యారు...ఈ సందర్భంగా కిరణ్ చంద్ రాధికను




సన్మానిస్తూ రూ. 5000/- ప్రోత్సాహక బహుమతిగా అందజేశారు. ఐటీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విద్యార్థులకు విద్యతో పాటు క్రీడారంగంలో కూడా విద్యార్థులను ఉన్నతంగా ఉండాలని ఉద్దేశంతో క్రీడల్లో కూడా రాష్ట్రస్థాయి వ్యాప్తంగా ప్రోత్సహిస్తున్నారని జవ్వాది తెలిపారు. నియోజకవర్గస్థాయిలో క్రీడా పోటీలు నిర్వహించి యువతకు క్రీడల పట్ల ఆసక్తి కలిగే విధంగా మంత్రి నారా లోకేష్ క్రీడా పోటీలు నిర్వహించారని ఈ సందర్భంగా జవ్వాది గుర్తు చేశారు. "గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు కూడా కృషి, పట్టుదలతో ముందుకు వెళ్తే ఏ రంగంలోనైనా అగ్రగాములవుతారు. పరిశ రాధిక వంటి విద్యార్థులు ఇతరులకు ఆదర్శంగా నిలవాలి. పాఠశాలలు క్రీడలకు ప్రాధాన్యం ఇవ్వడం అభినందనీయం" అని పేర్కొన్నారు...విద్యాశాఖాధికారి బాబు విద్యార్థులు ఏకలవ్యుని క్రమశిక్షణ, ఏకాగ్రతను అనుసరించి కృషి చేస్తే జీవితంలో ఎత్తులకు ఎదగవచ్చని ప్రేరణాత్మకంగా చెప్పారు. కోచ్ దుర్గాప్రసాద్ తైక్వాండో క్రీడ యొక్క ప్రాముఖ్యతను, క్రీడల వల్ల కలిగే శారీరక, మానసిక లాభాలను వివరించారు. కార్యక్రమం ముగింపులో ఉపాధ్యాయులు, విద్యార్థులు రాధికను ఘనంగా సన్మానించి అభినందించారు.

# జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా కొండవీడు కోట సందర్శన

## పర్యాటక అభివృద్ధికి పలు సూచనలు



యడ్లపాడు అక్టోబర్ 16 లక్ష్యం న్యూస్

ఆంధ్ర గోల్కొండగా పేరుగాంచిన చారిత్రక కొండవీడు కోటను జిల్లా కలెక్టర్ డా. కృతికా శుక్లా మంగళవారం సందర్శించారు. ఈ పర్యటనలో ఆమెతో పాటు జిల్లా అటవీశాఖ అధికారి (%ణఖీ%) కృష్ణ ప్రియ కూడా ఉన్నారు. కొండవీడు కోట ప్రాశస్త్యాన్ని, చారిత్రక నిర్మాణాలను పరిశీలించిన కలెక్టర్ కృతికా శుక్లా , కొండవీడును ప్రముఖ పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసే దిశగా పలు కీలక సూచనలు చేశారు. కొండవీడు కోట చారిత్రక వైభవాన్ని కాపాడటంతో పాటు, పర్యాటకులకు మరింత ఆకర్షణీయంగా తీర్చిదిద్దేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా పర్యాటకుల సౌకర్యార్థం కల్పించాల్సిన మౌలిక వసతులు, భద్రతా ఏర్పాట్లు, పర్యావరణ పరిరక్షణ అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. పర్యాటక అభివృద్ధికి సంబంధించిన ప్రణాళికలు, పనుల పురోగతిని డీఎఫ్ఓ కృష్ణ ప్రియ తో చర్చించారు. భవిష్యత్తులో చేపట్టబోయే అభివృద్ధి కార్యక్రమాలపై కూడా కలెక్టర్ అధికారులకు దిశానిర్దేశం చేశారు. కొండవీడుకు ఉన్న చారిత్రక ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకుని, దీనిని ప్రపంచ పర్యాటక పటంలో నిలిపేందుకు సమష్టిగా కృషి చేయాలని కలెక్టర్ కృతికా శుక్లా అధికారులకు తెలిపారు. కలెక్టర్ వెంట ఆర్డీఓ మధులత, ఎమ్మార్వో జే విజయశ్రీ, ఎంపీడీవో హేమలతా దేవి, జిల్లా అధికారులు, మండల పార్టీ అధ్యక్షులు కే సాయిబాబు, మద్దూరి శ్రీనివాస్ రెడ్డి, శివారెడ్డి, మండల రెవెన్యూ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# యువత ప్రత్యేక లక్ష్యంతో ముందుకు సాగాలి

### - యువజనోత్స కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్

**విశాపట్టణం,లక్ష్యం ప్రతినిధి అక్టోబర్ 16**
యువత ప్రత్యేక లక్ష్యంతో ముందుకు సాగాలని, అలా కాని పక్షంలో జీవితంలో ఏమీ సాధించలేమని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ అన్నారు. నీతి, నిజాయితీగా, మంచి పౌరుడుగా ఉండాలని, సమాజానికి భారం కాకుండా బ్రతకాలని హితవు పలికారు. జీవితంలో ఎదిగేందుకు నైపుణ్యాలు పెంచుకోవాలన్నారు. కష్టపడకుండా ఏదీ రాదని, ఒకవేళ వచ్చినా ఎక్కువ కాలం నిలవదని అన్నారు. ఏదొక ప్రత్యేక లక్ష్యం పెట్టుకొని దాని సాధన కోసం నిరంతరం కృషి చేయాలని సూచించారు. సెట్విన్, ఎన్.వై.కె. ఆధ్వర్యంలో కృష్ణా కాలేజీలో గురువారం జరిగిన యువజనోత్సవాల్లో జిల్లా






కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొని యువతకు సందేశం అందించారు. చదువుతో పాటు కళలపై కూడా యువత దృష్టి సారించాలని, జీవితాన్ని ఉన్నతంగా తీర్చిదిద్దుకునేందుకు శ్రమించాలని సూచించారు. తాత్కాలిక, దీర్ఘకాలిక లక్ష్యాలు పెట్టుకోవాలని, సింగిల్ పాయింట్ నినాదంతో పని చేయాలని హితవు పలికారు. మనం పెట్టుకున్న లక్ష్యాన్ని చేరుకోవాలంటే ఏయే పనులు చేయాలో నిర్ణయించుకోవాలన్నారు. నైపుణ్యాలను మెరుగుపరుచుకో వాలన్నారు. పత్రికలు, పుస్తకాలు చదవాలని, మంచి చేతిరాతను అలవర్చుకోవాలని చెప్పారు. సాంకేతికతను అందిపుచ్చుకోవాలని, మంచికి ఉపయోగించుకోవాలని, బాధ్యతగా వ్యవహరించాలన్నారు. ఈ సందర్భంగా జరిగిన వివిధ పోటీల్లో, కార్యక్రమాల్లో యువత ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు. కార్యక్రమంలో సెట్విన్ సీఈవో కవిత, యూత్ ఆఫీసర్ మహేశ్వరరావు, కృష్ణా కాలేజీ ప్రిన్సిపాల్, ఇతర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పక్షవాతం వస్తే... సకాలంలో స్పందించండి

**లక్ష్యం గుంటూరు**
పక్షవాతం అనేది మెదడుకు రక్త సరఫరా నిలిచిపోయినప్పుడు సంభవిస్తుందని, ఎంత త్వరగా చికిత్స అందిస్తే, మెదడు కణాలకు జరిగే నష్టం అంత తక్కువగా ఉంటుందని ఇండియన్ స్ట్రోక్ అసోసియేషన్ అధ్యక్షురాలు, లలిత సూపర్ స్పెషాలిటీ అధినేత్రి డాక్టర్ విజయ తెలిపారు. బుధవారం హాస్పటల్ ఆవరణలో పక్షపాతంపై అవగాహన, సరైన సమయంలో వైద్యం పొందడం ద్వారా పక్షవాతాన్ని జయించిన సర్వైవర్స్ తో ఏర్పాటు చేసినా విలేకరుల సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. వయసు పెరిగే కొద్దీ, పక్షవాతం యొక్క ప్రారంభ సంకేతాలను గమనించాలన్నారు. ప్రతి ఒక్కరు ఆరోగ్యాన్ని ఎప్పటికప్పుడు వైద్యుని ద్వారా పరీక్షించుకోవడం ఉత్తమమని తెలిపారు. స్ట్రోక్ సర్వైవర్స్ మాట్లాడుతూ పక్షవాతం వచ్చిన వెంటనే లలిత సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్లో వైద్యం తీసుకున్నానని




మాట్లాడుతున్న డాక్టర్ విజయ

తద్వారా నాకు పూర్తిగా పక్షవాతం నయమైందని తెలిపారు. అయితే వైద్యుల సూచనలు లేకుండా పక్షవాతం తగ్గిపోయిందని మందులు వాడటం మానేశానని తద్వార మళ్లీ పక్షవాతం వచ్చిందన్నారు. మళ్లీ వైద్య సేవలతో మామూలు వ్యక్తిని అయ్యానని తెలిపారు. ఆరోగ్యంపై అవగాహన పాటిస్తూ మంచి ఆహారాన్ని తీసుకుంటూ డాక్టర్ల సూచనల మేరకు మందులు వాడితే పక్షవాతం దూరమవుతుందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. మరొక స్ట్రోక్ సర్వైవర్ మాట్లాడుతూ చెయ్యి , కాలు బలహీనమై, మాట పడిపోవడంతో తర్వాతగతిన లలిత హాస్పిటల్ కు రావడం జరిగిందన్నారు. హాస్పటల్లో స్ట్రోక్ యాక్షన్ టీం పది నిమిషాల్లోనే స్కానింగ్ తీసి క్లాట్ బస్టింగ్ ఇంజక్షన్ ఇచ్చారని తెలిపారు. ఇప్పుడు ఆరోగ్యంగా ఉన్నానని, తన పనులు తాను చేసుకున్నట్లు తెలిపారు. తదుపరి వైద్య బృందం మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉండాలంటే చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని మద్యపానం, ధూమపానం మానివేయాలని తెలిపారు. ప్రతి ఒక్కరికి పక్షవాతంపై అవగాహన కల్పించేందుకు, ధైర్యం నింపేందుకు స్ట్రోక్ సర్వైవర్స్ తో ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు

# కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో డాక్టర్ గజ్జల భార్గవరెడ్డి



**ముప్పాళ్ల,అక్టోబర్ 16(లక్ష్యం న్యూస్):** గవర్నమెంట్ మెడికల్ కాలేజీల ప్రైవేటుకరణను వ్యతిరేకిస్తూ కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో భాగంగా ముప్పాళ్ళ మండలం కుందురు వారి పాలెం గ్రామంలో సంతకాల సేకరణ కార్యక్రమంలో పాల్గొన్న సత్తెనపల్లి నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త డాక్టర్ గజ్జల సుధీర్ భార్గవ రెడ్డి...ఈ కార్యక్రమంలో ఎంపీపీ మారూరి పద్మావతి రామలింగారెడ్డి, పల్నాడు జిల్లా బూత్ కమిటీ అధ్యక్షులు ఇందూరి నర్సింహారెడ్డి, మాజీ మండల కన్వీనర్ రెండెద్దుల వెంకటేశ్వర్ రెడ్డి, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు చావా రమేష్ బాబు, సత్తెనపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ కళ్ళం శివరామిరెడ్డి, సర్పంచ్ సైకం వెంకటప్పారెడ్డి, ఎంపీటీసీ మేడా వెంకటరమణ వీరాంజనేయులు, బత్తుల బాలకోటి, షేక్ మస్తాన్వలి, ఏరువ అప్పిరెడ్డి, సానికొమ్ము శ్రీనివాస్ రెడ్డి, బత్తుల సాంబశివరావు, జింక జగన్మోహన్రావు, కొండ్రతి శ్రీనివాస్, సురేంద్ర, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అబ్దుల్ కలాం సేవా పురస్కారం అందుకున్న యూటిఎఫ్ నాయకురాలు షేక్. ఆయేషా సుల్తానా

### సన్మానించిన మున్సిపల్ చైర్మన్ మదర్ సాహెబ్, అబ్దుల్ కలాం సేవ సమితి ప్రతినిధులు


**మాచర్ల లక్ష్యం ప్రతినిధి :**
అబ్దుల్ కలాం 95వ జయంతిని పురస్కరించుకొని అబ్దుల్ కలాం సేవా సమితి వారు యూటిఎఫ్ నాయకురాలు, పల్నాడు డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ ఏపీ.యన్.జి.సి షేక్ ఆయేషా సుల్తానా అబ్దుల్ కలాం సేవా పురస్కారం అందుకున్నారు. కలాం ఆశయాలను సేవ తత్పరతను ముందుకు తీసుకెళుతూ పర్యావరణ పరిరక్షణ కొరకు చేస్తున్న కృషి కి గాను ఈ అవార్డు కు ఎంపిక అయ్యారు. స్థానిక మాచర్లలోని వివిఎన్ గార్డెన్స్ లో జరిగిన జయంతి ఉత్సవాల్లో సేవా సమితి వ్యవస్థాపకులు షేక్ పాషా



ఆయేషా సుల్తానా ను సన్మానిస్తున్న దృశ్యం

వలీ, మాచర్ల మున్సిపల్ చైర్మన్ మదర్ సాహెబ్, గురజాల మున్సిపల్ చైర్మన్ బడే జాని, ప్రొఫెసర్ మాడభూషి సంపత్ కుమార్, గుర్రం సుశీల్ జాషువా, డాక్టర్ నూరి పర్వీన్, ప్రముఖ పాత్రికేయులు ప్రభు, రిటైర్డు డిప్యూటీ డిఈఓ గాదే రామకృష్ణలు అయేషాసుల్తానాను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో టీడీపీ నేత బృంగ రమణ, ప్రతిభ కళాశాల ప్రిన్సిపల్ నాగుర్ వలీ, కృష్ణవేణి కళాశాల ప్రిన్సిపల్ వెంకట్రామయ్య తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభముగా శ్రీశ్రీశ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి వారి నిత్య కల్యాణం



**విశాఖపట్నం లక్ష్యం ప్రతినిధి అక్టోబర్ 16**
ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం ప్రముఖ పుణ్యక్షేత్రముగా విరాజిల్లుతున్న సింహాచలం శ్రీశ్రీ శ్రీ వరాహ లక్ష్మీనరసింహ స్వామి వారి నిత్య కల్యాణం అత్యంత వైభవంగా జరిగింది. ఆర్జిత సేవల్లో భాగంగా అర్చక స్వాములు ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని ఉభయ దేవేరులతో మండపంలో అధిష్టింపజేశారు. నిత్య కళ్యాణములో పాల్గొన్న భక్తుల, గోత్రనామాలతో సంకల్పం చెప్పి పాంచరాత్రాగమశాస్త్రం విధానంలో విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనాలతో కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కంకణధారణ, నూతన యజ్ఞోపవీత సమర్పణ, జీలకర్ర, బెల్లం, మాంగళ్య ధారణ, తలంబ్రాల ప్రక్రియలను కమనీయంగా జరిపించారు. మంత్రపుష్పం, మంగళాశాసనాల తర్వాత భక్తులకు వేదాశీర్వచనాలు, శేషవస్త్రాలు, స్వామివారి ప్రసాదాలను అందజేశారు. అనంతరముస్వామివారి అంతరాలయ దర్శనం కల్పించారు.

# జల్లి వారి వివాహ కార్యక్రమంలో డాక్టర్ గజ్జల భార్గవరెడ్డి..



**నకరికల్లు,అక్టోబర్ 16(లక్ష్యం న్యూస్):**
నకరికల్లు మండలం కుంకలగుంట గ్రామానికి చెందినదజల్లి వెంకట్రావు సుబ్బాయమ్మల కుమారుడు జల్లి ప్రవీణ్ వివాహ కార్యక్రమంలో పాల్గొన్న సత్తెనపల్లి నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త డాక్టర్ గజ్జల సుధీర్ భార్గవ రెడ్డి...ఈ కార్యక్రమంలో రాష్ట్ర సీనియర్ నాయకులు డాక్టర్ గజ్జల నాగభూషణ్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి (సెంట్రల్ ఆఫీస్) వనిపెంట వీరారెడ్డి , ఇరిమియ్య , వర్ల వెంకటరావు , కొత్తపల్లి చిన్న ఖుషి , వర్ల పెద్ద ఈశ్వరయ్య , చింతపల్లి వెంకట్రావు , వర్ల రమేష్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ ఎస్ డి జీ థీమ్-5కు శిక్షణ కార్యక్రమం.




**యడ్లపాడు అక్టోబర్ 16 లక్ష్యం న్యూస్**
మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో థీమ్-5కు లోకల్ సస్టైనబుల్ డెవలప్మెంట్ గోల్స్ (ఎల్ఎస్డిజీ ఎస్) శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. స్వచ్ఛత అవగాహనపై సాగిన ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వి. హేమలత దేవి మాట్లాడుతూ తడి చెత్త, పొడి చెత్తలను వేరు చేయడం ద్వారా చెత్తను సంపదగా మలచుకునే పద్ధతిని ప్రతి ఇంటి సభ్యుడు అవగాహన చేసుకోవాలని సూచించారు. చెత్తలోనుండి ఉపయోగకర వస్తువులను సిద్ధం చేసే విధానాలు ఇంటి అవసరాలు తీర్చుకునే దిశగా తోడ్పడతాయని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్డి జాకీర్ హుస్సేన్, ఎస్ బి హెచ్ గ్రూపుల నాయకులు మరియు టీమ్ సభ్యులు పాల్గొన్నారు.

# ఆయేషా సుల్తానాకు 'కలాం సేవా పురస్కారం'

### - మాచర్ల మున్సిపల్ చైర్మన్ చేతుల మీదుగా సన్మానం



**మాచర్ల రూరల్:(లక్ష్యం న్యూస్):**
?యూటీఎఫ్ నాయకురాలు, పల్నాడు జిల్లా కోఆర్డినేటర్ ఏపీ.యన్.జి.సి. షేక్ ఆయేషా సుల్తానాకు ప్రతిష్టాత్మకమైన అబ్దుల్ కలాం సేవా పురస్కారం లభించింది. అబ్దుల్ కలాం 95వ జయంతిని పురస్కరించుకుని అబ్దుల్ కలాం సేవా సమితి ఈ అవార్డును ప్రదానం చేసింది. కలాం ఆశయాలకు అనుగుణంగా సేవ తత్పరతను ముందుకు తీసుకెళ్తూ, ముఖ్యంగా పర్యావరణ పరిరక్షణ కోసం ఆమె చేస్తున్న కృషికి గుర్తింపుగా ఈ పురస్కారానికి ఎంపిక చేశారు.?స్థానిక మాచర్లలోని వివిఎన్ గార్డెన్స్లో గురువారం జరిగిన జయంతి ఉత్సవాల్లో మాచర్ల మున్సిపల్ చైర్మన్ మదర్ సాహెబ్, గురజాల మున్సిపల్ చైర్మన్ బడే జాని, సేవా సమితి వ్యవస్థాపకులు షేక్ పాషా వలీ, ప్రొఫెసర్ మాడభూషి సంపత్ కుమార్, గుర్రం సుశీల్ జాషువా, డాక్టర్ నూరి పర్వీన్, ప్రముఖ పాత్రికేయులు ప్రభు, రిటైర్డు డిప్యూటీ డీఈఓ గాదే రామకృష్ణ తదితరులు ఆయేషా సుల్తానాను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా టీడీపీ నేత బృంగ రమణ, ప్రతిభ కళాశాల ప్రిన్సిపల్ నాగుర్ వలీ, కృష్ణవేణి కళాశాల ప్రిన్సిపల్ వెంకట్రామయ్య తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

ప్రజా చైతన్యమే... లక్ష్యం తెలుగు దినపత్రిక

శుక్రవారం ,17-10-2025

## సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ అవగాహన ర్యాలీ.








**చిలకలూరిపేట అక్టోబర్ 16 లక్ష్యం న్యూస్**

స్థానిక మోటార్ వెహికల్ కార్యాలయం, జీఎస్టీ విభాగం సంయుక్తంగా నిర్వహించిన "సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్" అవగాహన ర్యాలీ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా రఫాని సూపర్ సేవింగ్స్ కరపత్రాలను ఆవిష్కరించారు.రఫాని మాట్లాడుతూ, జీఎస్టీ తగ్గింపుతో ప్రతి కుటుంబానికి నిత్యావసర సరుకుల ధరల్లో సుమారు 7%-%8 వేల రూపాయల భారం తగ్గుతుందని తెలిపారు.అలాగే ఆటోమొబైల్ రంగంలో పనిచేసే కార్మికులు, డ్రైవర్లు కూడా జీఎస్టీ తగ్గింపుతో పెద్ద మొత్తంలో లాభపడతారని చెప్పారు.ప్రజలు ఈ మార్పులను సద్వినియోగం చేసుకోవాలని, ఆర్థికంగా ముందడుగు వేయాలని ఆయన సూచించారు.

## భవిష్యత్ కార్యాచరణపై వాసవి క్లబ్ కృషి చేయాలి:

## పోలూరి నరసింహారావు

### సేవా కార్యక్రమాలపై చర్చించిన మాచర్ల వాసవి క్లబ్‌ల సభ్యులు




**మాచర్లరూరల్: (లక్ష్యం న్యూస్)**

ప్రపంచవ్యాప్తంగా సేవలందిస్తున్న వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలోని వాసవి క్లబ్ మాచర్ల చెన్నకేశవ, వాసవి క్లబ్ లక్ష్మీ చెన్నకేశవ సభ్యులు రాబోయే నూతన సంవత్సరంలో చేపట్టబోయే కార్యక్రమాలపై సమావేశమయ్యారు. గురువారం పట్టణంలోని మున్సిపల్ మాజీ ఛైర్మన్ పోలూరి నరసింహారావు కార్యాలయంలో ఈ సమావేశం జరిగింది.ఈ సందర్భంగా పోలూరి నరసింహారావు మాట్లాడుతూ, ఆర్యవైశ్యులు పేదలు, పేద ఆర్యవైశ్యుల అభివృద్ధి కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. నూతన సంవత్సరంలో చేయబోయే సేవా కార్యక్రమాల గురించి ఆయన వివరించారు. ప్రతి ఆర్యవైశ్యుడు వాసవి క్లబ్‌లో చేరి సేవ చేసేందుకు కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు భవనారి సత్యనారాయణ, కార్యదర్శి విజయలక్ష్మిలతో పాటు వాసవి క్లబ్ పూర్వ అధ్యక్షులు పోలూరి నరసింహారావు, తిరివీధి వెంకట నాగేశ్వరరావు, మేడం నాగేశ్వరరావు, ఓరుగంటి చెన్నకేశవరావు, మేడా వెంకటలక్ష్మిలను శాలువాలతో సత్కరించారు. ఆర్.ఎన్. చుండూరు సత్యనారాయణ, గంగిశెట్టి రామలింగేశ్వరరావుతో పాటు పలువురు ఆర్యవైశ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## రోటరీ సేవల అభినందనీయం...




**మంగళగిరి అక్టోబర్ 16 ( లక్ష్యం న్యూస్ ప్రతినిధి)**

మంగళగిరి వీటిజేఎం అండ్ ఐవీటీఆర్ డిగ్రీ కాలేజీలో రోటరీ క్లబ్ ఆఫ్ మంగళగిరి ఆధ్వర్యంలో మంగళకరము అనే పేరుతో ఈనెల 14 నుండి 17 వరకు జరుగుతున్న నాలుగో విడత దివ్యాంగులకు కృత్రిమ చేతుల పంపిణీ కార్యక్రమంలో భాగంగా మూడవ రోజైన గురువారం 45 మంది దివ్యాంగులకు ఉచితంగా కృత్రిమ చేతులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభకు రోటరీ క్లబ్ ఆఫ్ మంగళగిరి అధ్యక్షులు ప్రగడ రాజశేఖర్ అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ దివ్యాంగుల సంక్షేమ శాఖ డైరెక్టర్ రవి ప్రకాష్ రెడ్డి హాజరై దివ్యాంగులకు కృత్రిమ చేతులు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. రోటరీ క్లబ్ ఆఫ్ మంగళగిరి దివ్యాంగులకు కృత్రిమ చేతులు అందజేయడం అనేది ఎంతో గొప్ప కార్యక్రమాన్నారు. పూర్తి పనితీరుతో ఉన్న కృత్రిమ చేతులు ప్రారంభంలో కొంత అసౌకర్యంగా ఉన్నప్పటికీ దివ్యాంగులు అశద్ధ చేయకుండా ఉపయోగించుకుంటే భవిష్యత్తులో పూర్తి ఫలితాలను పొందవచ్చన్నారు. ప్రభుత్వం కూడా చేపట్టని మంచి అద్భుతమైన కార్యక్రమాన్ని చేపట్టిన రోటరీ క్లబ్ ఆఫ్ మంగళగిరిని తమ శాఖ తరపున అభినందిస్తున్నానన్నారు. రోటరీ మంగళకరం రాష్ట్రంలో మంచి ప్రాచుర్యం పొందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్సిసి లిమిటెడ్ రిటైర్డ్ సీనియర్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ ఆర్ వి రవి, రోటరీ క్లబ్ ఆఫ్ మంగళగిరి కార్యదర్శి పారేపల్లి నిరంజన్ గుప్తా, ట్రెజరర్ కేవీఎస్ ప్రకాశరావు, ప్రాజెక్టు చైర్మన్ ఇసునూరి అనిల్ చక్రవర్తి, ఇమీడియట్ పాస్ట్ ప్రెసిడెంట్ గాజుల శ్రీనివాసరావు, రోటరీ ప్రతినిధులు అందే మురళీ మోహనరావు, గోలి శ్రీకాంత్, జొన్నాదులు బిక్షారావు, చనుమోలు గోపాల్, కాపరౌతు సుందరయ్య, జవ్వాది సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల ఆశలు - ఆకాంక్షలు

# నెరవేర్చే నాయకుడిగా శరత్..



**చిలకలూరిపేట అక్టోబర్ 16 లక్ష్యం న్యూస్**

యువనేత ప్రత్తిపాటి శరత్ పుట్టినరోజు వేడుకలు గురువారం నియోజకవర్గవ్యాప్తంగా కోలాహాలంగా జరిగాయి. పట్టణంతోపాటు మండల కేంద్రాలు, గ్రామాల్లో పార్టీ శ్రేణులు పాల్గొని పండుగలా నిర్వహించారు. అనాథాశ్రమాలు, అన్నాక్యాంటీన్లలో కేక్ కట్ చేసి అన్నదానం జరిపారు.రోగులకు పండ్లు పంపిణీ చేయడముతో పాటు పార్టీ కార్యకర్తలు సేవా కార్యక్రమాలు చేపట్టారు.ఈ సందర్భంగా నియోజకవర్గ టీడీపీ, జనసేన, బీజేపీ నేతలు మాట్లాడుతూ తండ్రి తగ్గ తనయుడిగా ప్రజాసేవలో రాణిస్తున్న ప్రత్తిపాటి శరత్ సాంకేతిక పరిజ్ఞానం, వినూత్న ఆలోచనలతో నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్నారని అన్నారు. నిజాయితీ, నిబద్ధత, నిర్భయత్వం ప్రత్తిపాటి పుల్లారావు, శరత్‌ల రక్తంలోనే ఉన్నాయని వారు పేర్కొన్నారు. గత ప్రభుత్వం శరత్ బాబుపై తప్పుడు కేసులు పెట్టి వేధింపులకు పాల్పడినప్పటికీ ఆయన వెనుకడుగు వేయరలేదని నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు.గూగుల్ ఒప్పందానికి స్వాగతంగూగుల్ ఏఐహబ్, డేటా సెంటర్‌ల ఏర్పాటు రాష్ట్ర సాంకేతిక రంగంలో నూతన అధ్యాయమని, దాని సాధనలో ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేశ్ చేసిన కృషి అసామాన్యమని ఐటీడీపీ, తెలుగుయువత విభాగాల నేతలు అభిప్రాయపడ్డారు. గూగుల్‌తో రాష్ట్ర ప్రభుత్వం కుదుర్చుకున్న ఒప్పందాన్ని స్వాగతిస్తూ వారు శరత్ జన్మదినం సందర్భంగా క్యాంపు కార్యాలయంలో కేక్ కట్ చేసి ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమాల్లో టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి గుర్రం నాగపూర్ణ చంద్రరావు,మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరీముల్లా, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్, ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, ఫ్లోర్ లీడర్ గంగా శ్రీనివాసరావు, తెలుగు యువత అధ్యక్షులు గట్టినేని విజయ్ సాయి, ఐటీడీపీ నాయకులు మరేళ్ల అప్పారావు, పిల్లి కోటేశ్వరరావు, మున్సిపల్ కౌన్సిలర్లు, మహిళా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ఈ నెల 18న కెఎల్ శాటిలైట్ ప్రయోగానికి సర్వం సిద్ధం.




**మంగళగిరి అక్టోబర్ 16 ( లక్ష్యం న్యూస్ ప్రతినిధి)**

వినూత్నమైన పరిశోధనలతో... ఎన్నో సృజనాత్మక ఆవిష్కరణలు చేపట్టిన కె ఎల్ యూనివర్సిటీ విద్యార్థులు... సరికొత్త పరిజ్ఞానం, ఆలోచనలతో శాటిలైట్ ప్రయోగానికి శ్రీకారం చుట్టారు. కె ఎల్ యూనివర్సిటీ ఎలక్ట్రానిక్స్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగానికి చెందిన 34 మంది విద్యార్థులు రూపొందించిన 3 రకాల శాటిలైట్స్ ను అక్టోబర్ 18 శనివారం ఉదయం 5:30 నుంచి 8 గంటల మధ్యలో ప్రయోగించునున్నారు. పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో తక్కువ ఖర్చుతో అంతరిక్ష పరిశోధనలను విజయవంతంగా నిర్వహించి భారతదేశం ఇప్పటికే ప్రపంచంలో గొప్ప ఖ్యాతిని పొందింది..అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న సాంకేతిక పరిజ్ఞానం, కమ్యూనికేషన్ రంగాల్లో ఇంకా పరిశోధనలు జరుగుతూనేన్నాయి. కెఎల్ డీమ్డ్ యూనివర్సిటీ సొంత టెక్నాలజీతో ఎంతో ప్రతిష్టాత్మకంగా రూపొందించిన చిన్న తరహా ఉపగ్రహ ప్రయోగం చేయబోతున్నామని వైస్ చాన్సలర్ డాక్టర్ జి.పార్ధసారదివర్మ ఒక ప్రకటనలో తెలిపారు. భూమినుండి సుమారు 12-13 కిలోమీటర్ల ఎత్తులో ఉంటూ 800 కిలోమాటర్ల దూరం ప్రయాణిస్తూ వాతావరణంలో వస్తున్న మార్పులను స్ట్రాటోస్పిరిక్ పరిశోధన, టెలిమెట్రీ పరీక్ష ఎప్పటికప్పుడూ పర్యవేక్షిస్తూ పరిశోధనలు చేయడానికి కెఎల్ శాట్ పేరుతో చిన్న ఉపగ్రహాన్ని ఆకాశంలోకి పంపడానికి అన్ని రకాల అనుమతులు తమకు వచ్చాయన్నారు. లాంచ్ ఫ్యాడ్ గా గ్రీన్ ఫీల్డ్ క్యాంపస్ లోని క్రికెట్ మైదానాన్ని ఉపయోగిస్తున్నట్లు ఆయన తెలిపారు. కెఎల్ డీమ్డ్ విశ్వవిద్యాలయం రెండవ సారి చిన్న తరహా ఉపగ్రహాన్ని కెఎల్ శాట్ ద్వారా ప్రయోగించేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. అందుకు కావలసిన ఏర్పాట్లన్నీ సిద్ధమయ్యాయన్నారు. అందుకోసం వర్శిటీలోని ఆయా విభాగాధిపతులతో పాటు అధ్యాపకులు తమకు సహకారం అందిస్తున్నారని తెలిపారు. ప్రస్తుతం తాము రూపొందించిన చిన్న తరహా ఉపగ్రహాన్ని వాతావరణ కొలత, సాంకేతికతలో ఒక స్మారక పురోగతిని సూచిస్తుందన్నారు. ఈ మిషన్ భూమి యొక్క పర్యావరణం, మన వాతావరణం గురించి ఎంతో విలువైన సమాచారాన్ని అందిస్తుందన్నారు. ఈ మిషన్ కు పూర్వ డైరెక్టర్, చీఫ్ ఆఫ్ ఆపరేషన్స్ గా పూర్వ డాక్టర్ కె.శరత్ కుమార్ వ్యవహరిస్తుండగా చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్‌గా ప్రొఫెసర్ పూర్వవిద్యార్డుల విభాగ డైరెక్టర్ డాక్టర్ కె.సిహెచ్. శ్రీ కావ్య వ్యవహరిస్తున్నారని తెలిపారు. వీరిద్దరు తమ ఇసిఇ విభాగానికి చెందిన విద్యార్ధులతో కలిసి రూపొందించారు. ఈ మిషన్ ద్వారా వాతావరణ కొలత సాంకేతికతపై మన అవగాహనను పెంపొందించే లక్ష్యంతో పనిచేస్తుందన్నారు. కీలకమైన డేటాను సంగ్రహించడానికి, ప్రసారం చేయడానికి సజావుగా కలిసి పని చేసే ఒకదానితో ఒకటి అనుసంధానించబడిన భాగాల సంక్లిష్ట వ్యవస్థను ఉపయోగిస్తుందన్నారు. ఈ మిషన్ భూమి యొక్క వాతావరణం యొక్క రహస్యాలను అన్వేషించడంతో పాటు సంచలనాత్మక శాస్త్రీయ పరిశోధనలకు దోహద పడుతుందన్నారు.

1- పికో బెలూన్‌తో కూడిన కెఎల్ జాక్ లైట్ వెయిట్ శాటిలైట్, కాన్‌శాట్ డెమోన్‌స్ట్రేషన్ (ఎ 4యు మాడ్యూల్),

2- హైబ్రిడ్ డ్రోన్-కమ్-ఫ్లైట్ మాడ్యూల్‌తో కెఎల్ శాట్ 2 పేలోడ్:- బహుళ పర్యావరణ, కమ్యూనికేషన్ సెన్సార్‌లతో 2యు క్యూబ్‌శాట్ (20 సెం.మీ ఎత్తు,10 సెం.మీ పొడవు, 10 సెం.మీ వెడల్పు కలిగి ఉంటుంది. అంచనా వేసిన ఎత్తు: యుఎవిఎపి మోడ్‌లో 1%-%2 కి.మీ. క్షితిజ సమాంతర పరిధి: 70-80 కిలో మీటర్ల దూరం ప్రీమ్యాప్ చేయబడింది. లక్ష్యం: డ్రోన్-సహాయక క్యూబ్‌శాట్ విస్తరణ యొక్క డేటా సేకరణ, ధ్రువీకరణ. కెఎల్ శాట్-2 (యుఎవిఎపి ని ఉపయోగించి ఎ 2యు క్యూబ్‌శాట్ ను ఖచ్చితమైన ప్రణాళిక, రూపకల్పన చేశారన్నారు. హై ఆల్టిట్యూడ్ బెలూన్ (హెచ్‌ఎబి) ద్వారా ప్రారంభించటానికి మాడ్యూల్, సాఫ్ట్ వేర్ కోడింగ్, హార్డ్ వేర్ ఇంటిగ్రేషన్, అసెంబ్లీ, టెస్టింగ్ మరియు ఫైనల్ మాడ్యూల్ తయారీలో మొత్తం 34 మంది ఇసిఇ విద్యార్థులతో పాటు ఒక మెకానికల్ ఇంజినీరింగ్ విద్యార్థి కలిసి గత 6 నెలల పాటు శ్రమించి ఈ ఉపగ్రహానికి రూపకల్పన చేశారని పేర్కొన్నారు. ప్రత్యేకంగా రూపొందించిన ఈ ఉప గ్రహం స్వదేశీయంగా తయారు చేయబడిన స్పేస్ శాట్ ట్రాకర్ ఒక కీలకమైన అంశమన్నారు. ఇది 35కిలోమీటర్ల ఎత్తు వరకు వెళుతుందన్నారు. క్యూబ్ శాట్ మాడ్యూల్ యొక్క నిజ-సమయ ట్రాకింగ్‌ను నిర్ధారిస్తుందన్నారు . కెఎల్ శాట్ -2 ప్రారంభం అక్టోబరు 18 - 2025న, ఉదయం 05:30 గంటలకు, కెఎల్ డీమ్డ్ యూనివర్సిటీ విజయవాడ క్యాంపస్ క్రికెట్ మైదానం నుండి ఎటిసి గన్నవరం పర్యవేక్షణలో షెడ్యూల్ చేయబడిందన్నారు. ఎటిసి విజయవాడ విమానాశ్రయం విజయవాడ, చెన్నైలోని ఎటిఎస్ కార్యాలయాల నుండి నిరంతర సమన్వయం చేసుకుని అన్ని రకాల అనుమతులను ఉన్నతాధికారుల నుండి తీసుకున్నట్లు తెలిపారు. ఈ మిషన్ ద్వారా వాతావరణ కొలత సాంకేతికతపై మన అవగాహనను పెంపొందించే లక్ష్యంతో పనిచేస్తుందన్నారు. కీలకమైన డేటాను సంగ్రహించడానికి, ప్రసారం చేయడానికి సజావుగా కలిసి పని చేసే ఒకదానితో ఒకటి అనుసంధానించబడిన భాగాల సంక్లిష్ట వ్యవస్థను ఉపయోగిస్తుందన్నారు. ఈ మిషన్ భూమి యొక్క వాతావరణం యొక్క రహస్యాలను అన్వేషించడంతో పాటు సంచలనాత్మక శాస్త్రీయ పరిశోధనలకు దోహద పడుతుందన్నారు. ఈ మిషన్ యొక్క ఒక క్లిష్టమైన పొర ఆన్-బోర్డ్ కంప్యూటర్ (సెన్సార్స్) లేయర్, క్లిష్టమైన పర్యావరణ డేటాను సంగ్రహించడానికి బాధ్యత వహిస్తుందన్నారు. ఇది వాతావరణ పీడనాన్ని కొలిచే వివిధ రకాల సెన్సార్‌లను కలిగి ఉందన్నారు. కార్బన్ మోనాక్సైడ్ మరియు మీథేన్ వంటి వివిధ వాయువులను గుర్తించడం, ఖచ్చితమైన చలనం, ధోరణిని ట్రాక్ చేయడం, ఉష్ణోగ్రతను పర్యవేక్షించడం, ఓజోన్ స్థాయిలను గుర్తించడానికి అంతరిక్షంలోకి వెళ్లడమని పేర్కొన్నారు. నిరంతర విద్యుత్ సరఫరాను నిర్ధారించడం అనేది బ్యాటరీ నిర్వహణ వ్యవస్థ (బిఎస్ఎం) లేయర్, ఇది మిషన్-క్లిష్టమైన భాగం. ఈ లేయర్‌లో సౌర ఫలకాలు మరియు లిథియం-అయాన్ బ్యాటరీలు వంటి విద్యుత్ సరఫరా భాగాలు ఉంటాయన్నారు. ఈ మొత్తం ప్రాజెక్ట్ కు కెఎల్‌ఇఎఫ్ చైర్మన్ శ్రీ కోనేరు సత్యనారాయణ గారు సగర్వంగా నిధులు సమకూర్చారని తెలిపారు. ఈ సందర్భంగా ఉపగ్రహానికి రూపకల్పన చేసిన బృంద సభ్యులను, విద్యార్డులను వర్శిటీ చైర్మన్ శ్రీ కోనేరు సత్యన్నారాయణ గారు, వైస్ చాన్సలర్ డాక్టర్ జి.పార్ధసారదివర్మ, ప్రో వైస్ చాన్సలర్లు డాక్టర్ ఎవిఎస్.ప్రసాద్, డాక్టర్ ఎన్.వెంకట్ రామ్, డాక్టర్ కె.రాజశేఖరరావు, రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు, పరిశోధన, అభివృద్ధి డీన్ డాక్టర్ బిటిపి.మాధవ్, అన్ని విభాగాల డీన్లు, డైరెక్టర్లు, విభాగాధిపతులు పాల్గొంటారు.

## నియోజకవర్గవ్యాప్తంగా కోలాహాలంగా యువనేత పత్తిపాటి శరత్ పుట్టినరోజు వేడుకలు

- రోగులకు పండ్లుపంపిణీ.. అనాథాశ్రమాలు, అన్నాక్యాంటీన్లలో అన్నదానం..
- కేక్ కటింగ్ లతో తమ నాయకుడి పుట్టిన రోజుని పండుగలా నిర్వహించిన పార్టీ శ్రేణులు
- నిజాయితీ.. నిబద్ధత.. నిర్భయత్వం ప్రత్తిపాటి పుల్లారావు.. శరత్ ల రక్తంలోనే ఉన్నాయి: కూటమినేతలు
- గూగుల్ ఒప్పందాన్ని స్వాగతిస్తూ ముఖ్యమంత్రి, మంత్రి లోకేశ్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన ఐటీడీపీ, తెలుగుయువత విభాగాలు.










**చిలకలూరిపేట అక్టోబర్ 16 లక్ష్యం న్యూస్**

తండ్రి తగ్గ తనయుడిగా ప్రజాసేవలో రాణిస్తూ.. సాంకేతిక పరిజ్ఞానం.. వినూత్న ఆలోచనలతో నియోజకవర్గ అభివృద్ధికి కృషిచేస్తూ తనదైన శైలిలో జనం మెచ్చే నిబద్ధత కల భావి నాయకుడిగా ప్రత్తిపాటి శరత్ రాణిస్తున్నారని నియోజకవర్గ టీడీపీ, జనసేన, బీజేపీ నేతలు కొనియాడారు. ఎప్పటికైనా ఆయన నియోజకవర్గ ప్రజల ఆశలు..ఆకాంక్షలు.. ఆశయాలు నెరవేర్చే భవిష్యత్ ప్రతినిధిగా నిలుస్తారని వారు తెలిపారు.గురువారం తమ అభిమాన యువనాయకుడి పుట్టినరోజుని పురస్కరించుకొని వారు నియోజకవర్గ వ్యాప్తంగా ఆయన జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. పట్టణంతోపాటు మండల కేంద్రాలు, గ్రామాల్లో శరత్ బాబు జన్మదినాన్ని ప్రజల సమక్షంలో పార్టీశ్రేణులు పండుగలా నిర్వహించారు. దానిలో భాగంగా గురువారం పట్టణంలోని అనాథాశ్రమాలు, అన్నాక్యాంటీన్లలో తొలుత కేక్ కట్ చేసిన కూటమి పార్టీల ప్రధాన నాయకులు, అనంతరం అన్నదానం నిర్వహించారు. టీడీపీ యువజన విభాగం నేతలు, సభ్యులు రోగులకు పండ్లు పంపిణీ చేశారు. స్థానిక క్యాంపు కార్యాలయంలో జరిగిన వేడుకల్లో పాల్గొన్న నేతలు మాట్లాడుతూ..గత ప్రభుత్వం శరత్ బాబుని వ్యక్తిగతంగా టార్గెట్ చేసి, తప్పుడుకేసులతో ఇబ్బంది పెట్టిందన్నారు. మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావుని నేరుగా ఎదుర్కొనే ధైర్యంలేకనే నాటి పాలకులు ఆయన కుమారుడిని ఇబ్బంది పెట్టి, శునకానందం పొందారని నేతలు ఆగ్రహం వ్యక్తంచేశారు. తప్పుడు కేసులు... తప్పుడు ఆరోపణలతో చివరకు ఏమీ సాధించలేకపోయారని, నిజాయితీ.. నిబద్ధత.. నిర్భయత్వం అనేవి ప్రత్తిపాటి పుల్లారావు, ప్రత్తిపాటి శరత్ బాబుల రక్తంలోనే ఉన్నాయన్నారు. గూగుంల్ ఒప్పందాన్ని స్వాగతిస్తూ..గూగుల్ ఏఐహబ్.. డేటా సెంటర్ ఏర్పాటు రాష్ట్ర సాంకేతిక రంగంలో నూతన అధ్యాయమని, దాని సాకారం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేశ్ చేసిన కృషి అసామాన్యమని నియోజకవర్గ ఐటీడీపీ, తెలుగుయువత విభాగాలు అభిప్రాయపడింది. గూగుల్ తో రాష్ట్రప్రభుత్వం చేసుకున్న ఒప్పందాన్ని స్వాగతిస్తూ.. ప్రత్తిపాటి శరత్ బాబు జన్మదినంలో భాగంగా తెలుగుయువత, ఐటీడీపీ విభాగాలు క్యాంప్ కార్యాలయంలో కేక్ కట్ చేసి, తమ ఆనందాన్ని వ్యక్తంచేశాయి. ఈ కార్యక్రమాల్లో టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, గుర్రం నాగపూర్ణ చంద్రరావు,పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్, ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గంగా శ్రీనివాసరావు, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు గట్టినేని విజయ్ సాయి, ఐటీడీపీ నాయకులు మరేళ్ల అప్పారావు, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, మున్సిపల్ కౌన్సిలర్లు, తెలుగు మహిళా నాయకులు, టీడీపీ లో వివిధ హొదాలలో ఉన్న నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# రెగ్యులర్ ఎపిసోడ్‌లాగా రుషికొండ భవనాలు

**విశాఖపట్టణం, అక్టోబరు 16 (లక్ష్యం న్యూస్)**
ఎన్నికలకు ముందు అదే రచ్చ. ఎన్నికలు అయిపోయి..15 నెలలు అవుతున్నా..ఆ భవనాల చుట్టే ఏపీ పాలిటిక్స్ చక్కర్లు కొడుతున్నాయి. ఆ కట్టడాలు వైసీపీకి చేయాల్సినంత డ్యామేజ్ చేశాయి. కూటమికి కావాల్సిన ప్లస్ పాయింట్‌గా మారాయి. అయినా ఇప్పటివరకు రుషికొండ భవనాలు రెగ్యులర్ ఎపిసోడ్‌లాగా ఉండిపోతున్నాయి. ప్రతీ నెల రోజులకోసారి ఏదో విధంగా సాగరతీరంలో వైసీపీ హయాంలో కొండను తవ్వేసి కట్టిన కట్టడాల మీదే డిస్కషన్ నడుస్తోంది.ఇప్పుడు మరోసారిలైమ్‌లైట్‌లోకి వచ్చేసింది రుషికొండ ఇష్యూ. విశాఖ సాగర తీరాన వైసీపీ హయాంలో కట్టిన రుషికొండ భవనాల రచ్చ క్లైమాక్స్‌కు చేరేలా కనిపిస్తోంది. సర్కార్ క్యాబినెట్ సబ్‌కమిటీ చర్చలు స్టార్ట్ చేయడంతో..రుషికొండ నిర్మాణాలను దేనికి యూజ్ చేస్తారనే దానిపై ఆసక్తికర చర్చ నడుస్తోంది. రుషికొండ భవనాలను ఏపీ సర్కార్ ఏం చేయబోతోంది?ప్రభుత్వమే వాడుకుంటుందా? రిసార్టులు, హోటల్స్ కోసం రెంట్‌కు ఇస్తారా? సబ్ కమిటీ సూచనలు ఎలా ఉండబోతున్నాయి? అనేది ఉత్కంఠ రేపుతోంది. ఇదంతా ఇలా ఉండగానే రుషికొండ భవనాలను మెంటల్ హాస్పిటల్‌గా మార్చాలని గోవా గవర్నర్ అశోక్ గజపతి రాజు వంటి వాళ్లు ప్రతిపాదించడం హాట్ టాపిక్ అవుతోంది.మంత్రివర్గ ఉపసంఘం భేటీ అయ్యి.. రుషికొండ భవనాలను ఏ విధంగా వినియోగించుకోవాలనే దానిపై చర్చించింది. ఎలాంటి ఉపయోగం లేకుండా ఉన్న రుషికొండ కట్టడాలతో నెలకు రూ.25 లక్షలు విద్యుత్ ఛార్జీలు, మెయింటనెన్స్ ఖర్చులు భరించాల్సి వస్తోందని చెబుతోంది ప్రభుత్వం. గతంలో రూ.7 కోట్లు ఆదాయం వచ్చే చోట ఇప్పుడు ప్రభుత్వం ఎదురు చెల్లించాల్సి వస్తుందని వాపోతున్నారు మంత్రులు. రుషికొండ ప్యాలెస్ వినియోగంపై ప్రజాభిప్రాయాలు కోరుతూ ప్రకటన ఇవ్వాలని, ప్రజల అభిప్రాయం ప్రకారం డెసిషన్ తీసుకోవాలి క్యాబినెట్ సబ్ కమిటీ నిర్ణయించింది. హోటల్స్ నిర్వహణ, మానసిక వికలాంగుల చికిత్సాలయ ఏర్పాటు చేయాలంటూ వచ్చిన ప్రతిపాదనలు, సలహాలను మంత్రివర్గ ఉపసంఘం పరిశీలిస్తోందట. అయితే ప్రజల నుంచి సలహాలు, సూచనలు తీసుకున్న తర్వాతే రుషికొండ భవనాలపై ఓ నిర్ణయానికి రావాలని భావిస్తున్నారట.రుషికొండ భవనాలను విషయంలో కూటమి టార్గెట్‌గా వైసీపీ. జగన్ ఫ్యామిలీ సాగర తీరంలో సేద తీరేందుకు..అద్భుతమైన ప్యాలెస్ కట్టారని ముందు నుంచి ఆరోపిస్తూ వస్తోంది కూటమి. అందులో బాత్ టబ్‌లు, లైటింగ్ అరేంజ్‌మెంట్స్..సీ వ్యూ..అంతా జగన్ ఇష్ట ప్రకారం..అతని కుటుంబ సౌఖ్యం కోసం నిర్మించారని విమర్శిస్తున్నారు. ఈ అలిగేషన్స్‌ను తిప్పికొట్టడంతో వైసీపీ ఇప్పటికీ ఫెయిల్ అవుతూ వస్తూనే ఉంది.ఈ క్రమంలో అదే రుషికొండ భవనాలను అస్త్రంగా చేసుకుని జగన్‌ను, వైసీపీని సందర్భం దొరికినప్పుడల్లా ర్యాగింగ్ చేస్తున్నాయి కూటమి పార్టీలు. పైగా మెంటల్ హాస్పిటల్‌గా మారుస్తామన్న ప్రతిపాదనను తెరమీదకు తెచ్చి ఇండైరెక్టుగా జగన్‌ను టార్గెట్ చేస్తోంది. వైసీపీ హయాంలో తుగ్లక్ పాలన జరిగిందని..టీడీపీ, బీజేపీ, జనసేన మొదటి నుంచి విమర్శిస్తూ వస్తున్నాయ్. కానీ ఇది రాజకీయ విమర్శగానే భావించారు జనం. కానీ ఇప్పుడు రుషికొండ భవనాలను మెంటల్ హాస్పిటల్‌గా మారుస్తామన్న టాక్‌తో..మళ్లీ జగన్‌ను ర్యాగింగ్ చేస్తోంది కూటమి. రుషికొండ భవనాలపై ప్రభుత్వం నిర్ణయం ఎలా ఉండబోతుందో..వైసీపీ రియాక్షన్ ఏంటో చూడాలి మరి.

# 18న గ్రూప్ 2 నియామక పత్రాలు

**హైదరాబాద్, అక్టోబరు 16 (లక్ష్యం న్యూస్)**
తెలంగాణ గ్రూప్ 2 సర్వీసు పోస్టులకు సంబంధించిన తుది ఫలితాలు సెప్టెంబర్ 28న విడుదలైన సంగతి తెలిసిందే. మొత్తం 783 పోస్టులకు గానూ 782 పోస్టులకు ఎంపిక జాబితాను టీజీపీఎస్సీ విడుదల చేసింది. మిగిలిప ఒక పోస్టు మాత్రం భర్తీ కాలేదని, విత్ హెల్డ్‌లో పెట్టినట్లు వెల్లడించింది. మొత్తం 16 శాఖల్లో 18 రకాల పోస్టులకు సంబంధించి టీజీపీఎస్సీ గ్రూప్ 2 తుది ఫలితాలను అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచింది. ఇక గ్రూప్ 2 పోస్టులకు ఎంపికైన వారికి నియామక పత్రాలను అందించేందుకు టీజీపీఎస్సీ ఏర్పాట్లు చేస్తుంది.. తాజా ప్రకటన మేరకు గ్రూపు 2 ద్వారా ఎంపికైన 783 మంది అభ్యర్థులకు అక్టోబరు 18వ తేదీన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదగా నియామక పత్రాలు అందించనున్నారు. హైదరాబాద్‌లోని శిల్పకళా వేదికలో ఆ రోజు సాయంత్రం 4 గంటలకు ఈ కార్యక్రమం జరగనుంది. ఏర్పాట్లపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు మంగళవారం సచివాలయంలో సమీక్ష జరిపారు. ఈ నియామకాల్లో సాధారణ పరిపాలన, రెవెన్యూ, ఎక్సైజ్, పంచాయతీరాజ్, వాణిజ్య పన్నుల శాఖలకు చెందిన వారే అధికంగా ఉన్నారు. అందువల్ల ఆయా శాఖల కార్యదర్శులు ఈ కార్యక్రమ నిర్వహణలో సమన్వయంతో ఏర్పాట్లు పూర్తిచేయాలని ఆయన పేర్కొన్నారు. అభ్యర్థులతోపాటు వారి కుటుంబసభ్యులు కూడా ఈ కార్యక్రమానికి అనుమతించనున్నట్లు ఆయన తెలిపారు.కాగా టీజీపీఎస్సీ గ్రూప్ 2 నోటిఫికేషన్‌ను 2022లో విడుదల చేయగా, 2024 డిసెంబర్ 15, 16 తేదీల్లో రాతపరీక్షలను నిర్వహించారు. ఈ పరీక్షలకు రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 2,49,964 మంది అభ్యర్థులు హాజరయ్యారు. ఈ పరీక్ష ఆఫ్‌లైన్ విధానంలో జరగడంతో ఓఎంఆర్ పత్రాల్లో లోపాలు, బబ్లింగ్ సరిగా చేయకపోవడం వంటి కారణాలతో దాదాపు 13,315 మందిని కమిషన్ అనర్హులుగా ప్రకటించింది. మిగిలిన 2,36,649 మంది అభ్యర్థుల జనరల్ ర్యాంక్ లిస్ట్ (మార్కులతో సహా)ను మార్చి 11న విడుదల చేసింది. గత నెలలో తుది జాబితాను విడుదల చేసిన సంగతి తెలిసిందే. ఈ లిస్టులోని వారందరికీ మరో 3 రోజుల్లో నియామక పత్రాలు అందించనున్నారు.

## 'తెలుసు కదా'లో వరుణ్ క్యారెక్టర్ ఒక్క చుక్క రక్తం చిందించకుండా ఎమోషనల్ వార్, సైకలాజికల్ వైలెన్స్ ని జనరేట్ చేస్తాడు. అది నా ప్రామిస్: ప్రీరిలీజ్ ఈవెంట్ లో స్టార్ బాయ్ సిద్ధు జొన్నలగడ్డ



మిరాయ్ లాంటి పాన్ ఇండియా బ్లాక్ బస్టర్ తర్వాత పీపుల్ మీడియా ఫ్యాక్టరీ నుంచి వస్తున్న మోస్ట్ ఎవైటెడ్ మ్యూజికల్ రొమాంటిక్ ఎంటర్టైనర్ 'తెలుసు కదా'. స్టార్ బాయ్ సిద్ధు జొన్నలగడ్డ హీరోగా నటిస్తున్న ఈ చిత్రంలో శ్రీనిధి శెట్టి, రాశి ఖన్నా హీరోయిన్స్. ప్రముఖ స్టైలిస్ట్-ఫిల్మ్ మేకర్ నీరజా కోన దర్శకత్వంలో పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్ పై టిజి విశ్వ ప్రసాద్, కృతి ప్రసాద్ నిర్మించారు. ఈ సినిమా పాటలు చార్ట్ బస్టర్ హిట్ అయ్యింది. టీజర్ హ్యూజ్ బజ్ క్రియేట్ చేసింది. తెలుసు కదా అక్టోబర్ 17న గ్రాండ్ గా విడుదల కానుంది. ఈ సందర్భంగా మేకర్స్ గ్రాండ్ గా ప్రీరిలీజ్ ఈవెంట్ నిర్వహించారు.ప్రీ రిలీజ్ ఈవెంట్ లో హీరో సిద్దు జొన్నలగడ్డ మాట్లాడుతూ.. అందరికీ హాయ్. ఈరోజు చాలా బాధగా ఉంది. ఒక ఏడాదిగా చాలా రాడికల్ అండ్ ఇంట్రెస్టింగ్ క్యారెక్టర్ ప్లే చేస్తున్నాను. ఒక వింత మనిషి బుర్రలో బతుకుతున్నాను. ఎల్లుండి సినిమా రిలీజ్ కాబోతుంది. వరుణ్ అనే క్యారెక్టర్ కి గుడ్ బై చెప్పేయాలి. నేను ఎందుకు ఆ క్యారెక్టర్ గురించి అంత పర్టికులర్ గా చెప్తున్నాను అంటే సినిమా చూస్తున్నప్పుడు మీకు అర్థం అవుతుంది. వెరీ ఇంట్రెస్టింగ్ క్యారెక్టర్. అందుకే లాస్ట్ టైం వరుణ్ లాగా ఉందామనుకుంటున్నాను. అందుకే తన దగ్గరికి వెళ్లి తన షర్ట్ కూడా తీసుకొచ్చాను. వరుణ్ నాకు రెండు కండిషన్స్ పెట్టాడు. ఇక్కడున్న ఆడపిల్లలు అందరితో మాట్లాడమన్నాడు. అమ్మాయిలతోనే సృష్టి మొదలైంది. మేము మీ ముందు చాలా నిమిత్త మాత్రులం. మేము ఏదైనా చిన్న తప్పు చేసినా మీరు పెద్దమనసు చేసి క్షమించేయాలి. మీరు గొప్ప మేము గొప్ప అని డిస్కషన్ లేదు. మీరే గొప్ప. మీ వల్ల మేము గొప్ప. ఇప్పుడు బాయ్స్ తో మాట్లాడదాం. ఎప్పుడైనా ఒక అమ్మాయి మీ మనసు విరగ్గొట్టి వెళ్లిపోతే వెళ్లిపోనివ్వండి. లేదు అలా కాదు ఆమె వెంట పడితే మాత్రం మీ మీద మీకున్న మర్యాద పోతుంది. అబ్బాయిలకి సెల్ఫ్ రెస్పెక్ట్ ఎవరెస్టులో ఉండాలి. మనసు విరుగుతుంది, బాధేస్తుంది. రానివ్వండి. అసలు కథ అక్కడే మొదలవుతుంది. అప్పుడు వరుణ్ లాంటివాడు మీ నుంచి బయటకు వస్తాడు. మన ఎమోషన్స్ మన కంట్రోల్ లో ఉండాలని అర్థమవుతుంది. పవర్ కంట్రోల్ మనసులో మెయింటైన్ అవ్వాలి. ఇంకేమైనా డౌట్లు మిగిలిపోయి ఉంటే అక్టోబర్ 17న థియేటర్స్ కి వచ్చి తెలుసు కదా సినిమా చూడండి. ఈ సినిమాలో వరుణ్ అనే క్యారెక్టర్ ఒక్క చుక్క రక్తం చిందించకుండా ఎమోషనల్ వార్, సైకలాజికల్ వైలెన్స్ ని జనరేట్ చేస్తాడు. అది నా ప్రామిస్ .బెర్ముడా ట్రయాంగిల్ మీద నుంచి షిప్ వెళ్లిన ఎయిర్ క్రాఫ్ట్ వెళ్ళినా దానిలోకి లాగేసుకుంటుంది. తెలుసు కదా కూడా అలాంటి లవ్ ట్రయాంగిల్. ఈ సినిమా చూసిన వాళ్ళందరినీ కూడా అది లాగేస్తుంది. వరుణ్ క్యారెక్టర్ కి గుడ్ బై చెప్పడం నిజంగా బాధగా ఉంది. అందరికీ దీపావళి శుభాకాంక్షలు. పండక్కి నాలుగు సినిమాలు రిలీజ్ అవుతున్నాయి. ప్రియదర్శి మిత్రమండలి, కిరణ్ అబ్బవరం కే ర్యాంప్, ప్రదీప్ రంగనాథన్ డ్యూడ్, సిద్దు జొన్నలగడ్డ తెలుసు కదా. మంచి సినిమా విన్ అవ్వాలని కోరుకుంటున్నాను.హీరోయిన్ శ్రీనిధి శెట్టి మాట్లాడుతూ.. అందరికి నమస్కారం. ఇది చాలా స్పెషల్ ఫిలిం. నాకు కథ చాలా నచ్చింది. ఇందులో రాగానే క్యారెక్టర్ లో కనిపిస్తాను. నీరజ అద్భుతంగా రాసింది. నీరజ గారి విజన్ మీ అందరికీ నచ్చుతుంది. తన నుంచి మరిన్ని మంచి సినిమాలు రావాలని కోరుకుంటున్నాను. జ్ఞాన శేఖర్ గారు సినిమాని అద్భుతంగా విజువలైజ్ చేశారు. ఈ సినిమాకి పనిచేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు. మా ప్రొడ్యూసర్స్ విశ్వ గారికి కృతి గారికి థాంక్యూ. ఈ సినిమాకి వాళ్ళు బ్యాక్ బోన్. తమన్ గారు అద్భుతమైన ఆల్బమ్ ఇచ్చారు రాశిఖన్నాతో వర్క్ చేయడం గ్రేట్ ఎక్స్పీరియన్స్. అంజలి క్యారెక్టర్ ని అద్భుతంగా పెర్ఫాం చేసింది. సిద్దు గారి జర్నీ ఇన్స్పిరేషన్. తను వండర్ఫుల్ కోస్టర్. తనతో మరిన్ని సినిమాలు చేయాలని ఉంది. అక్టోబర్ 17న సినిమా థియేటర్స్ లో చూడండి తప్పకుండా మిమ్మల్ని ఎంటర్టైన్ చేస్తుంది.హీరోయిన్ రాశి ఖన్నా మాట్లాడుతూ... తెలుసు కదా నా మనసుకు చాలా దగ్గర సినిమా. చాలా కష్టపడ్డాం. ఇంత అద్భుతమైన క్యారెక్టర్ చేసిన రాసినందుకు నీరజాకి థాంక్యూ. జ్ఞాన్ శేఖర్ గారు ప్రతి ఫ్రేమ్ ని ఒక పెయింటింగ్ లాగా తీశారు. తమన్ గారు హిట్ ఆల్బమ్ ఇచ్చారు. సిద్దు హర్ష శ్రీనిధి నన్ను అందరిని ఒక కొత్త కోణంలో చూస్తారు. శ్రీనిధి చాలా కష్టపడింది. తన బ్యూటిఫుల్ సోల్. తనతో వర్క్ చేయడం చాలా మంచి ఎక్స్పీరియన్స్. సిద్దుకి సినిమా అంటే పిచ్చి. అంత ఫ్యాక్షన్ ఉన్న కోస్టార్ ని నేను ఎప్పుడు చూడలేదు. ఈ సినిమా చూసిన తర్వాత మీరు టిల్లును కూడా మర్చిపోతారు. అక్టోబర్ 17న తప్పకుండా ఈ సినిమా అందరూ చూడాలని కోరుకుంటున్నాను.ప్రొడ్యూసర్ కృతి ప్రసాద్ మాట్లాడుతూ.. అందరికి నమస్కారం. తెలుసు కదా నాకు చాలా స్పెషల్ ఫిలిం. ఈ కథ విన్నప్పుడే చాలా కనెక్ట్ అయ్యాను. తప్పకుండా మీరు కూడా కనెక్ట్ అవుతారని భావిస్తున్నాను. అక్టోబర్ 17న అందరూ సినిమాని బిగ్ స్క్రీన్ లో చూసి ఎంజాయ్ చేస్తారని కోరుకుంటున్నాను.డైరెక్టర్ నీరజకోన మాట్లాడుతూ.. విశ్వ గారికి కృతికి థాంక్యూ సో మచ్ ఫస్ట్ టైం డైరెక్టర్ కి వాళ్ళు ఇచ్చిన సపోర్టు మర్చిపోలేను ఈ సినిమా ఇంత అద్భుతంగా రావడానికి కారణం మా నిర్మాతలే సిద్దు లేకుండా ఈ సినిమా ఉండేది కాదు ఈ సినిమాకి తను బ్యాక్ బోన్ నిధి రాశికి థాంక్యూ వాళ్ళిద్దరూ ఈ ప్రాజెక్టుకి రావడం అదృష్టంగా భావిస్తున్నాను ఈ ముగ్గురు సినిమాకి పిల్లర్స్ అద్భుతంగా పెర్ఫార్మ్ చేశారు హర్ష క్యారెక్టర్ మీ అందరిని అలరిస్తుంది జ్ఞాన శేఖర్ గారు అద్భుతంగా విజువల్ ప్రజెంటేషన్ ఇచ్చారు. తమన్ మ్యూజిక్ ఈ సినిమాకి బిగ్ అసెట్ రెండు పాటలు పెద్ద హిట్ అయ్యాయి బ్యాగ్రౌండ్ స్కోర్ కూడా అద్భుతంగా ఉంటుంది మేం తీసిన సినిమాని మాకు కొత్తగా చూపించింది ఎడిటర్ నవీన్ ఈ సినిమాకి పనిచేసిన అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు. వైవా హర్ష మాట్లాడుతూ.. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ కలల్ని నిజం చేసే ఫ్యాక్టరీ. వాళ్ల వల్ల ఎన్నో వేల కుటుంబాలు బతుకుతున్నాయి. ఇంత మందికి మంచి చేస్తున్నారంటే వాళు ్ళ ఇంకా బాగుండాలి. మా డైరెక్టర్ మల్టీ స్టారర్. స్టైలిష్ నుంచి రైటర్ అక్కడి నుంచి స్టోరీ టెల్ల.ర్ సినిమాని అద్భుతంగా తీశారు. టెక్నికల్ టీం అందరూ అద్భుతంగా పనిచేశారు. తమన్ అన్న మ్యూజిక్ సెలబ్రేట్ చేసుకునేలా ఉంటుంది. సిద్దుతో వర్క్ చేయడం గ్రేట్ ఎక్స్పీరియన్స్. ప్రతి సీన్ ని ఇంకా అద్భుతంగా వచ్చేలా ఇంప్రవైజ్ చేస్తుంటారు. ఈ సినిమాకి ఆయన సపోర్టు మర్చిపోలేనిది. అక్టోబర్ 17న తప్పకుండా ఈ సినిమా అందరూ చూడాలని కోరుకుంటున్నాను.డైరెక్టర్ రవికాంత్ మాట్లాడుతూ.. ఈ సినిమా చూశాను. చాలా బాగుంది. ఫెంటాస్టిక్. సిద్ధూలో మరో కోణం చూస్తారు. మీరు ఎప్పుడూ అలా చూసి ఉండరు. సిద్దు ఈ జనరేషన్ స్టార్. అందరు కూడా అద్భుతంగా పెర్ఫాం చేశారు. నీరజాకి ఆల్ ది బెస్ట్. తప్పకుండా సినిమా బ్లాక్ బస్టర్ అవుతుంది.

# గూగుల్ వచ్చింది...గంజాయి పోయింది..

## - నినాదాలతో హోరెత్తించిన ఐటీడీపీ నాయకులు...
## - నారా లోకేష్ చిత్రపటానికి పాలాభిషేకం....



**చిలకలూరిపేట అక్టోబర్ 16 లక్ష్యం న్యూస్**
ఐ టి డి పి నాయకుల ఆధ్వర్యంలో నారా లోకేష్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి వారు మాట్లాడుతూప్రపంచ దేశాలు మొత్తం ఆంధ్రప్రదేశ్ వైపు చూసే విధంగా ఆంధ్రప్రదేశ్ ప్రజల కోసం కృషి చేస్తున్న నారా లోకేష్. గూగుల్ వచ్చింది గంజాయి పోయింది అంటూ జగన్ రెడ్డి పై గళ మెత్తారు. ప్రపంచ దేశాలు చెప్పుకునే విధంగా ఆంధ్రప్రదేశ్ కు గూగుల్ తెచ్చిన ఘనత కూటమి ప్రభుత్వానికి. గూగుల్ సంస్థ ఆంధ్రా కి తీసుకురావటం లో ముందుగా కీలకపాత్ర పోషించి ఎంతగానో కృషి చేసింది నారా లోకేష్ అని అన్నారు. చిలకలూరిపేట పట్టణం దద్దరిల్లే విధంగా నారా లోకేష్ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తూ గూగుల్ వచ్చింది గంజాయి పోయింది గూగుల్ వచ్చింది అనే నినాదంతో పట్టణం హోరెత్తించారు. థాంక్యూ సీఎంసార్,థాంక్యూ లోకేష్ సార్. థాంక్యూ ప్రత్తిపాటి సార్.. అనే నినాదాలతో ఐటిడీపీ నాయకులు తెలుగు యువత కూటమిలో వివిధ హోదాల్లో ఉన్న నాయకులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## సువర్ణ నరేంద్ర కుమారి ఫౌండేషన్ ఆధ్వర్యంలో

# ప్రపంచ ఆహార దినోత్సవం.



**చిలకలూరిపేట అక్టోబర్ 16 లక్ష్యం న్యూస్**
ప్రపంచ ఆహార దినోత్సవం 1945 ఐక్యరాజ్యసమితి ఫుడ్ అండ్ అగ్రికల్చరల్ ఆర్గనైజేషన్ స్థాపించబడినది. అక్టోబర్ 16వ తేదీన ప్రపంచ ఆహార దినోత్సవం గా జరుపుకుంటారు, ప్రజల ప్రాణాలను కాపాడేవారు, ఆహారాన్ని అందించేవారు ముఖ్యమైన పాత్ర రైతులదే. ప్రపంచ ఆహార దినోత్సవం నేపథ్యం : నేడు మరియు రేపు అందరికీ ఆహారం సురక్షితం, దశాబ్దాలుగా మారుతూ వస్తున్నాయి," 2024లో ఆహార హక్కు అనే థీమ్ తో జరుపుకోగా ", " 2025 లోని ప్రపంచ ఆహార భద్రతా దినోత్సవం ", శాస్త్రీయ జ్ఞానాన్ని ఉపయోగించి వ్యాధులను తగ్గించటం, ఆహారం వల్ల వచ్చే వ్యాధులను తగ్గించటం, ఖర్చులను తగ్గించటం మరియు ప్రాణాలను కాపాడటం లక్ష్యంగా పెట్టుకుంది. 2025 ప్రపంచ ఆహార దినోత్సవం యొక్క ఇతివృత్తం, మెరుగైన ఆహారము మరియు మెరుగైన భవిష్యత్తు కోసం చేతులు కలపండి ఇది స్థిరమైన మరియు సమానమైన ఆహార వ్యవస్థల వైపు ప్రపంచ సహకారాన్ని నొక్కి చెబుతుంది.పట్టణం లోని శ్రీ సాయి ప్రశాంతి వృద్ధుల ఆశ్రమమునకు ప్రపంచ ఆహార దినోత్సవం సందర్భంగా నరేంద్ర సువర్ణ కుమారి పౌండేషన్ అధ్యక్షురాలు నరేంద్ర సువర్ణ కుమారి, 25 కేజీలు బియ్యం, పండ్లు, మరియు నిత్యవసర సరుకులు ఆశ్రమం నిర్వాహకులు అమీనాకి అందజేయడం జరిగినది. ఈ యొక్క కార్యక్రమములో ఫౌండేషన్ అధ్యక్షురాలు నరేంద్ర సువర్ణ కుమారి,ఉప అధ్యక్షుడు ఏందేటి ప్రసాదరావు, నరేంద్ర ప్రణీత్ పాల్గొన్నారు.

# పరకామణి పాపం ఎవరిది...

**తిరుమల, అక్టోబరు 16 (లక్ష్యం న్యూస్)**
దేవ దేవుడి సన్నిధి. ఏడు కొండల వాడి ఖజానా. శేషాద్రివాసుడి హుండీ లెక్కించే అవకాశమే అదృష్టం. కానీ అందులో కూడా చేతివాటం ప్రదర్శించి పాపం అంటగట్టుకున్నారు కొందరు. తిరుమల తిరుపతి దేవస్థానం పరికామణి విభాగంలో జరిగిన దొంగతనం కేసు మళ్లీ లైమ్‌లైట్‌లోకి వచ్చింది. అప్పటి ఉద్యోగి రవికుమార్ 920 డాలర్లు కొట్టేశారని టీటీడీ విజిలెన్స్ అధికారులు ఏప్రిల్ 2023లో పోలీసులకు ఫిర్యాదు చేశారు. అదే ఏడాది సెప్టెంబర్‌లో లోక్ అదాలత్ ముందు రవికుమార్‌తో రాజీ కుదిరింది.ఈ రాజీ నిర్ణయం చట్టపరంగా ఎంతవరకు కరెక్ట్ అన్న వివాదం మొదలైంది. ఈ చోరీపై పూర్తిస్థాయి దర్యాప్తు జరగలేదని..ఓ జర్నలిస్టు హైకోర్టులో పిటిషన్ వేయడంతో మళ్లీ చర్చ స్టార్ట్ అయింది. పరకామణి చోరీ కేసుకు సంబంధించి..ఖజానా రికార్డులు, రాజీ ఒప్పంద పత్రాలు సీజ్ చేయాలని హైకోర్టు సూచించింది. అయితే పోలీస్ అధికారులు కోర్టు ఆదేశాలను పాటించలేదని లేటెస్ట్‌గా న్యాయస్థానం ఆగ్రహం వ్యక్తం చేసింది. ఏకంగా పోలీస్ స్టేషన్లనే మూసివేయండి అంటూ ఘాటుగా స్పందించింది. దీంతో వెంటనే సీఐడీ అధికారులు రంగంలోకి దిగారు. పరకామణి కేసుకు సంబంధించి టీటీడీ పాలక మండలి తీర్మానాలు.. లోక్ అదాలత్‌లో రాజీ చేసిన ఫైల్స్ అన్ని పరిశీలించారు సీఐడీ అధికారులు. ఆ డాక్యుమెంట్స్ అన్నీ సీజ్ చేశారు. సీసీ పుటేజీను కూడా పరిశీలిస్తున్నామని అధికారులు చెప్తున్నారు. పరకామణి చోరీ కేసు నమోదైన తిరుమల వన్ టౌన్ పీఎస్‌లో రికార్డుల పరిశీలించారు.లోక్ అదాలత్‌లో రాజీ తర్వాత..పరకామణి లెక్కింపులో చోరీ చేసిన రవికుమార్..టీటీడీకి రూ.14 కోట్ల విలువైన ఆస్తులను విరాళంగా ఇచ్చినట్లు గుర్తించారు. అయితే రాజీ ద్వారా నిందితుడిపై చర్యలు నిలిపివేయడమే పెద్ద వివాదం అవుతోంది. ఈ విషయంపై ఇప్పటికే టీటీడీ బోర్డు మెంబర్ భానుప్రకాశ్‌రెడ్డి ఈ మధ్యే ప్రెస్‌మీట్ పెట్టి మరీ అప్పటి టీటీడీ పెద్దలపై అలిగేషన్స్ చేశారు. స్వామివారి సొమ్మును స్వాహా చేస్తే చర్యలు తీసుకోకుండా..ప్రైవేటుగా సెటిల్ చేయడమేంటి..అలా చేయడానికి మీకు ఎవరు అధికారం ఇచ్చారని ప్రశ్నించారు.శ్రీవారి హుండీని దొంగతనం చేసిన రవికుమార్ అనే వ్యక్తిని కోర్టులో నిందితుడిగా ప్రవేశపెట్టకుండానే..లోక్ అదాలత్‌లో రాజీచేయడం, అతడు చోరీ చేస్తుండగా సీసీ పుటేజీకి చిక్కడం వంటి బలమైన ఆధారాలు ఉన్నా చర్యలు తీసుకోకపోవడంపై కూటమి పెద్దలు డౌట్స్ వ్యక్తం చేస్తున్నారు. దాదాపు రూ.వంద కోట్ల వరకు శ్రీవారి హుండీ నుంచి దోచేశారని, 40 కోట్ల రూపాయల విలువైన ఆస్తులను బినామీ పేర్లతో రాయించుకున్నారని..భూమన కరుణాకర్‌రెడ్డి టార్గెట్‌గా అలిగేషన్స్ చేస్తున్నారు కూటమి నేతలుఆ మధ్య టీటీడీ బోర్డు మెంబర్ భానుప్రకాష్ రెడ్డి బయటపెట్టిన వీడియోతో తిరుమల వేదికగా రాజకీయం మరోసారి వేడెక్కింది. అయితే తన మీద వచ్చిన ఆరోపణలపై భూమన కరుణాకర్‌రెడ్డి కూడా సీరియస్‌గానే రియాక్ట్ అయ్యారు. తాను టీటీడీ ఛైర్మన్‌గా ఉన్నప్పుడు పరకామణిలో దొంగతనం జరిగినట్లు నిరూపిస్తే తల నరుక్కుంటానని సవాల్ చేశారు. చంద్రబాబు సీఎంగా ఉన్నప్పుడే రవికుమార్ శ్రీవారి హుండీ లెక్కింపులో దొంగతనం చేశారని భూమన అంటున్నారు.రవికుమార్ కుటుంబ సభ్యులు పాప పరిహారంగా తమ ఆస్తులను టీటీడీకి రాసిచ్చారని చెప్తున్నారు. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడే పరకామణి చోరీ జరిగిందని..రవికుమార్ అనే వ్యక్తి వెనుక వైసీపీ నేతల హస్తం ఉందని కూటమి ఆరోపిస్తోంది. ఒక ఉద్యోగి టీటీడీకి రూ.14కోట్లు రాసిచ్చారంటే..శ్రీవారి ఖజానా నుంచి ఎంత కొట్టేశారో అర్థం చేసుకోవచ్చంటున్నారు.పైగా రవికుమార్ నుంచి అప్పుడు టీటీడీలో కీలకంగా ఉన్న నేతలు ఆస్తులు రాయించుకున్నారని కూడా ఆరోపిస్తున్నారు. ఇప్పుడు సీఐడీ విచారణతో ఇది ఎవరికి మెడకు చుట్టుకుంటుందోనన్న టెన్షన్ మొదలైంది. ఇప్పటికే రోజుకో ఇష్యూ ఏపీ పాలిటిక్స్‌ను షేక్ చేస్తోంది. ఇప్పుడు పరకామణి ఎపిసోడ్ ఎటు దారితీయబోతోంతో..ఎవరెవరు బుక్ అవుతారో వేచి చూడాలి మరి.

Printed,Published and owned by CHALLA MADHUSUDHANA RAO,and Printed at VEERENDRA GRAPHICSD.NO.8-25-33, NTR Nagar, 2nd Line, Guntur - 522001. Guntur Dist, A.P. and Published at D.No.8-25-33, NTR Nagar, 2nd Line, Guntur - 522001, Guntur Dist, A.P. R.N.I. No. APTEL/2013/48712 Editor : CHALLA MADHUSUDHANA RAO